ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 197 పేజీలు : 10+4 వెల : 6.50

పెట్రోలు స్టేషన్‌లో పేలుడు 276 మంది మృతి 5లో

త్వరలో కాగిత రహిత కోర్టులు: సిజె జస్టిస్ అలోక్ 7లో



ఆశేష జనసందోహాన్ని ఉద్దేశించి ఎర్రకోటనుంచి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

# మళ్లీ వస్తా.. భారత్ 'పవర్' చూపిస్తా

- 2047కు అభివృద్ధి చెందిన దేశంగా ఇండియా
- రూ. 15 లక్షలకు చేరనున్న తలసరి ఆదాయం
- కొవిడ్ కాలంలో ప్రపంచానికే స్నేహితుడయ్యాం
- వచ్చే ఐదేళ్లు స్వర్ణకాలం
- అమృత్ కాల్ ఇక కర్తవ్య కాల్..
- ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తామని, భారత్‌ను ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలిపేందుకు ఖచ్చితంగా కృషిచేస్తామని ప్రధానిమోడీపేర్కొన్నారు. 2014లో మార్పు తెస్తామన్న హామీతో గెలిపించారని, పనితీరు ఆధారంగా 2019లో మళ్లీ గెలిపించారని, ఇపుడు ప్రగతి నివేదికతో 2024లో మళ్లీ అధికారంలోకివస్తామని మోడీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎర్రకోట బురుజునుంచి ప్రధానిమోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆర్థికవ్యవస్థను పరిపుష్టిచేయడంతోపాటు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోజరిగిన అల్లర్లను సైతం కట్టడిచేస్తామని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణం తెస్తామని అన్నారు. అంతేకాకుండా పట్టణ ప్రాంత నిరుపేదలు, చేతివృత్తులు, మహిళలకు కొత్త పథకాలను కూడా ప్రకటించారు. ≫2

**గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్త పథకం 'మాతృత్వ వందన యోజన'**

**సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం కొత్త పథకం 'విశ్వకర్మ యోజన'**

**ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగానికి హాజరుకాని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే** 3లో


మంగళవారం గోల్కొండ కోటనుంచి పంద్రాగస్టు ప్రసంగం చేస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో డిజిపి అంజనీకుమార్ ఉన్నారు

# త్వరలోనే కొత్త పిఆర్‌సి

- సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్ రూ. 1000 కోట్లు
- రెండు దశల్లో రూ. 37 వేల కోట్ల రుణమాఫీ
- నేత కార్మికులకోసం కొత్త పథకం 'తెలంగాణ చేనేత మగ్గం'
- గోల్కొండకోట పంద్రాగస్టు ప్రసంగంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు15:** గతంలో రాష్ట్రంలో ఎటు చూసినా ఆకలి కేకలు... ఆత్మహత్యలు ఉండేవని, విధ్వంసమైన తెలంగాణను విజయపథం వైపు నడిపించామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. అనతికాలంలోనే రాష్ట్రం తిరుగులేని విజయాలు సాధించిందని చెప్పారు. మంగళవారంనాడు 77వ స్వాతంత్ర్య వేడుకలు గోల్కొండ కోటలో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ పతాకాన్ని సిఎం ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన కెసిఆర్... సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా మొదట రాష్ట్ర ప్రజలకు సిఎం కెసిఆర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి అర్పించారు. అనంతరం... రాష్ట్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి కెసిఆర్ సుదీర్ఘంగా ప్రసంగించారు.'తెలంగాణ ఆచరిస్తోంది... దేశం అనుసరిస్తోందనే పేరు తెచ్చాం. రాష్ట్రంలో నేడు విద్యుత్ వెలుగులు కనిపిస్తున్నాయి. పంటకాలువలు... పచ్చని చేలతో తెలంగాణ కళకళలాడుతోంది. కాళేశ్వరం జీవధారలతో సస్యశ్యామలం అవుతోంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పెద్ద అవరోధం తొలగిపోయింది. సత్వరమే సాగునీటి కాల్వల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నాం. అతి త్వరలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. పాలమూరు-రంగారెడ్డి జిల్లాలు పచ్చని పైరులతో కళకళలాడుతాయి. రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆశీర్వాదాన్ని ఇలాగే అందించాలి.' అని కోరారు. సంపద పెంచు... ప్రజలకు పంచు అనే సదాశయంతో తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో పేదరికం తగ్గుతున్నదనీ,తలసరి ఆదాయం పెరుగుతున్నదని నీతి అయోగ్ తాజాగా విడుదల చేసిన బహుముఖీయ పేదరిక సూచీ స్పష్టం చేసిందన్నారు.

**సింగరేణి కార్మికులకు దసరా,దీపావళి బోనస్ రూ.1000 కోట్లు**

త్వరలోనే కొత్త పిఆర్సీ నియమించి ఉద్యోగుల వేతనాలు పెంచుతాం. అప్పటి వరకు మధ్యంతర భృతి చెల్లిస్తామని స్వయంగా ప్రకటించారు. సింగరేణి కార్మికులకు దసరా,దీపావళి బోనస్‌గా రూ.వెయ్యి కోట్లు పంపిణీ చేస్తాం. వచ్చే 3-4 ఏళ్లలో మెట్రో రైల్ విస్తరణ పూర్తి చేయాలని నిర్ణయించాం. కొత్త ప్రతిపాదన లతో హైదరాబాద్‌లో 415 కి.మీ. మెట్రో సౌకర్యం రానుంది. రూ.2.51 లక్షల కోట్ల ≫2


పతాకావిష్కరణ చేస్తున్న సిఎం కెసిఆర్



# సుప్రీం 'ప్రాంతీయ' తీర్పులు భేష్

## సిజెఐ చంద్రచూడ్‌ను అభినందించిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టుపై ప్రశంసలు కురిపించారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడారు. ఈ వేడుకలకు అతిథిగా హాజరైన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ మోడీ ప్రశంసలకు స్పందించారు. అభినందనపూర్వకంగాప్రధానికి నమస్కారం ≫2

# ఉల్లాసంగా, ఉత్సాహంగా.. 'ఎట్ హోమ్'


మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తేనేటి విందుకు హాజరైన హైకోర్టు సిజె అలోక్, సిఎస్, డిజిపి తదితరులు

## గవర్నర్ తేనేటి విందుకు హాజరైన హైకోర్టు సిజె, డిజిపి

## వరుసగా మూడోసారి హాజరుకాని సిఎం కెసిఆర్

## కానరాని కాంగ్రెస్, బిజెపి కీలక నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు15:** పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై 'ఎట్ హోం' కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ తేనేటి విందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గైర్హాజరయ్యారు. గవర్నర్ ఏర్పాటు చేసిన 'రాజ్‌భవన్ ఎట్ హోమ్' కార్యక్రమానికి కెసిఆర్ దూరంగా ఉండటం వరుసగా ఇది మూడోసారి. కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బిఆర్ఎస్ నేతలెవ్వరూ హాజరుకాలేదు. అలాగే, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నేతలు కూడా పాల్గొనలేదు. బిజెపి నుంచి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,ఎంపీలు,ఎమ్మెల్యేలు హాజరు కాలేదు.దీంతో తేనీటి విందు కార్యక్రమంలో రాజకీయ నాయకుల హడావుడి కనిపించలేదు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఆ పార్టీ సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి అంజనీకుమార్, టిఎస్‌పిఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, భారత్ బయోటెక్ ఎండీ కృష్ణ ఎల్ల, జేఎండీ సుచిత్ర ఎల్ల, స్వాతంత్ర్య సమరయోధులు,పలువురు ప్రముఖులు గవర్నర్ ఎట్ హోంకు హాజరయ్యారు. మరోవైపు అంతకు ముందే గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు చేశారు. తేనీటి విందుకు కెసిఆర్‌కు ఆహ్వానం పంపామని... ఆయన రావడం, రాకపోవడం రాజ్‌భవన్ పరిధిలో లేదని చెప్పారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ వైఖరి తనను ఎంతో బాధించిందని అన్నారు. గవర్నర్లపట్ల ముఖ్యమంత్రుల వైఖరి ఇలా ఉండటం మంచిది కాదని చెప్పారు.

# సెప్టెంబర్ 17 నుంచి బిజెపి బస్సు యాత్ర!

**హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి అధికారమే లక్ష్యంగా ముందుకు పోతుంది. ఈ దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఎన్నికల సమీస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు రచిస్తుంది. ప్రజాసంగ్రామ యాత్ర తరహాలో బస్సు యాత్రకు బిజెపి సిద్ధమవుతుందన్నారు. సెప్టెంబరు 17న మొదలుపెట్టి అక్టోబరు 2న ముగించే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తుంది. ఉమ్మడి పది జిల్లాలను మూడు క్లస్టర్లుగా విభజించి యాత్ర చేపట్టాలని బిజెపి భావిసిస్తుంది. ఒక్కో క్లస్టర్‌కు ఒక కీలక నేత నేతృత్వంలో వహించేలా సన్నాహాలు చేస్తుంది. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లు యాత్రలకు సారథ్యం వహించనున్నట్లు పార్టీ వర్గాలుచెబుతున్నాయి. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడం, జిహెచ్ఎంసి ఎన్నికల్లో సత్తాచాటంతో బిఆర్ఎస్‌కు ప్రయత్యామ్యాయం బిజెపి అనే వాదన బలంగా వెళ్లింది. ఆ తరు ≫2

# మరో 4 విప్లవాలు చూస్తాం



## జల విప్లవం సాధించిన అభివృద్ధి చూస్తున్నాం

## లక్ష రూపాయల గ్రాంటుకు బిసి లబ్ధిదారుల ఎంపిక

## పోడు భూముల పట్టాలు పంపిణి: మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల టౌన్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి,భారత స్వేచ్ఛకు సార్వభౌమాధికారానికి ప్రతీకగా త్రివర్ణ పతాకం అవిష్కృతమై నేటితో 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరుగుతుందని పురపాలక శాఖ మంత్రి కేటిఆర్‌అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సమీకృత కార్యాలయంలో జాతీయ జెండాను మంత్రి కేటిఆర్ అవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝూన్సి లక్ష్మిబాయి, స్వాతంత్ర్య నాజన్మ హక్కు అని చాటిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్, శాంతి, అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రాన్ని చేర్చిన మహాత్మగాంధీ, అజాద్ హింద్ ఫౌజ్‌ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్ చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరుదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనంఅనుభవిస్తున్న స్వాతంత్ర్య. స్వాతంత్ర్య పోరాటంలోను నవభారత నిర్మాణంలోను మహోన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి హోంమంత్రి సర్దార్ వల్లబాయ్ పటేల్,సంస్కర్త భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వంటి సేవలు చిరస్మరణీయాలు అని అన్నారు.

**పోడు భూములకు పట్టాల పంపిణి**

జిల్లాలో 6మండలాల పరిధిలో 60 గ్రామాలకు చెందిన 1వేయి614 మంది గిరిజన రైతులకు 2వేల 858 ఎకరాలకు సంబంధించిన పోడు భూముల పట్టాలను అందజేయాడం జరిగిందని అన్నారు.

**బిసి ఎంబిసిలకు లక్ష రుపాయల గ్రాంట్ ....**

జిల్లాలో బిసి ఎంబిసిలకు లక్ష రుపాయల గ్రాంట్ మొదటి విడుతగా 600 మందికి అందజేయడం జరిగిందన్నారు.సమాజంలో ఏ పేద వర్గాన్ని వదిలి పెట్టకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అత్యంత వెనుకబడిన తరగతులైన ≫2

# క్యూనెట్ గోల్‌మాల్: ఉపేంద్రనాథ్ అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 15. ప్రభాతవార్త:** మనీ సర్క్యులేషన్ స్కీంలతో పాటు పలు రకాల గోల్‌మాల్ పథకాలు నిర్వహిస్తూ అమాయకులను, నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ వారిని నిండా ముంచిన క్యూనెట్ కంపెనీ (విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్)కి చెందిన కీలక నిందితుడు సిహెచ్ ఉపేంద్రనాథ్ రెడ్డి అలియాస్ విసి ఉపేంద్రనాథ్ రెడ్డి (32)ని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. మహంకాళి పరిధిలో ఇటీవల జరిగిన భారీ అగ్నిప్రమాదంలో మరణించిన యువకులు ఈ సంస్థలోఉద్యోగులు కావడం, వీరంతా వాస్తవానికి బాధితులు అవడంతో క్యూనెట్‌పై చర్యలు తీసుకోవాలని అనేకమంది బాధితులు పోలీసులను డిమాండ్ చేయడం తెలిసిందే. దీంతో క్యూనెట్ సంస్థపై ≫2



# బెదరింపులకు మేం భయపడం

## 24న చేవెళ్లలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ: రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ ఎవరి పేటెంట్ కాదని ఎవరి బెదరింపులకు బయపడేదిలేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మంగళవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ స్పందించారు. అదే విధంగా చేవెళ్ళలో ఆగస్టు 24న కాంగ్రెస్ బహిరంగసభ ఏర్పాటు చేస్తున్నట్లు రెడ్డి ప్రకటించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే హాజరవుతారని ఆయన తెలిపారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ విషయంలో కూడా కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరు శంకించాల్సి న అవసరంలేదంటూ పరోక్షంగా మంద కృష్ణమాదిగకు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చురకలంటించారు. గాంధీభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చేవెళ్ల బహిరంగ సభ ఎస్సీ వర్గీకరణ పై మందకృష్ణ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. వర్గీకరణపై మందకృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలను రేవంత్ తోసిపుచ్చారు. మాట ఇచ్చిన వాళ్లను ప్రశ్నించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని మందకృష్ణకి సూచించారు. కిషన్‌రెడ్డి దేవుడు ఇచ్చిన అన్న కదా ఆయను ఎందుకు కృష్ణ అడగడం లేదని రేవంత్ ప్రశ్నించారు. వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని ఎవరూ శంకించ లేరని ఆయన అన్నారు.

మేం ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని దామాషా పద్ధతి ప్రకారం వర్గీకరణ ఎలా చేయాలో తెలుసని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌కు ఒక స్పష్టత వుందని ఆయన తెలిపారు. వకాల్తాలు ఎవరి అవసరం లేదని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదు. రాహుల్ గాంధీకి కూడా వర్గీకరణపై స్పష్టమైన అవగాహన ఉందని ఆయన తెలిపారు. మద్దతు ఒకరికి ఇచ్చి మరొకరిని ప్రశ్నిస్తే ఎలా అని ఆయనఅన్నారు. ఎస్సీ సామాజికవర్గానికి కాంగ్రెస్ ఏంటో తెలుసు. కిషన్‌రెడ్డి ≫2



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



ప్రధాని మోడీ మంగళవారం న్యూఢిల్లీలోని మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

# భారత్ 'పవర్' చూపిస్తా

మళ్లీ వచ్చే ఆగస్టు 15రోజున ఇదే ప్రాంతంనుంచి తమ ప్రభుత్వం చేపట్టిన ప్రగతి నివేదికను దేశప్రజలకు వివరిస్తామని మోడీ పేర్కొన్నారు. దేశంలో 140 కోట్లమంది తనను ప్రేమించారని, తన హామీలు సంస్కరణలు, పనితీరు, పరివర్తనం ద్వారా 2019లోనే చూపించామన్నారు. మార్పుతెస్తానన్న హామీతోనే మీముందుకు వచ్చానని అన్నారు. వచ్చే ఐదేళ్లపాటు స్వర్ణకాలమని 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చేందుకు ఇదే మంచి యుగమని మోడీ పేర్కొన్నారు. భౌగోళిక స్వరూపం, ప్రజాస్వామ్యం, భిన్న వైవిధ్యం సమిష్టిగా దేశ కలలను సాకారంచేస్తాయని, భారత్ ప్రజల కలలు నిజంచేసేందుకు ఈ మూడు కీలకమైనవన్నారు. పేదరిక నిర్మూలనలో తమ ప్రభుత్వం అవిరళ కృషిచేయడంవల్లనే 13.5 కోట్లమంది నిరుపేదలకు విముక్తి లభించిందని అన్నారు.

2047లో దేశం వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునేవేళ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందన్నారు. నేటి అమృత్‌కాల్ ఇకపై కర్తవ్యకాల్ అని బాధ్యతలను గుర్తుచేసే కాలమని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లు మరింత కీలకమైనవని దేశ ఆకాంక్షలను నెరవేర్చేందుకు సరైన సమయమన్నారు. తమ ప్రభుత్వం కీలక నిర్ణయాల్లో దేశం ఫస్ట్ నినాదంతోనే ముందుకువచ్చిందన్నారు. పన్నుచెల్లింపుదారులు చెల్లించే ప్రతి సొమ్మును వారి సంక్షేమానికే ఖర్చుచేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అవినీతి, వంశపారంపర్యం, బుజ్జగింపుధోరణులకు దూరంగా ఈ మూడు దుష్టశక్తులను దరిచేరనీయకుండా పాలించామని ఆయన పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో మూడు గ్యారంటీలనుప్రకటించారు.

వచ్చే ఏడాదికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని, ఇళ్లనిర్మా ణానికి సులువుగా రుణపరపతి, 25 వేల జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వంటివాటికి హామీ ఇచ్చారు. స్వయంసహాయక బృందాల్లోని మహిళలు మరింత ఆర్థిక స్వయం సమృద్ధిసాధించేవిధంగా మారుమూల గ్రామాలకుసైతం అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణను తీసుకువెళుతు న్నామని, రెండుకోట్లమంది అక్కాచెల్లెళ్లలో ఆర్థిక సాధికారత కల్పించేదిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. తమ విధానాలు స్పష్టమని, స్వచ్ఛమైన పారదర్శకమైన సర్వతోముఖాభివృద్ధి మాకర్తవ్యమని అన్నారు.

ప్రాంతీయ భాషలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని ఉన్నత విద్యను కూడా ప్రాంతీయభాషల్లో భోధించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తన తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయడం ఎంతో అభినందించాల్సిన అంశంఅని ప్రశంసించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసిందని, సమిష్టితత్వంతోనే సహకారం వస్తుందన్నారు. విశ్వకర్మల సంక్షేమానికి గాను వచ్చేనెలలోనే విశ్వకర్మ యోజన పేరిట 13 వేల కోట్లతో కొత్తపథకం ప్రారంభిస్తున్నామన్నారు. వారిలో సాంప్రదాయ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు. క్షురకులు, స్వర్ణకారులు, రజకులు వంటి వారి కులవృత్తుల్లో స్వయం సమృద్ధి సాధన దిశగా కృషిచేస్తామన్నారు. కొవిడ్‌కాలంలో ఇతర దేశాలకు సైతం సహాయకారిగా నిలిచిందని భారత్ ప్రపంచదేశాల మిత్రుడని పేర్కొన్నారు. సొంతదేశంపైనే కాకుండా కొవిడ్ తర్వాత అందరిదీ ప్రపంచం అందరికీ ఆరోగ్యం అన్నధోరణితో ముందుకువెళ్లిందని, కొవిడ్‌కాలంలో ప్రపంచానికి మిత్రుడుగా పనిచేసిందని గుర్తుచేసారు. 2047 నాటికి ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశంగా మారడంతోపాటు వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనాటికి దేశంలో తలసరి ఆదాయం 15 లక్షలకుపెరిగేవిధంగా భారత్ కార్యాచరణను అమలుచేస్తుందని ప్రకటించారు.

# ఉపేంద్రనాథ్ అరెస్టు

మహంకాళి పోలీసు స్టేషన్‌లో నాలుగు కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. అనంతరం ఈ కేసు సిసిఎస్‌కు బదలాయించగా దీని విచారణ సిసిఎస్ అధికారులు చేబట్టారు. ఈ కేసులో ఇప్పటి వరకు తొమ్మిది మందిని అరెస్టు చేయగా ఉపేంద్రనాథ్ రెడ్డి అరెస్టుతో ఈ సంఖ్య పదికి చేరింది. కాగా క్యూనెట్ మోసాల చిట్టా చాంతడ ంత వుండడం విశేషం. అమాయకు లను, నిరుద్యోగులను తెలివిగా మోసం చేసి వారి వద్ద నుంచి 50 వేల రూపాయల నుంచి లక్షా 50 వేల రూపాయల వరకు వ సూలు చేసి వారికి ఉద్యోగాల పేరిట గోల్‌మాల్ పత్రాలు ఇచ్చి ఈ కామర్స్ వ్యాపారం పేరిట అమాంబాపతు వస్తువులను అమ్మించడం క్యూనెట్ మోసాలలో మొదటి ది. ఇందుకోసం విహాన్ డైరక్ట్ సెల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఓ పేరును సృష్టించింది. ఇలా వేల సంఖ్యలో అమాయకులను ముంచి వారి నుంచి కోట్లాది రూపాయలను వసూలు చేసింది. ఈ సంస్థపై తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలోనూ అనేక కేసులున్నాయి. ఇప్పటి వరకు తెలంగాణలోనే 54 కోట్ల రూపాయలకు పైగా ఈ సంస్థ అమాయకుల నుంచి వసూలు చేసినట్లు తేలింది. ఈ నేపథ్యంలోనే క్యూనెట్, విహాన్ డైరక్ట్ సెల్లింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై సర్కారు 2017లోనే నిషేధం విధించింది. అయినా కూడా పేర్లు మార్చి ఈ సంస్థ వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. మహంకాళి ఘటన తరువాత ఉపేంద్రనాథ్ రెడ్డి పారిపోయాడు. కొంతకాలం గా బెంగ ళూరులో వుంటున్న ఇతరు వాస్తవానికి కర్నూలు జిల్లా వాసి. ఉపేంద్రనాథ్ రెడ్డి పట్టుబడడంతో ఈ కేసులో మరిన్ని గోల్‌మాల్ వ్యవహారాలు వెలుగుచూసే వీలుంది.

# మేం భయపడం

ఎందుకు పార్లమెంట్‌లో ఎందుకు ఎస్సీ వర్గీకరణపై మాట్లాడటంలేదని రేవంత్ నిలదీశారు. మాట ఇచ్చి అమలు చేయని వారిపై నిలదీసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవలని రేవంత్ కృష్ణమాదిగకు హితవుచెప్పారు. చేవెళ్ళ సభ ఏర్పాట్లపై నియోజక వర్గ నాయకులు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్,రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి,పిసిసి అధి కార ప్రతినిధి గౌరీ సతీష్, నియోజకవర్గ ఇంచార్జి సత్యనారాయణ రెడ్డి, తదితరులతో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్ ఠాక్రేలు సమావేశ మయ్యా మని ఆయన ఈ సందర్భంగ వివరించారు.. 18వతేది సభ నిర్వహించాలని నిర్ణయించి నప్పటికి సమయం సరిపోదని స్థానిక నాయకులు పిసిసి అధ్యక్షుడి దృష్టికితీసుకొచ్చారు. చేవెళ్ళసభకు ముఖ్యఅతిథిగాఏఐసిసిఅధ్యక్షుడు ఖర్గే రానున్నారు.

# బస్సు యాత్ర!

వాత బిజెపిలోకి వలసలు భారీగా పెరిగాయి. కర్ణాటక ఎన్నికల ఫలితాలు, రాష్ట్ర అధ్యక్షుడి మార్పు తరువాత ప్రతికూల పరిస్థితి ఏర్పడ్డాయి. ఒక్కసారిగా బిజెపిలో జోష్ తగ్గింది. ఈ నేపత్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపేందుకు ప్రజా సంగ్రామ యాత్ర తరహాలోనే ఈ బస్సు యాత్రను చేపట్టాలని భావిస్తుంది.

# తీర్పులు భేష్

చేశారు. ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన తర్వాత ప్రధాని మోడీ దేశ ప్రజలనుద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రస్తావించారు. 'ప్రాంతీయ భాషల ప్రాముఖ్యత పెరుగుతోంది. మాతృభాషలో బోధనకు మా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. సుప్రీంకోర్టు కూడా తమ తీర్పు ప్రతులను ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నా' అని మోడీ సర్వోన్నత న్యాయస్థానంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని వ్యాఖ్యలకు అక్కడే ఉన్న సిజెఐ స్పందిస్తూ, అభినందన పూర్వకంగా నమస్కారం చేశారు. సుప్రీంకోర్టులో తీర్పు ప్రతులు ఇక ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంటాయని ఈ యేడాది ఆరంభంలో సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ప్రకటించిన విషయం తెలిసిందే. కృత్రిమ మేధ సాయంతో ఇంగ్లీష్‌లో ఉన్న తీర్పు కాపీలను ప్రాంతీయ భాషల్లోకి అనువదిస్తున్నారు. అలా ఇప్పటివరకు దాదాపు 9500 కాపీలను హిందీ సహా పలు భాషల్లోకి అనువదించారు. సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన దాదాపు 35వేల తీర్పు కాపీలను ఇతర భాషల్లోనూ అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో సిజెఐ వెల్లడించారు. ప్రస్తుతం హిందీతో పాటు ఒడియా, గుజరాతీ, హిందీ, తెలుగు, అస్సామీ, పంజాబీ, నేపాలీ తదితర భాషల్లోకి అనువదిస్తున్నారు.

# త్వరలోనే కొత్త పిఆర్‌సి

పెట్టుబడులతో రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు వచ్చాయి. ఈ 9 ఏళ్లలో పారిశ్రామిక రంగంలో 17.21 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి' అని కెసిఆర్ వివరించారు. ఈసారి వరిసాగు రికార్డు స్థాయిలో 64లక్షల 54వేల ఎకరాలకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. దేశ భక్తి పెంచేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. 75 ఏళ్ల ప్రగతి ఘనమే అయినా ఇంకా చేయాల్సింది ఉందన్న సిఎం.. పాలకుల అసమర్థత,భావదారిద్ర్యం వల్ల సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. పేదరికం, అసమానతలు ఇంకా తొలిగిపోలేదన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధి సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఘోరమైన వివక్ష ఎదుర్కొందన్న కెసిఆర్... సమైక్య రాష్ట్రంలో జరిగిన అన్యాయం తలచుకుంటే ఇప్పటికీ దుఃఖం పొంగుకొస్తుందన్నారు. తెలంగాణ ప్రగతిని చూసి యావత్ దేశం ఆశ్చర్యపడుతోందని సిఎం కెసిఆర్ వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిలో సువర్ణ అధ్యాయం లిఖిస్తోందన్న ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**రెండు దశలో రూ.37వేల కోట్ల రుణమాఫీ చేశాం**

తలసరి ఆదాయం,విద్యుత్ వినియోగంలో రాష్ట్రం నంబర్‌వన్‌గా ఉంది. విద్యుత్ రంగంలో రాష్ట్రానికి స్ఫూర్తిదాయక విజయగాథ అని తెలిపారు. గత నెలలో అసాధారణ స్థాయిలో భారీ వర్షాలు కురిశాయని, ప్రభుత్వం ఎప్పటికప్పుడు అతివృష్టి పరిస్థితులను అంచనా వేస్తూ, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిందని, సహాయ చర్యలు చేపట్టిందని తెలిపారు. తక్షణ చర్యలకు రూ.500 కోట్లు విడుదల చేశామని, ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుని ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని చాలా వరకు నివారించగలిగిందని సిఎం స్పష్టం చేశారు. అతివృష్టి కారణంగా మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్లకు గృహాలక్ష్మీ పథకం కింద ప్రభుత్వం సాయం అందిస్తుందన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులు మళ్లీ విత్తనాలు వేసుకునేందుకు వీలుగా విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం అన్నివేళలా బాసటగా నిలుస్తుందని తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. రైతుల సంక్షేమం వర్ధిల్లుతున్న రాష్ట్రంగా దేశానికి తెలంగాణ ఆదర్శం. రెండు దశల్లో దాదాపు రూ.37వేల కోట్ల రుణమాఫీ చేశాం. రైతులకు ఈ తరహాలో రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం మరొకటి లేదు. చేనేత కార్మికుల కోసం మరో కొత్త పథకం అమలుకు నిర్ణయించాం. చేనేత గుంటమగ్గాల స్థానంలో ఫ్రేమ్ మగ్గా అందించడం కోసం తెలంగాణ చేనేత మగ్గం అనే కొత్త పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. లక్ష మంది గిరిజనులకు పోడు భూములు ఇచ్చామని, పోడు భూములకు సంబంధించిన ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. సొంతస్థలంఉన్న పేదలకు గృహలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్నట్లుచెప్పారు. గృహలక్ష్మీపథకంలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ దళితబంధు దేశానికే ఆదర్శమ న్నారు. మానవీయకోణంలో పింఛన్లను భారీగాపెంచామని చెప్పారు. ఆర్టీసి భారీనష్టాల్లో ఉందంటూ,చివరికి ప్రభుత్వంలో విలీనానికి నిర్ణయించినట్లు చెప్పారు.

**సంకుచిత శక్తులు ఆర్టీసి బిల్లును అడ్డుకునేందుకు యత్నించాయి**

ప్రభుత్వానికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి కొందరు ఆందోళన చెందుతున్నారు. సంకుచిత శక్తులు ఆర్టీసి బిల్లును అడ్డుకునేందుకు విఫల ప్రయత్నాలు చేశాయి. ఆ శక్తుల ప్రయత్నాలను వమ్ము చేస్తూ ఆర్టీసి బిల్లును ఆమోదించాం. బిల్లు ఆమోదంతో ఆ ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం నిండింది. సాగునీటి రంగంలో స్వర్ణయుగం సృష్టించాం. కొందరు అల్పబుద్ధితో రైతు సంక్షేమ చర్యలకు వక్రభాష్యాలు చెబుతున్నారు. సాగుకు 3 గంటల విద్యుత్ చాలని విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. వారికి రైతు వ్యతిరేక వైఖరికి ప్రజలే తగిన జవాబు చెబుతారు. 'పాలమూరు-రంగారెడ్డి'ని అడ్డుకునేందుకు విపక్ష నేతలు యత్నించారు. ఎన్జీటీలో కేసులువేసి వికృత మనస్తత్వం బయట పెట్టుకున్నారు. విద్రోహమనస్తత్వంతో విపక్షాలు పెట్టినకేసులు వీగిపోయాయి' అని పేర్కొన్నారు. 60 ఏండ్ల సమైక్య రాష్ట్రంలో అనాథ పిల్లల సంరక్షణ కోసం ఒక విధానమంటూ లేకపోవడం అత్యంత విషాదకరంఅని కెసిఆర్ అన్నారు. పరిపాలనలో మానవీయ పరిమళాలు వెదజల్లుతున్న తెలంగాణ ప్రభుత్వం అనాథ పిల్లల సంరక్షణ బాధ్యతను సంపూర్ణంగా స్వీకరించిందన్నారు. వారిని స్టేట్ చిల్డ్రన్‌గా పేర్కొంటూ ఉన్నతమైన,ఉదాత్తమైన పద్ధతిలో అర్ఫాన్ పాలసీని రూపొందించిందని, ఇకపై అనాథ పిల్లలను రాష్ట్ర ప్రభుత్వమే అక్కున చేర్చుకుంటుందన్నారు. హైదరాబాద్ మహానగరంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 1 లక్ష డబుల్ బెడ్రూంఇళ్లను ప్రభుత్వం నేటినుంచే అర్హులైన పేదలకు అందజేస్తున్నదని ప్రకటించారు.

# మరో 4 విప్లవాలు చూస్తాం

బీసి ఎంబీసి కుల వృత్తులకు లక్ష రుపాయల గ్రాంట్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

**సాగు సంబురం**

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం వినూత్నమైన కార్యక్రమాలు సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం తీసుకరావడం జరిగిందన్నారు.జిల్లాలో రైతు బంధుతో అన్నదాతకు అండగా ఉంటుందని అన్నారు. ఇప్పటికి జిల్లాలో 11విడుతల్లో 1 వేయి 176 కోట్లు రుపాయాలు రైతుల బ్యాంకు ఖాతల్లో నేరుగా జమ చేయడం జరిగిందని అన్నారు. లక్ష 18వేల మంది రైతులకు లబ్ధి చేకురిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వలు తెలంగాణ స్ఫూర్తిగా రైతు బంధు పథకాన్ని ప్రవేశ పెట్టాయని అన్నారు. రైతు భీమాతో రైతన్నలకు ఒక గొప్ప భరోసాను అందించిన మానవీయ సర్కారు తెలంగాణ అన్నారు.రైతుల తరుపున ప్రభుత్వమే భీమా ప్రీమియంను చెల్లించి దురదృష్టవశాత్తు చనిపోయిన రైతు కుటుంబానికి 5లక్షలు ఇస్తు భరోసాను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 1వేయి 873 మంది రైతు కుటుంబాలకు 93 కోట్ల 60లక్షల భీమా పరిహారం చెల్లించడం జరిగిందన్నారు.

**రైతు రుణమాఫీ**

రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని అగస్టు 3 నుంచి పునఃప్రారంభించి పూర్తి చేయాలని సిఎం కేసిఆర్ నిర్ణయించడం జరిగిందన్నారు.ఇప్పటికి రుణ మాఫీ పోను మరో 19 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం ఉందని అన్నారు. వచ్చే 40 రోజుల్లో రుణమాఫీ ప్రకీయాను ప్రభుత్వం పూర్తి చేస్తాం అన్నారు.

**విద్యుత్ రంగం**

వ్యవసాయంతో పాటు అన్ని రంగాలకు నిరతంరాయంగా 24గంటలు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న దేశంలో ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెస్ అధ్వర్యంలో వ్యవసాయ బావులకు ప్రతి నెల 27 కోట్ల రుపాయాలు వెచ్చించి 24గంటల నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందజేయడం జరుగుతుందని అన్నారు.

**అతి పెద్ద ఆక్వా హాబ్**

తెలంగాణ మత్స్య రంగంలో సరికొత్త అధ్యాయం మొదలు కానుంది అన్నారు. ఇప్పటికే చేప పిల్లల ఉచిత పంపిణీతో మత్స్య రంగం దశ దిశలు మార్చిన తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని అన్నారు.రాజరాజేశ్వర జలాశయం కేంద్రంగా 2వేల కోట్ల భారీ పెట్టుడితో 10 వేల మందికి ఉపాధినిచ్చేలా మధ్యమానేరులో 366 ఎకరాల విస్తర్ణంలో అతి పెద్ద అక్వాహాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుటంన్నామని అన్నారు. 5వేల మంది స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. అక్వాహాబ్‌ను జిల్లాలో కొత్తగా రానున్న రైల్వే ప్రాజెక్టుతో అనుసంధానం చేయనున్నమని అన్నారు.

**జలవిప్లవానికి తోడు మరో నాలుగు విప్లవాలు**

తెలంగాణ జీవరేఖ కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో జల విప్లవంతో పాటు అనుసంధానంగా మరో నాలుగు విప్లవాలు హరితవిప్లవాలు, గులాబీ, నీలి, క్షీర విప్లవం రావడం జరుగుతుందని అన్నారు.

**మిషన్ కాకతీయ**

జిల్లాలో నాలుగు దశల క్రింద ఇప్పటివరకు 102 కోట్ల 79లక్షల రుపాయలతో 294 చెరువుల పనులు పూర్తయ్యాయి అనిఅన్నారు. రాజన్న సిరి సిల్ల జిల్లలో మానేరు వాగుపై 11 మూల వాగుపై 13 చెక్ డ్యాం మొత్తం 24 చెక్ డ్యాంలను 155 కోట్ల రుపాయలతో చేపట్టామని అన్నారు.8 చెక్కు డ్యాం నిర్మాణాలు పూర్తయ్యాయి అని అన్నారు.12 చెక్ డ్యాం పనులు 90శాతం మేర పూర్తయ్యాని అన్నారు.

**ఎడ్యుకేషన్ హాబ్‌గా సిరిసిల్ల**

విద్యతోనే భవితకు పునాది,భావితరాలకు పురోగతి అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని జిల్లాలో ఐటిఐ వ్వవసాయ పాలిటెక్నిక్ కళాశాల జెన్టియి ఇంజనీరింగ్, కళాశాల డా బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ వైద్య కళాశాల, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ పరిశోధన కేంద్రంతో రాజన్న సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని అన్నారు.

**నేతన్నకు చేయుత**

నరాలను పోగులుగా చేసి రక్తాన్ని రసాయనంగా రంగరించి అద్భుతమైన నాగరికతను మనిషికి నేర్పిన నేతన్నలకు ప్రభుత్వ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. పెద్దూరులో 60 ఎకారలలో 174 కోట్లతో అపెరల్ పార్కు పనులు, 88 ఎకరాల స్థలంలో 388 కోట్లతో వివింగ్ పార్కులను మౌలిక సదుపాయల కల్పన చేయడం జరిగిందన్నారు.

**శాంతి భద్రతలు**

శాంతి సామరస్యం వెల్లివిరిసిన సమాజంలో మాత్రమే వికాసం సాధ్యమవుతుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతుందని అన్నారు. జిల్లాలో పోలీస్ యంత్రంగం శాంతి భద్రత పరిరక్షణలో ముందుకు సాగుతుందని అన్నారు.రోడ్డు ప్రమాదలలో గాయపడిన వారికి రక్షించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొదటి సారిగా సిఆర్‌పి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మానకొండురు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, భీమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

# వానాకాలంలో వెనుకబడిన పత్తి

## 44.50 లక్షల ఎకరాలకే పరిమితం

## ముగిసిన విత్తు నాటే సమయం

## గత యేడాది కంటే తగ్గిన విస్తీర్ణం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో పత్తి సాగు వెనుకబడిపోయింది. ఇదే సమయానికి గత ఏడాది కంటే పత్తి సాగు విస్తీర్ణం తగ్గడం గమనార్హం. అసలే వర్షాలు లేక, తదుపరి కుండపోత వర్షాలతో పత్తి చేలు దెబ్బతినగా, విత్తనాలు నాటే సమయం కూడా జూలై నెలాఖరుతో ముగియడంతో రైతుల్లో అయోమయం నెలకొంది. ఈ వానాకాలం సీజనులో అత్యధికంగా పత్తిని సాగు చేయాలని వ్యవసాయ శాఖ భారీగా లక్ష్యాన్ని నిర్ధారించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 50.59 లక్షల సాధారణ విస్తీర్ణానికి గాను, 65 లక్షల నుండి 70 లక్షల ఎకరాల వరకూ పత్తిని సాగు చేయించాలని నిర్ణయించింది. అయితే ఇప్పటి వరకూ కేవలం 44.50 లక్షల ఎకరాల్లో మాత్రమే పత్తిని సాగు చేశారు. అదే గత ఏడాది ఇదే సమయానికి 47.27 లక్షల ఎకరాల్లో విత్తనాలు నాటారు. అంటే ఇప్పటి వరకూ గత ఏడాది కంటే దాదాపు 3 లక్షల ఎకరాల్లో తక్కువగా సాగైంది. మరోపక్క పత్తి విత్తే సమయం కూడా ముగిసింది. సాధారణంగా వానా కాలం సీజనులో జూన్ నెలలో పత్తి సాగు మొదలై జూలై నెల చివరి నాటికి విత్తనాలు జల్లడం పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే జూన్, నెలై నెలల్లో అనావృష్టి, అతివృష్టి కారణంగా ఈ నెల 9వ తేదీ వరకూ పత్తిని వేస్తూనే ఉన్నారు. అయినా లక్ష్యం కంటే దాదాపు 20 లక్షల ఎకరాల విస్తీర్ణం తగ్గింది. వర్షా భావ పరిస్థితుల్లో పత్తి విత్తనాలు నాటడం లేటు కాగా, తదుపరి జూలై నెలలో 15 రోజుల పాటు కురిసిన కుండపోత వర్షాలు, భారీ వరదలకు వేసిన పత్తి చేలు సైతం దెబ్బతినగా, ఇప్పుడు విత్తే సమయం కూడా ముగియడంతో రైతాంగంలో ఒకింత గందరగోళం నెలకొంది. కాగా ఈ సీజనులో నాట్లు వేసిన రైతులకు గత నెలలో కురిసిన వర్షాలతో మరోసారి విత్తనాలను నాటాల్సిన దుస్థితి నెలకొంది. ఈ వానాకాలం సీజను ప్రారంభంలో జూన్ మొదటి వారంలో వర్షా భావ పరిస్థితుల్లో బోరుబావులు, చెరువులు, కుంలు, సాగు నీటి వనరుల పరిధిలో వివిధ జిల్లాల్లో పలువురు రైతులు పత్తి విత్తనాలను నాటారు. అయితే జూన్ చివరి వారం నుండి జూలై మొదటి వారం వర్షాలు లేక ఉష్ణోగ్రతలు భారీగా నమోదు కావడంతో పత్తి మొలకలు, చేలు సైతం ఎండిపోయాయి. తదుపరి జూలై నెలలో అడపాదడపా కురిసిన వర్షాలతో మళ్లీ పలువురు రైతులు పత్తి విత్తులు నాటారు. అయితే అయితే జూలై రెండో వారం నుండి మళ్లీ వర్షాలు కురవడంతో రైతులు రెండోసారి మళ్లీ పత్తి విత్తనాలను నాటారు. మళ్లీ వారం రోజుల పాటు రాష్ట్రంలో భారీగా కురిసిన వర్షాలకు మరోసారి రైతులకు పెద్ద చిక్కు ఏర్పడింది. ఈ భారీ వర్షాలకు రెండోసారి నాటిన విత్తనాలు, మొలకెత్తిన పంట పూర్తిగా నీటి పాలుకావడంతో పాటు, ఇసుక, బురద మేటలు వేసి పెద్ద ఎత్తున పత్తి చేలు దెబ్బతిన్నాయి. విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానిపోయాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది. పత్తి పైర్లు ప్రస్తుతం చిన్న మొక్కల దశలో ఉండలంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా అధిక తేమను తట్టుకోలేక అవి చనిపోయాయి. అచోట్ల ఇసుకు మేటలు వేసి వేసిన పత్తి పూర్తిగా నాశనం అయింది. లాగే అధిక తేమకు తెళ్లు వ్యాపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఈవిధంగా రాష్ట్రంలోని ఆదిలాబాద్, వరంగల్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, ఆసిఫాబాద్, సిరిసిల్లా, జగిత్యాల, మంచిర్యాల తదితర జిల్లాల్లో దాదాపు 8 లక్షల ఎకరాల వరకూ పత్తి పంట దెబ్బతింది. ఒక్కో ఎకరానికి ఇప్పటి వరకూ రైతులు దాదాపు 10 వేల రూపాయల నుండి 18 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. వర్షాలు తగ్గాక దక్కిదున్ని వేయాలంటే కనీసం 10 రోజులకు పైగా సమయం పట్ట నుంది. దీనికి తోడు ఇప్పుడు పత్తి నాటే సమయం జూలై నెలాఖరుతో ముగిసినా ఇంకా పత్తి విత్తులు నాటుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ 44.95 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఇక పత్తిని వేసే అవకాశం లేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## వారం - వర్జ్యం

16-8-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష

అమావాస్య మ.01-21; ఆశ్లేష సా.04-29

వర్జ్యం తె.05-48 ల

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**సింహం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సంయమనం పాటించండి.

**కన్య:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** రుణాలు తీరుస్తారు. స్థిరాస్తులు ఏర్పరచుకుంటారు.స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. వివాదాలు పరిష్కారం.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సంప్రదాయ వృత్తులకు ఇతోథిక ప్రోత్సాహం

### రూ. 15 వేల కోట్లతో విశ్వకర్మ యోజన

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో విశ్వకర్మల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం సాంప్రదాయ వృత్తుల్లో మరింత నైపుణ్యం తెచ్చేందుకువీలుగా విశ్వకర్మ యోజన పథకం అమలుకు తెస్తున్నట్లు ప్రధాని మోడ ీ ప్రకటించారు. రూ.15వేల కోట్లను ఈపథకం కోసం కేటాయించామని చెప్పారు. క్షురకులు, సాంప్రదాయ స్వర్ణకారులు, రజకులు ఇతర చేతివృత్తుల కుటుంబాల్లో ఆర్థిక స్వయం సమృద్ధిని కల్పించడమే ఈపథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పట్టణప్రాంత నిరుపేదలను ఆర్థిక అసమానతలనుంచి విముక్తుల్ని చేయడమే తమ పథకం ప్రధాన లక్ష్యమన్నారు.

స్థానిక ఉత్పత్తులను మెరుగుపరచడంలో చిన్నస్థాయి చేతివృత్తుల కార్మికులే కీలకమని వారిలో సాధికారత తెచ్చేందుకే పిఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు,పట్టణాల్లో నిపుణులైన చేతివృత్తులవారికి ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా అమలు అవుతుందన్నారు. వీరికి సులభతర రుణపరపతి, వృత్తినైపుణ్యం, సాంకేతిక మద్దతు, డిజిటల్ సాధికారత, బ్రాండ్‌ప్రమోషన్; మార్కెటింగ్, ముడిసరుకులు అందుబాటులో ఉంచడం వంటివి వారికి చేరువచేస్తే వారినుంచి మెరికల్లాంటి కళాకారులు ఉద్భవిస్తారన్నారు. అంతేకాకుండా ప్రాచీనకాలంనుంచి వస్తున్న సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించినట్లవుతుందని మోడీ పేర్కొన్నారు.

## గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్తపథకం 'మాతృత్వవందన యోజన'

### ఎర్రకోట బురుజు నుంచి ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ గర్భిణీలు, పాలిచ్చే తల్లులకోసం కొత్తపథకాన్ని ప్రకటించారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం వారికి అందుతుంది. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాలు, లేదా పోస్టాఫీసు ఖాతాలకు జమచేస్తారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లుల మొదటి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఈ నిధులను ఉపయోగించుకునేందుకు వీలవుతుందని ప్రధానిమోడీ తెలిపారు. ఈపథకాన్ని అంగన్‌వాడీ సేవల పథకం పరిధిలోనే అమలుచేస్తారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. రాష్ట్రాల్లోకూడా స్త్రీశిశుసంక్షేమశాఖలు ఈ పథకానికి నోడల్‌ఏజెన్సీలుగా ఉంటాయి. మరికొన్ని చోట్ల రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోని ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలపరిదిలో అమలవుతుందని మోడీ తెలిపారు. కేంద్రీకృత వెబ్ ఆధారిత ఎంఐఎస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌సాయంతోనే ఈపథకం అమలుకువస్తుంది. అంగన్‌వాడీ సెంటర్‌లోని ఆశా, ఎఎన్‌ఎం కార్యకర్తలు ఈపథకం అమలుపై శిక్షణ పొందుతారని, సత్వరమే ఈ పథకం అమలుకు తెస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఈపథకం కింద దేశం మొత్తమీద 13 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా దేశంలో మారుమూల గ్రామాలకు సైతం సంక్షేమ పథకాలు అమలుచేస్తామని, దేశంలోని మారుమూలప్రాంతాల్లోని రెండుకోట్లమంది స్వయం సహాయక బృందాల మహిళలకు ఆర్థిక స్వయంసమృద్ధిని తెచ్చేందుకు కొత్తకార్యాచరణ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కేవలం పట్టణప్రాంతాలేకాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలు ఇతర ఆవాసాలకు సైతం ఈపథకం అమలుచేస్తామని ఆయన ప్రకటించారు.



గద్దర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

## సమాజ హితం కోసం పనిచేసిన గద్దర్

### మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఉద్యమ పోరాట పంథాతో పేద బల హీన వర్గాలు కోసం పని చేసిన వ్యక్తి గద్దర్ అని మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం అల్వాల్ భూదేవి నగర్‌లోని గద్దర్ నివాసానికి వచ్చిన ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గద్దర్ సతీమణి విమలా గద్దర్, కూతురు వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా గద్దర్‌తో పరిచయం ఉందన్నారు. అప్పటి పలు విషయాలను వారితో ఆయన పంచుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు గద్దర్ తాను ఒకే లక్ష్యంతో పని చేశామని తెలిపారు. ఒకరిది ఉద్యమ రూపంలో ప్రజలను చైతన్య పరిచి హక్కులు కోసం పోరాటం చేయగా తాను రాజకీయం నేపథ్యంగా ప్రజా భ్యుదయానికి పని చేశానని వివరించారు. ఆట పాటతో సమాజంలో పేరుకు పోయిన అనేక రుగ్మతులను సాధారణ పౌరులకు అర్థం అయ్యే విధంగా వివరించడం ఆయనకే సాధ్యమని తెలిపారు. పేదల ప్రాథమిక హక్కులు కోసం చేసిన పోరాటాలు భావి తరాలకు శాశ్వతంగా గుర్తుంటాయని చెప్పారు. గద్దర్ ఆశయ సాధన కోసం నేటి తరం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర వహించారని చంద్రబాబు తెలిపారు. తన గానంతో ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. 1997లో టిడిపి ప్రభుత్వం హయాంలో గద్దర్‌పై కాల్పులు జరగడం నిందితులను గుర్తించడంలో విఫలం చెందడంపై మీడియా ప్రశ్నిచగా చంద్రబాబు సూటిగా జవాబు చెప్పలేదు. సంఘటన అనంతరం ఇరువురు పలు అంశాలుపై కలిసి పని చేశామని తెలిపారు. ప్రభుత్వ అధినేతగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే సందర్భంలో గద్దర్ సూచనలు సలహాలు తీసుకున్నానని చెప్పారు. యుద్ధనౌక లేనిలోటు పూడ్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతినిధి జోస్న మల్కాజిగిరి కోఆర్డినేటర్ చిత్రాల సంతోష్ సాగర్, రవీందర్, హరికృష్ణ, రామకృష్ణ, బత్తి నరసింహగౌడ్, నరేష్ ముదిరాజ్, సందీప్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా పెండింగ్‌లో 20 లక్షల మందికి రుణమాఫీ

### మరో రూ.11 వేల కోట్లు అవసరం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కార్ ప్రకటించిన రుణ మాఫీ అమలులో భాగంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు ఉన్న అంటే 99,999 రూపాయలకు సంబంధించి 16.66 లక్షల మంది రైతులకు తాజాగా నిధులు జమ చేసింది. ఇందుకుగాను 7,753 కోట్ల రూపాయలను పంట రుణాల మాఫీకి జమ చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష రూపాయలు, ఆ పైబడి రుణం ఉన్న మరో 20 లక్షల మంది రైతులకు సుమారు 11 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్ర సర్కార్ లక్ష్యం ప్రకారం రాష్ట్రంలో లక్ష రూపాయల వరకూ వ్యవసాయ పంట రుణాలు ఉన్న రైతుందరికీ సెప్టెంబరు నెల 15వ తేదీ లోపుగా మాఫీ కావాల్సి ఉంది. రుణ మాఫీ నిమిత్తం మొత్తం 19 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేసింది. ఇప్పటికే 1,207 కోట్ల రూపాయల మేర మాఫీ చేసిన సొమ్ముకు ఇది అదనంగా రాష్ట్రచెబుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ 99,999 రూపాయల రుణం ఉన్న వారికి మాఫీ చేసింది. ఇంకా మిగిలిన దాదాపు 20 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేయాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# పంద్రాగస్టుకు ఎర్రకోటకు వెళ్లని ఖర్గే



### ● మాజీ ప్రధానుల కృషిని వివరించిన ఎఐసిసి నేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎర్రకోటవద్ద నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ప్రముఖులకోసం ప్రతిపక్ష నేతలకోసం వేసిన కుర్చీల్లో మల్లిఖార్జున్‌ఖర్గేకు కేటాయించినస్థానం ఖాళీగా కనిపించింది. మూడోనెంబరు సీటును కేటాయించినా కూడా ఖర్గే ఈ వేడుకలకు హాజరుకాలేదు. తనకు కొంత నలతగా ఉందని అందువల్లనే రాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రికార్డుచేసిన విడియో సందేశం విడుదలచేసారు.

గతంలో ప్రధానమంత్రులుగా పనిచేసినవారు చేసిన కృషిని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షాలను పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆక్షేపణ వ్యక్తంచేసారు. ఖాళీగా ఉన్న కుర్చీల్లో ఖర్గేకు కేటాయించిన స్థానం కూడా కనిపించి చర్చకు దారితీసింది. అయితే ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖర్గే మొట్టమొదటిసారి అధ్యక్షహోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తన ప్రసంగంలో ఖర్గే మాట్లాడుతూ తనకు కంటిసమస్య కారణంగా ఎర్రకోటకువెళ్లలేకపోయానని అంతేకాకుండా తన ఇంటివద్ద కాంగ్రెస్ కార్యాలయాల్లో పతాకావిష్కరణచేయాల్సి ఉందన్నారు. దీనికితోడు ప్రధానమంత్రికి ఏర్పాటుచేసిన సెక్యూరిటీ కూడా ఇబ్బందులు ఉంటాయని, హోంమంత్రి, రక్షణమంత్రి, స్పీకర్‌లు వెళ్లేంతవరకూ ఎవ్వరినీ వదలరని అందువల్ల తానున హాజరుకాలేకపోయానన్నారు. తన విడియోసందేశంలో ఖర్గే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మౌలానా ఆజాద్, రాజేంద్రప్రసాద్, సరోజిని నాయుడు, బిఆర్ అంబేద్కర్‌లకు నివాళులర్పించారు. భారత మొదటిప్రధాని నెహ్రూచేసిన కృషినికొనియాడిన ఖర్గే ఇతర ప్రధానులు ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజీవ్‌గాంధీ, పివినరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లు జాతినిర్మాణంలో చేసిన కృషిని ప్రస్తావించారు. అంతేకాకుండా బిజెపి ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయిని కూడా గుర్తుచేసారు.

అయితే నేడు కొందరు భారత్ గడచినకొన్నేళ్లనుంచే అభివృద్ధిచెందుతోందని చెపుతున్నారని పరోక్షంగా ప్రధానిమోడీని విమర్శించారు. వాజ్‌పేయితోపాటుప్రతి ఒక్క ప్రధానమంత్రి కూడా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నేటిప్రజాస్వామ్యంలో రాజ్యాంగం, స్వయంప్రతిపత్తి సంస్థలకు ముప్పు వాటిల్లిందని, ప్రతిపక్ష వాణిని నొక్కిపెట్టేంకు కొత్తదారులు వెతికారని, సిబిఐ, ఇడి, ఐటి దాడులేకాకుండా ఎన్నికల సంఘం కూడా నిర్వీర్యం అవుతున్నదని అన్నారు. ప్రతిపక్ష ఎంపిలను అణిచివేస్తూ వారిని సస్పెండ్‌చేస్తున్నారని, మైకులు మూగబోతున్నాయని, ప్రసంగాలు రికార్డులనుంచి తొలగిస్తున్నారన్నారు.

ఐఐఎంలు, ఎయిమ్స్, స్పేస్ ఆటమిక్ రీసెర్చి వంటి వాటిప్రగతిని ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ విధానాలే భారత్‌ను ఆత్మనిర్భర్‌భారత్‌గా చేసాయని ఇపుడున్న ప్రభుత్వాలు పేర్లు మార్చి వాటినే మళ్లీ తెస్తున్నాయని దుయ్యబట్టారు. ముందు అచ్ఛేదిన్ అన్నారని, ఇపుడు కొత్తభారత్ అన్నారని, ఇపుడు అమృత్‌కాల్ అని చెపుతున్నారని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పేర్లు మారుస్తున్నారని ఖర్గే అన్నారు.

# ఇండియా కూటమితో దేశానికి మంచి రోజులు

### బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే సామాన్యుడు బతకలేడు
### తిరగబడదాం.. తరిమికొడుదాం.. కుటుంబపాలనను వెళ్లగొడదాం!
### గాంధీభవన్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుక
### బిజెపిని బ్రిటిష్ జనతా పార్టీగా వర్ణించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఇండియా కూటమి విజయంతో దేశంలో మళ్ళీ మంచిరోజులు వస్తాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో రాష్ట్రంలో అమలు చేసే పథకాలను వివరస్తూ కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిని రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్ఎస్‌లను ఒకేగాటన కట్టి విమర్శలుచేశారు. కేంద్రప్రభుత్వ నిర్వాకం వల్ల ఆర్థిక సామాజిక విధ్వసం గత తొమ్మిదేళ్ళలో పూడ్చుకోలేనంతగా జరిగిందని బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే సామాన్యుడు బ్రతుకలేరని ఆయన జోస్యం చెప్పారు. దేశంలో బ్రిటీష్ జనతా పార్టీ దేశంలో విభజించు.... పాలించు విధానంను అవలంభిస్తూ దేశంలో విద్వేషం నింపుతూ పాలన చేస్తున్నదని ఆయన ధ్వజం ఎత్తారు. విద్వేషాలను వీడాలని భారత్ జోడోతో రాహూల్‌గాంధీ స్ఫూర్తి నింపారని రేవంత్ గుర్తుచేశారు. నెహ్రూ నుంచి మొదలుకొని మోడీ వరకు చేసిన అప్పుల కంటే రెండింతల అప్పులు మోడీ హయాంలో చేశారని ఆరోపించారు.

దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్నది. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు అత్యధికంగా పెంచి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం చేశారని రేవంత్ విమర్శలు గుప్పించారు. మోడీ విధ్వంసం నుంచి ఓట్లు దండుకుంటారని మణిపూర్ మండుతుంటే మోడీ అమిత్‌షాలు కర్నాటకలో ఓట్లు దండుకోవడానికి వెళ్ళారని ఎద్దేవా చేశారు. మణిపూర్ హింసను సైన్యం పంపి నిలువరించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకుల ఇంటికి ఇడి సిబిఐలను పంపించారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తుండ టంతో కెసిఆర్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన హామీలు జ్ఞాపకం చేసుకొని ఇపుడు వాటిని పరిష్కరిస్తున్నారని దీనికి కారణం మేం అవే హామిలు అమలు చేస్తామని చెప్పడంతో ఎక్కడ మేం అధికారంలోకి వస్తామో అనే భయంతో అమలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ రుణమాఫి డబుల్ బెడ్‌రూమ్‌ల వితరణ, నియామకాల నోటిఫికేషన్‌లు ఇపుడు ఇవ్వడం వెనుక కేవలం ఎన్నికల కుట్ర కోణం ఉందని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ఏది చేసినా ప్రజలు నమ్మరని, బిఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా అమ్మిన భూములపై తాము అధికారంలోకి వచ్చాక సమీక్షిస్తామని అన్నారు. కెసిఆర్ సర్కార్ లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. పదివేల ఎకరాలు



దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని చెప్పారు. 500 రూపాయలకు సిలెండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. వైద్యఖర్చులకు రూ.5లక్షల వరకు ఆరోగ్యశ్రీ లో ఖర్చుచేస్తామని చెప్పారు. తిరగబడుదాం తరిమికొడుదాం నినాదంతో రాష్ట్రం నుంచి కుటుంబ పాలన వెల్లగొడదాం అని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి గడపకు పోదాం ప్రతి తలుపును తడుదాం రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొద్దాం అని స్పష్టం చేశారు. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అంజన్‌కుమార్ గౌడ్‌ల సమక్షంలో జాతీయజెండాను ఆవిష్కరించిన తరువాత రేవంత్ రెడ్డి 140 కోట్ల భారతీయులకు స్వాతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛకు కాంగ్రెస్ శ్రేణులు చేసిన బలిదానమే కారణం అని ఆయన అన్నారు. అహింసా మార్గంలో గాంధీ మహాత్ముడు అలుపెరగని పోరాటం చేశారని ఆయన చెప్పారు. అంబెద్కర్ ఓటు అనే వజ్రాయుధం ప్రజలకు అందించాడు .నెహ్రూ పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయం పారిశ్రామిక విప్లవం తెచ్చారని వారందరికి నివాళ్ళు అర్పిస్తున్నానని ఆయనతెలిపారు.

## టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు వంశీచంద్ రెడ్డి, సంపత్‌కుమార్‌లపై నాగర్ కర్నూల్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం పోలీసు కేసులు నమోదు చేశారు. పోలీసులపై అనుచితంగా వ్యాఖలు చేశారని పోలీసు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ పట్వారీ ఫిర్యాదు చేయడంతో టిపిసిసి చీఫ్‌పై ఐపిసి 153,504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో ఈ కేసు నమోదు చేసుకున్నారు. రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ మాట్లాడుతూ అధికారులు ముఖ్యంగా పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్‌కు వత్తాసు పలికిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇందుకు సంబంధించిన జాబితా సిద్ధం చేస్తున్నామని ఆయన హెచ్చరించారు. గుడ్డలూడదీసి కొడుతామని హెచ్చరించారు. ఈ అంశంపై పోలీసు జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నల్లగొండ పోలీసు అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. రేవంత్ వ్యాఖ్యలు దురదృష్టకరమని అసోసియేషన్ అధ్యక్షుడు జయరాజు కార్యదర్శి సోమయ్య అన్నారు. ఎవరైనా సరే పోలీస్‌శాఖ అధికారులు ఉద్యోగులపై అనుచితంగా వాఖ్యలు చేస్తే ఉపేక్షించేదిలేదని అన్నారు. పోలీసుల గుడ్డలు వూడదీసి కొడుతా డైరీలో పోలీసుల పేర్లు రాసుకొని పెట్టుకున్నా లాంటి వ్యాఖ్యలు పోలీసు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. తాము బాధ్యతయుతంగా విధులు నిర్వహింస్తున్నామని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ మనోహర్ శాంతిభద్రలకు విఘాతం కలిగించడం బెదిరించడం కేసులు నమోదు చేశారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్ పోలీసు స్టేషన్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి.



## రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోన్న మోడీ ప్రభుత్వం

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని సీపీఐ జాతీయన కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. కులాలు, మతాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడితేనే స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి ఇచ్చినట్టు అవుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంతోమంది అసువులు బాసి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. రాజ్యాంగానికి లౌకికవాదానికి పెద్దపీట వేశారని, స్వాతంత్ర్య ఫలాలు పేదలకు ఇంకా దక్కలేదన్నారు. అనేక వాగ్దానాలతో పాలకులు ఇప్పటి వరకు ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని విమర్శించారు. మణిపూర్ మంటలు ఆగడం లేదన్నారు. ప్రజలపై దాడులు చేస్తున్నారని.. మహిళలను వివస్త్రులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

## సింగరేణిలో ఇక బయోమెట్రిక్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ వ్యాప్తంగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. తద్వారా ఫ్రీ మస్టర్లకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ కార్యాలయంతో పాటు, రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో మాత్రమే ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం ఉంది. తాజాగా హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయంతో సహా సింగరేణి పరిధిలోని 11 ఏరియాల్లో ఉన్న జనరల్ మేనేజర్ కార్యాలయాలు, తొమ్మి ఏరియాల్లోని హాస్పిటళ్లు, స్టోర్లు, విద్యుత్ కేంద్రాలు, వర్క్‌షాపులు తదితర అన్ని విభాగాల్లోనూ బయోమెక్రటిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. కాగా సింగరేణి వ్యాప్తంగా 23 భూగర్భ గనులు, 19 ఓపెన్ కాస్ట్ మైన్లు ఉన్నాయి. వీటిలో దాదాపు 43 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# ఎల్‌ఐసిలో స్వాతంత్ర్య వేడుకలు




**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎల్‌ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జోనల్ మేనేజర్ శ్యాంసుందర్ కార్యాలయంలో జాతీయ జెండాను మంగళవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన ఏజెంట్లు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ జెండా అనేది యావత్ దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. ప్రతీ ఒక్క పౌరుడు తమ తమ ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. దేశ భక్తి, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగించాలని సూచించారు. కఠోర శ్రమ ద్వారా, ఉన్నత నైతిక ప్రమాణాలను అవలంబించడం ద్వారా దేశాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు ముత్తుప్‌జోసెఫ్, భరద్వాజ, ఎంజె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ..

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిజిఎం రాజేశ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా ఉన్నందుకు గర్వపడాలన్నారు. ఎస్‌బిఐ గత రెండు దశాబ్దాల కాలంలో సామాజిక, వాణిజ్య కార్యకలాపాల ద్వారా దేశానికి సేవ చేసిందని చెప్పారు. బ్యాంకు అనేక సవాళ్లను అధిగమించి, ఈ రోజు దేశానికి అత్యంత లాభదాయక సంస్థగా మారిందని చెప్పారు. దేశంలోని నిరుపేదలకు, అగ్రగామి వ్యాపారులకు, పరిశ్రమలకు మేలు చేయడంలో ప్రధాన భాగస్వామి కావడం ద్వారా ఆర్థిక వృద్ధిలో బ్యాంకు తన వంతు పాత్రను పోషించిందని తెలిపారు. ఎస్‌బిఐ గురించి దేశ ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ అత్యంత లాభదాయకమైన సంస్థ ఎస్‌బిఐ ఉద్యోగుల బుజాలపై అదనపు బాధ్యతను తీసుకుందని అన్నారని తెలిపారు. దేశంలోని అన్ని వ్యాపార విభాగాలలోనూ అగ్రగామిగా ఉండేందకుకు కృషి చేయాలని ఉద్యోగులకకు ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ ఎస్‌బిఐ ఉద్యోగి తన సర్వీస్‌లో పారదర్శకత, మర్యాద, నైతికత, స్థిరత్వం వంటి బలమైన విలువలతో



మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ఆర్థిక అక్షరాశ్యత, ముద్ర, స్వయం సహాయక సంఘాలు, ఇతర రుణాలు వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఇటువంటి కార్యకలాపాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సహాయకారిగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ఎస్‌బిఐ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు

### తెలంగాణ ఉన్నత విద్యామండలి, ఉస్మానియా వర్సిటీల్లో జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యా సంస్థలకు సంబంధించిన కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఉదయం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగంలో రాష్ట్ర పురోభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ మహమ్మద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సీతారామారావు జెండా ఆవిష్కరించారు.

### గెజిటెడ్ భవన్‌లో ..

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి మమత జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెడుతున్న భారత సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు. ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీటీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, నగర అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు నాయకులు పి సుజాత, పి సబిత, శిరిష, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వివిల్లి

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ కల్తీని సమగ్రంగా, సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నారు.
భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేమీ మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసి పాలను అమ్ముకుంటున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచంలో అనేక దేశాల్లో పాల కల్తీలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి కూడా ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పాలంటూ నిగ్గుతీసి అడిగింది. దీనిని నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాది యేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. కానీ ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దాదాపు ముప్పైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నట్లు వెలుగు చూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసినకృత్రిమ పాలను గతంలో కనుగొన్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తు చిన్న,సన్నకారురైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.
ముఖ్యంగా గతంలో ఉన్న ఖాళీ భూములు, మైదానాలు లేకపోవడం, ఉన్న భూములను ఎవరికివారు కంచెలు ఏర్పాటు చేసుకోవడంతో పశువులను మేపడం భూమిలేని వారికి కష్టతరంగా మారిపోయింది. దీంతో గిట్టుబాటుకాక సన్నకారు, చిన్నకారురైతులు పాలవ్యాపారానికి మంగళం పాడారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి పాలు గ్రామాలకు వచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరవుతున్నాయి. పాలకుల వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈపరిస్థితులు ఏర్పడుతున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ కోణంలో పాలకులు ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నారు కానీ అవి ఏ మేరకు ఆచరణయోగ్యమో రైతులకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటాయో ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా రానురాను చిన్నసన్న కారు రైతులు పాడిపశువుల పెంపకానికి ఇష్టపడకపోవడంతో పాలఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. వర్షాకాలంలోనే ఈ పరిస్థితులు ఉంటే వేసవిలో పాల కొరత మరింత పెరిగే అవకాశంఉంది. ఆ కొరతను భర్తీ చేసేందుకు కొందరు దళారులు పెద్దఎత్తున కల్తీపాలను ప్రవేశపెడతారు. ఈ కల్తీ పాలు ప్రజారోగ్యాన్ని కాటువేయక మానవు.


# రాజకీయాలు తారుమారవుతాయా?

*కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీ ఆప్‌పార్టీ కేజ్రీవాల్, వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి 2024లో వారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లో ఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొనిపోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవడానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి.*




రావులపాటి సీతారాంరావు

బిజెపి, సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కొత్త రాజకీయానికి తెరదీసింది. సగటు మనిషి ఎంతగా రాజకీయం అర్థం చేసుకున్నా పొర వెనుక పొర, తెర వెనుక తెర తొలగించే ప్రయత్నం చేయడానికి ఓటరుకు సమయమూ, సందర్భమూ అర్థం కావడం లేదు. పాత కాలంలో దాదాపు ఏకపక్షంగా కాంగ్రెసు దేశాన్ని పాలించింది. ఆ పాలనతో అట్టడుగు పేదవాడు ఎంతవరకు పేదరికాన్నించి బయటపడ్డాడో చెప్పడం కష్టం కానీ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా 'గరీబీ హటావ్' అన్న నినాదంతో పేదరిక నిర్మూలన మీదకు దేశ ప్రజల దృష్టిని మరల్చడంలో కృతకృత్యురాలైంది. జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానం సరైన బాటలో ఉండే రీతిలో అలీన విధానాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా భారతదేశం ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకునే తీరులో వ్యవహరించడంతో ఆయన వేసిన బాటలోనే చాలా సంవత్సరాలు పాలకులు మారినా నడవక తప్పలేదు. మధ్యలో వచ్చిన ప్రధాన మంత్రులు కాలపరిమితుల వల్ల నిర్దిష్టమైన ముద్ర అటు ప్రణాళిక బద్ధపాలనలో కానీ ఇటు రాజకీయంగా దేశాన్ని బలంగా తీర్చిదిద్దడంలో కానీ వేయలేకపోయారు. ఆర్థికంగా బలహీనపడిన దేశానికి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు సంస్కరణలతో ఒక దశ, దిశను కల్పించడంతో దేశం తెప్పరిల్లింది. రాజకీయంగా పార్టీకి బలమైన నాయకత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వలేకపోయినాఆయన తలపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల కాంగ్రెస్ పార్టీ ఒక విధంగా పుంజుకొని తర్వాత కాలంలో సోనియా నాయకత్వంలో దాదాపు పదేళ్లు యు.పి.ఏ పేరుతో దేశాన్ని పాలించింది. అంతకు మునుపు బిజెపి ప్రధాన మంత్రి వాజ్‌పాయి ఎన్డీయే కూటమితో సామరస్య ధోరణిలో, రాష్ట్రాలను సమన్వయపరుస్తూ అభివృద్ధి మీద దృష్టి పెట్టి వ్యక్తిగత ఆర్భాటాలకూ, తానే అన్నీ చేసానని చెప్పుకొనే ప్రచారానికి అతీతంగా పాలనను అందివ్వటంలో విజయాన్ని సాధించారు. కానీ ఎన్నికల్లో విజయం ఆ సమయంలో బిజెపిని వరించలేదు. రెండు సార్వత్రిక ఎన్నికలలో (2014, 2019) వరుసగా విజయాలను సాధించిన బిజెపి ఈసారి హ్యాట్రిక్‌ను వదులు కోదల్చుకోలేదు. అందుకే సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగించడానికి సిద్ధపడింది. మోడీ ఏకైక లక్ష్యం ఈ ఎన్నికలలో గెలుపే! అందుకోసం అనవసరపు ప్రణాళికలను, సిద్ధాంతాలనూ ప్రజల దృష్టికి తేకుండా అత్యంత లాఘవంగా రాజకీయ పార్టీలలో విభేదాలు సృష్టించి బయట ఒక తీరుగా, అంతర్గతంగా మీరో తీరుగా పార్టీలను వశపర్చుకొని విజయాన్ని సాధ్యం చేసుకోవడం ధ్యేయంగా పెట్టుకొని అమిత్ షాతో కలిసి పావులు కదిపే రీతిలో వ్యవహరించడం రాజకీయ పండితులు గమనించారు.
మీడియాకు కూడా కేంద్రం, రాష్ట్రాల స్థాయిలో ఏమి జరుగుతున్నదో తెలుసుకానీ, మీడియా అనేక కారణాల వల్ల పార్టీలను, వ్యక్తులను సమర్థించడం సాగిస్తూ, ఏది హితవు, ప్రజలకు ఏది నష్టం చేకూరుస్తుంది అన్న అంశాలను పక్కన పెట్టి, రాజకీయ పార్టీల కొమ్ముకాస్తున్నదేమో అన్న అభిప్రాయం ప్రజలలో కలుగుతున్నది. సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్, ఫార్స్‌గా మారాయి. బలమైన ప్రజాభిప్రాయాన్నితమకు అనుకూలంగా మార్చుకొనే పార్టీలు పి.కె. లాంటి వ్యక్తుల ఎన్నికల వ్యూహాలమీద ఆధారపడటం 2014 సంవత్సరం నుంచి బలంగా జరుగుతున్న సంగతిని ఎవరూ కాదనలేకపోతున్నారు. సోషల్ మీడియా కూడా రాజకీయాల తీరుతెన్నులను ప్రభావితం చేసే స్థాయికి ఎదిగింది. ఎవరు సమర్థులు, ఎవరు కాదు అన్నది కాదు. ఎవరు ఏ విధంగా గెలవగలరు అన్నదే గీటురాయిగా మారింది. తమ పార్టీని బలపర్చుకొని ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పాగా వేయడమే కాకుండా తమపార్టీ అధికారంలోకి తెచ్చుకోవాలని ఈ మధ్యకాలంలో బిజెపి వేసిన ఎత్తుగడ ఫలిస్తున్న సంకేతాలు కనపడకపోవడంతో స్ట్రాటజీ మార్చి కొత్త ప్రయోగాన్ని తలపెట్టడం విశేషంగా భావించక తప్పదు. ఇండియా అన్న పేరుతో చాలా రాజకీయ పార్టీలతో కూడుకున్న ప్రతిపక్షాలు గట్టిపోటీని మోడీ నాయకత్వానికి ఇవ్వడానికి సిద్ధపడ్డాయి. ప్రతిపక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడలేవని, ఎవరిని ప్రధానమంత్రిగా




గా ప్రతిపాదించాలో వారుతేల్చుకోలేని విషయమని, కలగూరగంప లాంటి విపక్షాలు తనను, తన పార్టీని ఓడించలేవని ప్రధాన మంత్రి అప్పటి పరిస్థితులను అంచనా వేసుకోవడంలో తప్పులేదు. నిజానికి నెలక్రితం పరిస్థితి ఆ విధంగానే ఉంది. ఇంటాబయటా ప్రధానికి ఎదురే లేదు అన్న రీతిలో పరిస్థితులు కనపడ్డాయి. మమతా బెనర్జీ, నితీష్‌కుమార్, శరద్‌పవార్ లాంటి నాయకులు కాంగ్రెస్‌తో జతకట్టే పరిస్థితే లేదని అప్పుడు విశ్లేషకులు కూడా భావించారు. కానీ రాహుల్ పాదయాత్ర ఏర్పరిచిన సానుకూల వాతావరణంతో పాటు రాహుల్‌కు రెండేళ్లశిక్ష, పరువు నష్టంకేసులో ఇవ్వడంతో పాటు లోక్‌సభ నుంచి అతడిని తొలగించడం, ఉంటున్న అధికార నివాసాన్ని ఖాళీ చేయించడం వంటి సంఘటనలు మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీచేటట్లు చేశాయి. అంతేగాదు మణిపూర్, హర్యానా సంఘటనలు, మణిపూర్‌లో కాంగ్రెస్ నేతృత్వంలో సంఘటనా స్థలాలను దర్శించడం, ప్రధానమంత్రి అంత దారుణమైన సంఘటనలో చాలా రోజులు స్పందించలేదని, స్పందించినా కొన్ని సెకడ్ల మాత్రమేనని, పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనకుండా, ఇతర నాయకులతో ప్రకటనలు ఇప్పిస్తూ సమావేశాలను కావల్సినంత సీరియస్‌నెస్‌తో ఆ స్థాయిలో తీసుకోకపోవడం ప్రజలకు మింగుడుపడటం లేదని ఇండియా కూటమి దాడికి దిగటంతో బిజెపి సెల్ఫ్ డిఫెన్సులో పడిపోయింది. దీనికి విరుగుడుగా రాబోయే ఎన్నికలలో ఏదో విధంగా అధికారం పోగొట్టుకోకుండా, మరింతగా బలాన్ని పెంచుకోవాలనే తపనతో ప్రధానమంత్రి పని చేయసాగారు. వ్యూహంలో మొదటి భాగంగా ప్రెసిడెన్షియల్ ఫామ్ ఆఫ్ గవర్నమెంట్ అని బయటకు చెప్పకుండా మోడీని ఏకైక నాయకుడిగా హైలైట్ చేస్తూ, రాష్ట్రాలలోని ప్రభుత్వాల ఉనికిని కోల్పోయే విధంగా పార్టీలను తమ చేతులలోకి తీసుకొని గట్టి ప్రభుత్వం దిశగా వచ్చే ఎన్నికలు తర్వాత అధికారాన్ని చెలాయించాలనే ధ్యాసలో ఉన్నట్లు విమర్శనాత్మకంగా రాజకీయాలను చూసేవారు భావిస్తున్నారు. ఎన్డీయేలో చిన్నాచితకా పార్టీలతోపాటు అటు మహారాష్ట్రలో శివసేన పార్టీని, శరద్‌పవార్ పార్టీని చీల్చి కొంతవరకు అనుకున్న రీతిలో బలాన్ని చేకూర్చుకొనే దిశలో బిజెపి విజయవంతం అయిందని భావిస్తున్నారు. అయితే కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉండటమే కాకుండా కాంగ్రెస్ పెద్దపార్టీగా మిగతా పార్టీలు అంటే నితీష్ కుమార్ పార్టీ, లాలూప్రసాద్, ములాయం సింగ్ యాదవ్ కుమారునిపార్టీ ఇలా అసలైనవారి పార్టీలు బలహీనపడ్డా, బలమైన నాయకులను మళ్లీ అధికారంలోకి తీసుకొని రావడానికి కాంగ్రెస్‌పార్టీ అవసరమైతే నాయకత్వాన్ని వదులుకోనైనా సరే ఇండియానువచ్చే ఎన్నికలలో విజయం సాధించే దిశగా అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న మాటనిజం. తెలంగాణలో బి.ఆర్.యస్, ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ఆర్‌పార్టీ, ఒడిశాలో పట్నాయక్ పార్టీలను చాకచక్యంగా న్యూట్రల్‌గా ఉండేట్లు చేసి ఎన్నికల తర్వాత లబ్ధిపొందాలని బిజెపి బయటకు చెప్పకుండా ప్రయత్నాలు చేస్తుందని వదంతులు వ్యాపించిన ఈ తరుణంలో ఎంతవరకు ఇలాంటి వ్యూహం బిజెపికి మేలు చేకూరుస్తుందని ఆలోచించినప్పుడు నిజమేనేమో అనేఅనుమానం కలగటంసహజం. కానీ బిజెపి కానీ,ఎన్డీయే కానీ అలాంటి సంకేతాలు ఎక్కడా బయటపెట్టిన దాఖలాలు లేవు. ఒకవేళ అది పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ కార్యక్రమమైతే నిజంగానే విపక్షాలకు ఇబ్బందిగానే మారుతుంది. రాజకీయ ఎత్తుగడలు కనుక్కోవటం కేవలం అస్పష్టంగా నాయకులు ఇచ్చేసంకేతాలను ఆధారం చేసుకొని నిపుణులు అంచనాలకు వస్తారు. తెలంగాణలో లిక్కర్ వ్యవహారం సెన్సేషనల్‌గా మారటం మాత్రమే జరిగింది. కానీ ముఖ్యులు అరెస్టుల పర్వం దాకా వెళ్లిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అరెస్టులు జరిగినా, అప్రూవర్ వ్యవహారం నడుస్తున్నది. కాంగ్రెస్ ఓటు బ్యాంకులను ఈ రాష్ట్రాలలో చాలావరకు హస్తగతం చేసుకున్న అధికారంలోని పార్టీలు వారిఅవసరాల మేర కేంద్ర ప్రభుత్వాన్ని అంటే మోడీకి ఎన్నికలలో పరోక్షంగా సహరిస్తూ, బయటకు మాత్రం సమదూరం పాటిస్తున్నట్లు వ్యవహరించేసూచనలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ పుంజుకోకుండా నిర్వీర్యం చేయడం ఒక ఎత్తుగడ. అయితే బిజెపికి చాపకింద నీరులా సహకరించడం మరొక ఎత్తుగడ. ఫలితాలు ఇలా ఉంటాయి అనిచెప్పే అవకాశాలు కొంచెంతక్కువగా కనపడుతున్నాయి. కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీఆప్‌పార్టీ కేజ్రీవాల్, వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి2024లోవారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లోఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొని పోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవ డానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి. ●

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.



కార్లైల్

# పౌష్టికాహార లోపాన్ని అధిగమించేదెలా?

యం. సురేష్‌బాబు

రెండువేల పదమూడు నుండి భారతదేశం జిడిపిలో యాభై శాతం పెరుగుదల ఉన్నప్పటికీ ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో పోషకాహార లోపానికిప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థికస్థితి కారణంగా వారి ఆహారం తరచుగా నాణ్యత, పరిమాణం రెండింలోనూ ఉండదు. పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు సమాజానికి దీర్ఘకాలిక నష్టాన్నికలిగిస్తారు. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా క్షయ వంటి అంటు వ్యాధులను కలిగి ఉంటారు. ఇది అధికమరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా పోషకాహార లోపం ఉన్నవ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలో బంధిస్తుంది. కానీ సమాజానికి అసమర్థతను తెస్తుంది. ముఖ్యంగా ఆర్థిక ఉత్పత్తికి శ్రమ ప్రధాన ఇన్‌పుట్ కారకంగా ఉన్న భారతదేశంలో మరోవైపు అధిక పోషకాహారం కూడా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో 2021లో జాతీయ స్థూలకాయం రేట్లు స్త్రీలలో 15 శాతం పురుషులలో 19 శాతంగా ఉన్నాయి. కొన్ని పట్టణ ప్రాంతాల్లో 40 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయి. 2019, 2021 మధ్య నిర్వహించిన ఎన్‌హెచ్ఎస్ ఐదవ రౌండ్ ప్రకారం 15-49సంవత్సరాల వయస్సుగల స్త్రీలలో 6.4శాతం పురుషులు 4.0శాతం ఉబకాయంతో ఉన్నారు. అదే వయసులో 17.6 శాతం స్త్రీలు, 18.9 శాతం పురుషులు అధిక బరువు కలిగి ఉన్నారు. కానీ అది ఉబకాయం కాదు. ఉబకాయం హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, కేన్సర్లు దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణ మవుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముగ్గురిలో ఒకరికి పోషకాహార లోపం ఉందని అంచనా వేయబడింది. పొట్ట తగ్గడం, విటమిన్ లేదా ఖనిజాల లోపం, అధిక బరువు ఉబకాయం లేదా ఆహార సంబంధిత నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పోషకాహార లోపం సర్వసాధారణం. గ్రామీణ ప్రాంతాలలో కంటే పట్టణ మురికివాడలలో నివసిస్తున్న వారిలో ఈ లోపం ఎక్కువగా ఉంది. పోషకాహార లోపంపై అధ్యయనాలు జనాభాను శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, కౌమారదశలు, గర్భిణీ స్త్రీలు, పెద్దలు, వృద్ధ జనాభాతో సహా వివిధ సమూహాలుగా వర్గీకరించారు. పోషకాహార లోపం అనేది పోషకాల కొరత. దీని ఫలితంగా ఎదుగుదల కుంటుపడుతుంది. దీనికి ఉపవాసాలు చేయడం, అనారోగ్య పరిస్థితులు, పేదరికం, మూఢనమ్మకాలు, అవగాహన రాహిత్యం, సాంఘిక, ఆర్థిక కారణాలు, అపరిశుభ్రత ముఖ్యకారకాలు. దీర్ఘకాలంగా పోషకాహారం లోపిస్తే పెరుగుతున్న పిల్లల్లో ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. వీరిలో జీవక్రియా రేటు అధికంగా ఉండి తగినంత కార్బోహైడ్రేట్లు, కొవ్వులు నిల్వ ఉండవు. కాబట్టి కొద్ది కాలలంలోనే ఈ నిల్వలు కరిగిపోయి పిల్లలు తమ శరీర ద్రవ్యపదార్థాన్ని కోల్పోతారు. దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారోగ్యానికి గురవుతారు. కాలరీ పోషకాహార లోపం శక్తిజనకాలైన కార్బోహైట్రేట్లు, కొవ్వులు తగిన మోతాదులో తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. దీనిని శక్తి పోషకాహార లోపంకూడా అంటారు. ప్రోటీన్ పోషకాహార లోపం అంటే ప్రోటీన్లు అమైనో ఆమ్లాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునే పిల్లల్లో ఈ లోపం కనిపిస్తుంది. ●

# ప్రజావాక్కు



## సంస్కృతానికి తిలోదకాలు

భారతదేశానికి గుర్తింపును, ఉనికిని ప్రపంచదేశాలకు చాటి చెప్పింది సంస్కృత భాష అటువంటి అతి ప్రాచీన భాష అయిన సంస్కృతానికి రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇస్తూ అమల్లోకి తీసుకురానున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు, వ్యతిరేకతకు దారి తీస్తోంది. కాగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తోన్న దాదాపు ఐదువేల మంది సంస్కృత భాషోపాధ్యాయులకు ఉద్యోగభద్రతకుగండిపడుతోంది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతూ వచ్చే యేడాది మార్చి నెలల్లో పబ్లిక్ పరీక్షలురాయనున్న విద్యార్థులకు కాంపోజిట్ సంస్కృతం పరీక్షను ఎత్తివేయనున్నట్లు ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సంకేతాలు ఇచ్చింది. దానితో అటు విద్యార్థుల్లోను, ఇటు సంస్కృతం బోధించే ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన ప్రారంభమైంది. ఇక సంస్కృతం బోధించే టీచర్లు అవసరం లేకపోవడంతో వీరందరి ఉపాధి రోడ్డునపడే ప్రమాదం ఏర్పడింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

## పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులోఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటిచర్యలతోమోసం చేస్తున్నారు.

-డి.మోహన్, శ్రీకాకుళంజిల్లా

## స్థలాల పంపిణీలో మోసాలు

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆ వ్యర్థాలనుకూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

## అధికార మార్పిడి జరిగేనా?

వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు, కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కర్ణాటకఅనేకాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలిచి కాంగ్రెస్ పార్టీ ఆరాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది. తెలంగాణలోనూ అలాంటి ఘటనే సాధించగలుగుతుందా? అధికార టిఆర్‌ఎస్‌కి చెక్‌పెట్టి ఇంటికి పంపగలుగుతుందా? ఆపార్టీ హాట్రిక్ ఆశలపై నీళ్ల చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటిస్థలాల ఆక్రమణ కబ్జాదారుల కట్టడాలను నిర్మూలించాలి. మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

# అంతర్జాల చెరలో చిక్కిన యువత

బి. మధుపాళి

డిజిటల్ ఇండియాలో 1.2 బిలియన్ మొబైల్ ఫోన్ వినియోగదారులు, 600 మిలియన్లకుపైగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించే ప్రజలున్నారు. డెలాయిట్ అధ్యయనం ప్రకారం 2030 నాటికి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య ఒక బిలియన్ దాటవచ్చని, రాబోయే రోజుల్లో మానవాళి అనుదిన భవిత చరవాణివలలో చిక్కవచ్చని అంచనా వేస్తున్నారు. నేడు స్మార్ట్‌ఫోన్ దూరని ఆవాసంలేదు. చేరనిప్రదేశంలేదు. మనిషికి మరోఅంగమై, నరున్ని బానిసను చేసి ఆడిస్తున్న స్మార్ట్‌ఫోన్ వినియోగం పాఠశాల విద్యార్థుల చేతుల్లోకి చేరి వారిని బందీలుగా మార్చి లేత మనసులపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నదని యునెస్కోతాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. వాహనం నడపడానికి డ్రైవింగ్‌లైసెన్స్, ఓటు వేయడానికి కనీస వయసు, బస్సులో టిక్కెట్టు తీసుకోవడానికి వయసు, పెళ్లి చేసుకోవడానికి నిర్దిష్ట వయస్సు ఉండాలని చట్టం స్పష్టం చేస్తున్నప్పటికీ సెల్‌ఫోన్ వాడడానికి ఏ వయోపరిమితులు లేకపోవడమే అసాధారణంగా అసంబద్ధంగా తోస్తున్నది. పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని సార్వత్రికంగా నిషేధించాల్సిన సమయం ఆసన్నమైందని యునెస్కో ఇటీవల వెల్లడించింది. చిన్నారుల ఏకాగ్రతను భంగం చేస్తూ చదువులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, సైబర్ బెదిరింపులకు దారి తీస్తూ లేత చిన్నారుల శారీరక మానసిక వికాసాన్ని దెబ్బతీస్తున్నదని తెలుస్తుంది. ఇటీవల ఢిల్లీ ప్రైవేట్ పాఠశాలల విభాగం ప్రకటన ప్రకారం పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని కట్టడిచేస్తూ టీచింగ్ లెర్నింగ్ విధానానికి ఊపిరి పోయాలని, ఈ మహాయజ్ఞంలో సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. డిజిటల్ టెక్నాలజీ పాఠశాలల్లో కొంత సకారాత్మక మార్పు దారి తీసినా, స్మార్ట్‌ఫోన్ వినియోగంతో దుష్ప్రభావాలే అధికంగా కనిపిస్తున్నాయని చిన్నారులు పెడతోవ పడుతున్నారని మన అనుభవం తెలుపుతున్నది. పిల్లల ఏకాగ్రతకు భంగం కలిగిస్తున్న స్మార్ట్‌ఫోన్లను పాఠశాల ఆవరణలోకి అనుమతించారదని మెజారిటీ ప్రజలు కూడా అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్‌ఫోన్ స్కూల్ బ్యాగులో ఉన్నట్లయితే పిల్లల ఏకాగ్రత దెబ్బతిని, వారి ఆలోచనలు సామాజిక మాధ్యమాలు, నోటిఫికేషన్లు, వీడియో గేమ్స్‌వైపు మళ్లడం జరుగుతున్నది. దీనితో చదువులపై శ్రద్ధతగ్గుతూ, మానసికంగా బానిసలవుతూ, ప్రేమ పేరుతో తమపిల్లల భవితను తమ తల్లిదండ్రులే నాశనం చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత పాఠశాలల్లో ఫోన్ వినియోగాన్ని నిషేధించినా, అవి క్లాసు రూమ్‌లోకి రాకుండా జాగ్రత్త పడడానికి యాజమాన్యాలు చెమటోడ్చాల్సి



వస్తుందని మరువరాదు. అతిగా స్మార్ట్‌ఫోన్లు వాడితే చదువుల్లో వెనుకబడడం, వ్యసనంగా మారడం, ఏకాగ్రతను ప్రభావితం చేయడం, సామాజిక సంబంధాల్లో ప్రతికూలతలు, మానసికరుగ్మతలు, ఆందోళనలకు దారి తీయడం, భావోద్వేగ సమస్యలు, విచిత్ర ప్రవర్తనలు, నిద్రలేమి లాంటి సమస్యలు జరుగుతున్నాయని మనస్తత్వవేత్తలు వెల్లడిస్తున్నారు. పాఠశాలలు స్మార్ట్‌ఫోన్ నిషేధిత ప్రదేశాలు కావాలి లేదా ఏఐ యుగంలో వాటి వినియోగానికి స్పష్టమైన పరిమితులు విధించాలి. స్మార్ట్‌ఫోన్లను పిల్లల చేతుల్లో పెడితే అశ్లీల నీలివీడియోల ఉప్పెనలో బాల్యం ఛిద్రం కావచ్చు. పాఠశాలలు సెల్‌ఫోన్లను అనుమతిస్తే పిల్లల మధ్య ఆర్థిక అసమానతలు బయటపడి స్మార్ట్‌ఫోన్ దొంగతనాలు కూడా జరిగే అవకాశం లేకపోలేదు. పిల్లలకు ఫోన్లు, లాప్‌టాప్‌లు, ట్యాబ్ లాంటి ఉపకరణాలు అనుమతించినప్పుడు వారిని క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల మీద పడుతుందని మరువరాదు. విశ్వాన్ని కుగ్రామంగా మార్చిన స్మార్ట్‌ఫోన్ మన జీవితాలను సుఖమయం సౌకర్యవంతం చేసింది. ఆట విడుపుగా పిల్లలచేతికొచ్చిన స్మార్ట్‌ఫోన్ ఆసాంతం లేత మనసులను తనకు బానిసగా మార్చేసుకుంది. ఓటిటిలు, యూట్యూబ్ వీడియోలు, ముఖపుస్తక లైక్‌లు, ఆన్‌లైన్ క్రీడలు, అశ్లీల ఫోర్న్ సమాచారాలు, వాట్సాప్ చాట్‌లు, యువతీయువకులు శారీరక, మానసిక అనారోగ్యాలకు దారి తీస్తున్నాయి. మన దేశీయ పల్లెల్లో సైతం 49 శాతం పిల్లలు స్మార్ట్‌ఫోన్లతో సహవాసం చేస్తున్నారనే చేదు వార్త మనల్ని భయకంపితులను చేస్తున్నది. అంతర్జాల మత్తులో పడిన పిల్లలు ఆత్మహత్యలు, నేరాలకుసైతం వెనుకాడడం లేదు. నట్టింట్లోకి దూరిన అంతర్జాల సౌకర్యంతో బాలలు, కౌమార యువత నెట్టింటి విషవలలో చిక్కిఛిద్రం అవుతున్నారు. కరోనా విపత్తుకు ముందు స్మార్ట్‌ఫోన్లను పిల్లలకు దూరంగా ఉంచినతల్లిదండ్రులే ఆన్‌లైన్ క్లాసుల కారణంగా బతిమిలాడి వారిచేతికి ఫోన్లు ఇవ్వాల్సిన గతి పట్టడం చూశాం. అభివృద్ధి చెందిన ఫిన్‌లాండ్, ఆస్ట్రేలియా, యూకె లాంటి దేశాల్లో పిల్లలు విరివిగా ఫోన్లను ముందునుంచే వాడుతున్నారు. విద్యాబోధనలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య అంతర్జాల మాయాజాలం అనివార్యంగా తిష్టవేస్తున్నది. క్యూఆర్‌కోడ్ ఆధారిత ఆధునిక చదువులు వస్తున్నాయి. ఆన్‌లైన్ క్లాసులు విద్యారంగంతో విడదీయరాని బంధాన్నిఏర్పర్చుకుంటున్నాయి. నేడు విద్యారంగంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)పాత్ర అనిర్వచనీయం కానున్నది. పాఠశాల విద్యనభ్యసిస్తున్న 16ఏళ్లు దాటిన యువతకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. నేడు ఫిన్‌లాండ్‌లో 12యేళ్లు దాటిన పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు అనుమతిస్తున్నారని గమనించాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రిస్తూ, నైతిక విలువల చదువులకు పురుడుపోస్తూ, వ్యక్తిత్వ వికాసానికి ఎరువు వేస్తూ ఇతర ఆరోగ్యకర వ్యాపకాల వైపుమనసుల్ని మళ్లీస్తూ, క్రీడల పట్ల అభిరుచుల్ని పెంచుతూ, నేటిపిల్లలే రేపటి నైపుణ్య నాయకులని చాటాల్సిన సమయం రానే వచ్చింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్‌కు ప్రపంచ దేశాధినేతల శుభాకాంక్షలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రాన్స్, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఇరాన్, భూటాన్ దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. కొన్ని సందేశాలకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్



బాస్టిల్ డే సందర్భంగా ప్రధాని మోడీ పాల్గొన్న కీలక కార్యక్రమాల విడియోను కూడా షేర్ చేశారు. 'భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. 2047 నాటికి భారత్ 100వ స్వాతంత్ర్య దినోత్సవం చేసుకుంటుంది. భారత్-ఫ్రాన్స్ బంధాన్ని అప్పటికి మరింత పై స్థాయికి తీసుకెళ్లాలని గత నెల నేను, నా మిత్రుడు మోడీ నిర్ణయించాం. నమ్మకమైన మిత్రుడు, భాగస్వామిగా ఫ్రాన్స్‌ను భారత్ భావించవచ్చు' ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, రానున్న కొన్నేళ్లలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నాను' శ్రీలంక విదేశాంగశాఖ మంత్రి అలీ సబ్రీ. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' నేపాల్ విదేశాంగశాఖ మంత్రి ఎన్‌పి సౌద్ మా సోదర దేశమైన భారత్‌కు స్వాతంత్ర్య దినోత్స శుభాకాంక్షలు. భారత్-ఇరాన్ వ్యూహాత్మక వ్యవహారాలను నిర్ణయించడంలో స్వాతంత్ర్యం కీలకం' ఇరాన్ విదేశాంగ శాఖ మీర్‌అబ్దుల్లాహియాన్ భారత్ ప్రజలతోపాటు ఆస్ట్రేలియా-ఇండియా కమ్యూనిటీకి కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్- ఆస్ట్రేలియా బంధానికి డెమోక్రసీ, డయాస్పోరా, దోస్తీ అనే మూడు 'డీ'లు పునాది' ఆస్ట్రేలియా విదేశాంగశాఖ మంత్రి పోనీ వాంగ్.

# పెట్రోలు స్టేషన్‌లో పేలుడు: 276 మంది మృతి

**మాస్కో, ఆగస్టు 15:** రష్యాలోని డాగేస్తాన్‌లో భారీ పేలుడు సంభవించింది. పెట్రోలు స్టేషన్‌కు మంటలు వ్యాపించి పెద్దపేలుడు జరిగింది. ఈ ఘటనలో 27 మంది మృతిచెందగా లెక్కలేనంతమంది గాయపడినట్లు తేలింది. మృతుల్లో 13 మంది చిన్నారులున్నారు. డాగేస్తాన్ రాజధాని మఖచ్కల నగరంలోని ఒక ఫిల్లింగ్ స్టేషన్‌లో అర్ధరాత్రి దాటినతర్వాత ఈప్రమాదం జరిగింది. కాస్పియన్ సముద్రం ఒడ్డున ఉన్న ఈ నగరంలో హైవే పక్కన ఉన్న కార్ల సర్వీసింగ్ సెంటర్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అనంతరం అవి పక్కనేఉన్న గ్యాస్‌స్టేషన్‌కు వ్యాపించాయి. దీనితోపెద్ద ఎత్తున పేలుడు సంభవించినట్లు స్థానిక మీడియా తెలిపింది. మంటల తీవ్రత అధికంగా రావడంతో పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి.




సుమారు 260కిపైగా ఫైరింజన్ల సాయంతో అగ్నిమాపక సపిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పలు కార్లు మంటల్లో చిక్కుకున్నాయి. గాయపడిన వారిలో 13 మంది చిన్నారులున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# భద్రతా దళాల చేతికి మరో కొత్త ఆయుధం

**కాన్పూర్, ఆగస్టు 15:** దేశంలోని భద్రతా బలగాల చేతికి మరో కొత్త ఆయుధం అందుబాటులోకి రానుంది. దేశీయంగా రూపొందించిన తొలి లాంగ్ రేంజ్ రివాల్వర్ ప్రబల్‌ను ఆగస్టు 18న విడుదల కానుంది. కాన్పూర్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే అడ్వాన్స్‌డ్ వెపన్స్ అంగ్ ఎక్విప్‌మెంట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ రివాల్వర్‌ను రూపొందించింది. తక్కువ బరువుండే ఈ రివాల్వర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను గురిపెట్టవచ్చు. గతంలో తయారుచేసిన రివాల్వర్‌ల కంటే దీని రేంజ్ రెండు రెట్లు ఎక్కువని ఎడబ్ల్యుఇఐఎల్ తెలిపింది. ప్రబల్ రివాల్వర్ తక్కువ బరువు, స్వింగ్ సైడ్ సిలిండర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేధిస్తుంది. గతంలో దేశీయంగా తయారైన రివాల్వర్ల రేంజ్ కేవలం 20 మీటర్లు. ప్రబల్ 76 మి.మీ బ్యారెల్‌తో 700 గ్రాముల బరువు ఉంటుంది. స్వీయ భద్రత కోసం మహిళలు సైతం దీన్ని సులభంగా తమతో తీసుకెళ్లవచ్చు. ప్రబల్ బుకింగ్స్ ఆగస్టు 18 నుంచి ప్రారంభమవుతాయి. లైసెన్స్ కలిగిన సామాన్యులు సైతం దీన్ని కొనుగోలు చేయవచ్చని ఎడబ్ల్యుఇఐఎల్ డైరెక్టర్ ఎకెమౌర్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ పునర్నిర్మాణంలో భాగంగా ఏడు పిఎస్‌యూలను 2021లో ఏర్పాటు చేసింది. వాటిలో ఎడబ్ల్యుఇఐఎల్ కూడా ఒకటి. ఈ సంస్థ భద్రతా దళాల కోసం ఆయుధాలను తయారు చేస్తుంది. ఈ ఒక్కఏడాదే సంస్థ రూ.6వేల కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీకి సంబంధించిన ఆర్డర్లను సొంతం చేసుకుంది. వీటిలో భారత సైన్యం కోసం 300 సారంగ్ ఫిరంగుల తయారీతోపాటు, యూరోపియన్ దేశాలకు సంబంధించి రూ.450 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీ ఆర్డర్‌లు ఉన్నాయి.

# ఏకధాటిగా 90 నిమిషాలు

# ప్రసంగంలో మోడీ సరికొత్త రికార్డ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి వరుసగా పదేళ్లు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తొలి కాంగ్రెస్సేతర ప్రధానిగా నరేంద్రమోడీ నిలిచారు. మంగళవారం ఉదయం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని మోడీ జాతినుద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. 90 నిమిషాల పాటు ఏకధాటిగా మాట్లాడిన ఆయన, పంద్రాగస్టు ప్రసంగంలో సరికొత్త రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 10 సార్లు మోడీ ప్రసంగించగా, సగటు సమయం 82 నిమిషాలుగా ఉంది. దేశ చరిత్రలో ఇతర ప్రధానులు మాట్లాడిన సగటు ప్రసంగ సమయం కంటే ఇది ఎక్కువ కావడం విశేషం. 2014లో ప్రధానమంత్రిగా ఎర్రకోట నుంచి మోడీ తొలి ప్రసంగం చేసిన విషయం విదితమే. ఆ యేడాది 65 నిమిషాల పాటు ఆయన మాట్లాడారు. ఆ తర్వాత వరుసగా 86 నిమిషాలు 2015, 96 నిమిషాలు 2016, 56 నిమిషాలు 2017, 83 నిమిషాలు 2018, 92 నిమిషాలు 2019, 90 నిమిషాలు 2020, 88 నిమిషాలు 2021, 74 నిమిషాలు 2022లో ప్రసంగించారు. ఈ యేడాది కూడా 90 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. మొత్తంగా ప్రధాని సగటు ప్రసంగం నివిడి 82 నిమిషాలు కాగా, ఇప్పటి వరకు ఏ ప్రధాని సగటుగా ఇంత సమయం ప్రసంగించలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రసంగం చేశారు. 24 నిమిషాల పాటు ఆయన మాట్లాడారు. ప్రధానిగా ఇప్పటి వరకు అత్యధిక పంద్రాగస్టు ప్రసంగాలు చేసింది కూడా నెహ్రూనే. మొత్తంగా 17 సార్లు ఆయన స్వాతంత్ర్య దినోత్సవం నాటు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 16 సార్లు పంద్రాగస్టు నాటు మాట్లాడారు. 1972లో సుదీర్ఘంగా 54 నిమిషాలు ప్రసంగించారు. ఇక మాజీ ప్రధాని ఐకే గుజ్రాల్ కేవలం ఒకే ఒక్కసారి ఎర్రకోట నుంచి ప్రసంగించారు. 1997లో ఆయన 71 నిమిషాల పాటు మాట్లాడారు. ప్రధాని మోడీ తర్వాత రెండో అత్యధిక సగటు ప్రసంగ సమయం ఈయదే. మాజీ ప్రధానులు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయీ స్వల్ప ప్రసంగాలు చేశారు. 2012లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయీ 2002లో 25 నిమిషాలు, 2003లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయీ 2002లో 25 నిమిషాలు, 2003లో 30 నిమిషాల పాటు ప్రసంగించారు.

# సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రముఖ సామాజిక కార్యకర్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు బిందేశ్వర్ పాఠక్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఆయన కన్నుమూసారు. ప్రస్తుతం ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆయన పరిశుభ్రత, సామాజిక సంస్కరణోద్యమ వ్యవస్థాపకుడు. బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి కృషి చేశారు. బిందేశ్వర్ పాఠక్ 1943లో బీహార్‌లోని హాజీపుర్‌లో జన్మించారు. సఫాయి కర్మచారీ కుటుంబాలతో కలిసి ఉండి, వారి కష్టాలను తెలుసుకున్న ఆయన 1970లో సులభ్ ఇంటర్నేషనల్‌ను స్థాపించారు. సాంకేతిక ఆవిష్కరణ, మానవతా సూత్రాల సమ్మిళితంగా పనిచేయడమే దాని ఉద్దేశం. ఈ సంస్థ మానవ హక్కులు, పర్యావరణ పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ వంటి వాటిని ప్రోత్సహిస్తుంది. ఈ సులభ్ ఇంటర్నేషనల్ కింద ఇళ్లల్లో 13 లక్షల టాయిలెట్లు, 5.4 కోట్ల ప్రభుత్వ టాయిలెట్లను నిర్మించారు. దీనికోసం అత్యంత చవకైన టుపిట్ సాంకేతికతను వాడారు. మానవ వ్యర్థాలను మాన్యువల్‌గా శుభ్రపరచడాన్ని ఈ సంస్థ వ్యతిరేకించింది. దీనిని రద్దు చేసేందుకు ఉద్యమాన్ని నడిపింది. ఈ క్రమంలో ఏళ్ల తరబడి సమాజంలో నాటుకుపోయిన ఈ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకువచ్చింది. మాన్యువల్ స్కావెంజర్ ఎలాంటి రక్షణ తొడుగులు లేకుండా వ్యర్థాలను తమ చేతులతోనే తొలగిస్తారు. ఈ విధానాన్ని పాథక్ తీవ్రంగా ఖండించారు. ఇది కించపరిచే చర్య అని ఖండించారు. సఫాయి కర్మచారి జీవితాల్లో ఆయన తీసుకువచ్చిన మార్పుకు, పర్యావరణ పరిశుభ్రత, సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకం వంటి విషయాల్లో ఆయన చేసిన కృషిగానూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. 1991లో కేంద్ర ప్రభుత్వం మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషన్‌తో సత్కరించింది. ఆయన భారత్ రైల్వేకు చెందిన స్వచ్ఛ రైల్ మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున భాగల్‌పుర నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. అలాగే పలు పుస్తకాలను రచించారు. బిందేశ్వర్ పాఠక్ మృతిపై ప్రధాని మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు. సమాజం, అణగారిన వర్గాల పురోగతి కోసం అహర్నిశలు కృషి చేశారు. ఆయన స్వచ్ఛభారత్ మిషన్‌కు అనిర్వచనీయమైన సహకారం అందించారు అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.





# పాఠశాల కింద 2 వేలకు పైగా బాంబులు!

## కంబోడియాలో కలకలం రేపిన ఘటన

**ఫానోమ్‌పెంచ్, ఆగస్టు 15:** ఓ పాఠశాల కింద వేల కొద్ది బాంబులు లభ్యం కావడం కలకలం రేపింది. ఆయుధాలు, మందుపాతరలు, రాకెట్ లాంచర్లు కలిపి సుమారు ఇవి 2 వేలకు పైగా లభ్యమయ్యాయి. కొత్త భవనం నిర్మించేందుకు తవ్విన సమయంలో ఇవి బయటపడటం భయాందోళనలకు గురి చేసింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు అక్కడ మరిన్ని తవ్వకాలు చేపట్టరు. పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో కొత్త భవనం నిర్మించేందుకు గోతులు తవ్వగా ఆయుధాలు బయటపడుతుండటం కనిపించింది. దీంతో ఆ ప్రదేశంలో కంబోడియన్ మైన్ యాక్షన్ సెంటర్ తవ్వకాలు జరిపింది. పాఠశాల కింద 2116 పేలని బాంబులు లభించాయి. వాటిలో ఎం70 గ్రెనేడ్లు, ఫ్యూజ్ఎం48 బాంబులు, బి40 రాకెట్ లాంచర్లు లభ్యమయ్యాయి. అక్కడ మరిన్ని ఆయుధాలు ఉండవచ్చని సిఎంఎసి భావిస్తోంది. ఈ క్రమంలో కొన్నిరోజులపాటు పాఠశాలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అంతర్యుద్ధం సమయంలో ఈ పాఠశాల ఉన్న ప్రాంతాన్ని ఆయుధ కేంద్రంగా ఉపయోగించిన విషయం తనకు తెలుసని, సిఎంఎసి డైరెక్టర్ జనరల్ హేంగ్ రతానా వెల్లడించారు. కానీ ఈ స్థాయిలో బాంబులను భూమిలో దాచిపెట్టడం నమ్మలేకపోతున్నానని అన్నారు. ఒకవేళ వాటిని ఏదైనా బలంగా తాకితే అవి పేలిపోయే అకాశం ఉందని ముందస్తుగా గుర్తించడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు. ఆయుధాలన్నింటిని అక్కడి నుంచి తరలించామన్నారు. మరోవైపు 2025 నాటికి ఇటువంటి ల్యాండ్ మైన్స్, పేలని బాంబులను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కంబోడియా 1970ల్లో భయంకరమైన అంతుర్యుద్ధాన్ని ఎదుర్కొంది. ఘర్షణల తదనంతరం పరిణామాల్లో ఆకలి, అనారోగ్యం కారణంగా 17 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాలపాటు సాగిన ఘర్షణల సమయంలో భారీ స్థాయిలో మందు పాతరలు, ఇతర పేలుడు పదార్థాలను వినియోగించారు. 1970ల నుంచి ఈ దేశంలో 40,60 లక్షల వరకు మందుపాతరలను అమర్చి ఉంటారని అంచనా. అందులో దాదాపు 30 లక్షల మందుపాతరల జాడను ఇంకా గుర్తించాల్సి ఉంది. వీటి బారిన పడి దేశవ్యాప్తంగా 64 వేల మంది బలయ్యారు. దాదాపు 40 వేల మంది కాళ్లు, చేతులు పోగొట్టుకున్నారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఇటువంటి ఆయుధాలను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# అందరూ భారతమాత బిడ్డలే

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఆగస్టు 15:** శతాబ్దాల దాస్య సంకెళ్లను తెంచుకుని భారతదేశానికి ఆగస్టు 15న విముక్తి లభించిందని, నిజమైన స్వాతంత్ర్య అంటే ఏంటో ప్రస్తుతం మనందరికీ కనిపిస్తోందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విధాన్ భవన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలను సిఎం యోగి సత్కరించారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్‌లో ఇది కీలక ఘట్టమని, అభివృద్ధి చెందిన భారతదేశం యుపి మీదుగా పయనిస్తుందంటూ సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, యుపిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు కళలను ప్రదర్శించారని వివరించారు. పంచప్రాణ సంకల్పంతో భారతమాత పుత్రులు ప్రాణత్యాగం చేశారని, ఆ వీర కుటుంబాలను సన్మానించామన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించే ఈ కార్యక్రమాన్ని యుపిలోనూ నిర్వహిస్తున్నామని యోగి వివరించారు. దేశంలో 75 జిల్లాలు, 58 వేల గ్రామ పంచాయతీలు, 762 మున్సిపల్ బాడీలలో ఇది జరుగుతుందని తెలిపారు. మనమందరం ప్రస్తుతం నవ భారతాన్ని చూస్తున్నామని, మన విలువలు ఎల్లప్పుడూ వీర పుత్రులతో అనుసంధానం చేస్తున్నాయని, భూమిని మనం ఎప్పుడూ భూమిగా గౌరవించలేదని, ఒక తల్లిగా ప్రతి భారతీయుడు గౌరవిస్తారని సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. భూమాతను తల్లిగా గౌరవించడం, ఆకాంక్షను నెరవేర్చాలన్న కోరికను వేల సంవత్సరాల వారసత్వాన్ని అనుసరిస్తున్నందుకు గర్విస్తున్నామన్నారు. శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నందున, పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా యుపిని తీర్చిదిద్దామని ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరిగిన జిఐఎస్‌లో రూ.36 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపానలు వచ్చాయని సిఎం యోగి వివరించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సిఎం చెప్పారు. యువత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. యుపి పోలీస్‌లోని వీర జవాన్లకు ముఖ్యమంత్రి ఎక్స్‌లెన్స్ సర్వీస్ మెడల్‌ను సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. మధుర సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శైలేష్ పాండే, ఎస్‌టిఎఫ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విశాల్ విక్రమ్ సింగ్, ఇన్స్‌పెక్టర్ ఇన్ఫర్మేషన్ హెడ్‌క్వార్టర్స్ లక్నో విశాల్ సంగ్రి, ఎస్‌టిఎఫ్ లక్నోకు చెందిన మనోజ్ కుమార్, కమిషనరేట్ గౌతమ్ బుద్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ శైలేష్ కుంతల్ ప్రకటించారు. వీర కుమారులను సిఎం సత్కరించారు.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భారత సైన్యానికి చెందిన మేజర్ అశోక్ కుమార్ సింగ్, కల్నల్ భరత్ సింగ్‌కు శౌర్య చక్ర అవార్డు, హవల్దార్ కున్వర్ సింగ్ మరణానంతరం వీర చక్ర కుమారుడు మేజర్ అరుణ్ కుమార్ పాండే శౌర్య చక్ర పురస్కారంలను సత్కరించారు. దీనితో పాటు నాయక్ రాజాసింగ్ భార్య, కోడలు మరణానంతరం వీర చక్ర పురస్కారం గౌరవాన్ని అందుకున్నారరు. లెఫ్టినెంట్ కల్నల్ అమిత్ మొహింద్రా శౌర్య చక్ర తండ్రి ఈ గౌరవాన్ని అందుకున్నారు. కల్నల్ మొనీంద్ర రాయ్ భార్య మరణానంతర శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. లెఫ్టినెంట్ హరి సింగ్ బిష్త్ తల్లి మరణానంతరం శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. బ్రిగేడియర్ సయ్యద్ అలీ ఉస్మాన్ తల్లి శౌర్యచక్ర పురస్కారం ఈ గౌరవాన్ని అందుకున్నారు. అమరవీరుడు ఉటాలి మేనల్లుడు కూడా సిఎం యోగి నుంచి సన్మానం పొందారు.

# హిమాచల్‌లో వరదలకు 54 మంది మృతి

**సిమ్లా, ఆగస్టు 15:** హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నామమాత్రంగానే నిర్వహించారు. మనాలిలో నిర్వహించే ఈ వేడుకల్ను ఈసారి సిమ్లాకు బదలాయించారు. భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నందున ఈ సాంప్రదాయాన్ని క్లుప్తంగా మాత్రమే నిర్వహించారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో సంభవించిన వరదలకు ఇప్పటివరకూ 54 మందిచనిపోయినట్లు తేలింది. హిమాచల్‌తోపాటు, ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు నదులన్నీ ప్రమాదకర స్థాయిని పొంగిప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతుండటంతో శిధిలాలకింద అనేకమంది చిక్కుకుని చనిపోతున్నారు. మొత్తం 54 మృతుల్లో 51 మంది వర్షం



సంబంధిత సంఘటనల్లోఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే చనిపోయారు. సిమ్లాలో రెండుచోట్ల పడిన కొండచరియల కారణంగా 14 మృతదేహాలను శిధిలాలనుంచి వెలికితీసారు. మరికొంతమంది ఈ శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని చెపుతున్నారు. సమ్మర్‌హిల్‌ప్రాంతంలో శివాలయం వరదల్లో చిక్కుకుని కూలిపోవడంతో శిథిలాలకింద చిక్కుకుని భక్తులు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. సావన్‌మాసం సందర్భంగా హిమాచల్‌లోని శివాలయంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలునిర్వహిస్తుంటారు. శ్రావణ మాసం సందర్భంగాజరిగే ప్రార్థనలు వారిపాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలోని మండిజిల్లాలోనే 19 మంది భారీ వర్షాలకు చనిపోయినట్లు ప్యూడి కమిషనర్ అరిందమ్ చౌదరి తెలిపారు. సోలన్‌జిల్లాలో 11 మంది చనిపోయారు. ఒకే కుటుంబంలో ఏడుగురుచనిపోయినట్లు తేలింది. మొత్తం 12 జిల్లాలున్న రాష్ట్రంలో తొమ్మిదిజిల్లాలు భారీ వర్షాలు వరదలకు లోనయ్యాయి. కులు, కిన్నౌర్, లాహౌల్; స్పితి జిల్లాల్లో కూడా యెల్లో హెచ్చరికలు జారీచేసారు. సిమ్లాలో భారీ వర్షాలకారణంగానే విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. యునెస్కో వారసత్వ చిహ్నంగా నిలిచిన సిమ్లా కల్కా రైల్వేలైన్ సమ్మర్‌హిల్స్‌ఆంతంలో దెబ్బతిన్నది. 50 మీటర్ల వంతెన కూడా కొంతభాగం కొట్టుకునిపోయింది. ట్రాక్ గాలిలో వేలాడుతూ కనిపించింది. ఈనెల 18వ తేదీ వరకూ వర్షాలు భారీస్థాయిలో కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతజూన్ 24వ తేదీ నుంచవ ఇచ్చిన వర్షాలకుగాను 7171 కోట్లనష్టం చవిచూసిందని ముఖ్యమంత్రిప్రకటించారు.



# ఆ నిశ్శబ్ద శక్తే నడిపించింది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాతంత్ర్య దినోత్సవం వేళ నెట్టింట్లో పోస్టు పెట్టారు. భరతమాత ప్రతిఒక్కరి స్వరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్ర అనుభవాలను పంచుకున్నారు. ప్రజల ఆదరణతో అందిన నిశ్శబ్ద శక్తి తనకెంతో సహకరించిందన్నారు. 'బలం, బలహీనతతో సంబంధం లేకుండా భారత మాత..ప్రతి భారతీయకుడి గళం. ఆ గళంలో ఆనందం, భయం, బాధ అంతర్గతంగా దాగి ఉంటుంది. ఈ భరత మాత గళం వినేప్పుడు నా సొంత గళం, నా సొంత ఆకాంక్షలను నిశ్శబంగా ఉంచాను. వినయంగా, నిశ్శబ్దంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ గళం వినిపిస్తుంది' అని అన్నారు. 'జోడో యాత్ర ప్రారంభంలో నా పాత గాయం తిరగబెట్టింది. మోకలి నొప్పి ప్రారంభమైంది. కానీ నాతో కలిసి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. వారు అందించిన ఆదరణతో ఆ నొప్పి మటుమాయం అయింది. ప్రతి సారి ఆ యాత్రను ఆపేద్దామనుకున్నప్పుడల్లా, ఎవరో ఒకరు వచ్చి నాలో కొత్త శక్తిని నింపేవారు. అలా నిశ్శబ్ద శక్తి నాకు సహకరించింది. చిమ్మచీకట్లు అలుముకున్న అడవిలో కాంతిని నింపే మిణుగురులవలే నాకు దోహదం చేసింది. ఈ క్రమంలో ఒకరోజు అంతులేని నిశ్శబ్దాన్ని అనుభవించాను. నా చేయి పట్టుకొని నడుస్తున్న వ్యక్తి మాట తప్ప నాకు మరో శబ్దం వినిపించలేదు' అని యాత్ర అనుభవాలను గుర్తు చేసుకున్నారు. గత యేడాది సెప్టెంబర్‌లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర జరిగింది. అయితే ఈ యాత్ర ముగియలేదని, మళ్లీ మొదలవుతుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. ఈ సారి గుజరాత్ నుంచి మేఘాలయ వరకు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా, ఇటీవల పార్లమెంట్‌లో భరతమాత పదాన్ని వాడుతూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీసిన విషయం విదితమే. ఈ విమర్శలను తిప్పికొట్టేలా ఈ రోజున రాహుల్ సుదీర్ఘ సందేశాన్ని ఇచ్చారు.

# ట్రంప్‌పై అత్యంత తీవ్రమైన రికో ఉల్లంఘన అభియోగాలు నమోదు

**వాషింగ్టన్, ఆగస్టు 15:** 2020 ఎన్నికల సందర్భంగా జార్జియాలో ఫలితాలను తారుమారు చేయడానికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. 2024లో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వ రేసులో ముందున్న ట్రంప్ పై ఈ అభియోగాలు నమోదు కావడం గమనార్హం. ఫుల్టన్ కౌంటీ గ్రాండ్ జ్యూరీ జారీ చేసిన 41 ఛార్జి డాక్యుమెంట్‌లో ట్రంప్ సహా 18 మందిపై వీటిని మోపారు. వీరిలో ట్రంప్ మాజీ లాయర్ రూడీ గులియానీ, మాజీ శ్వేతసౌధం చీఫ్ మార్క్ మెడోస్, వైట్‌హౌస్ టాయర్ జాన్ ఈస్ట్‌మన్, మాజీ జస్టిస్ డిపార్ట్‌మెంట్ జెఫ్రీ క్లార్క్ తదితరులు ఉన్నారు. దీంతో ఈ యేడాది నాలుగోసారి ట్రంప్ క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొన్నట్లు అయింది. ఎన్నికల్లో జోక్యంపై ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ వాస్తవానికి 2021 ఫిబ్రవరిలో దీనిపై దర్యాప్తు ప్రారంభించారు. ట్రంప్‌కు అనుకూలంగా ఎన్నికల ఫలితాలను మార్చాలనే ఉద్దేశంతోనే సహ కుట్రదారులు దీనిలో భాగస్వాములయ్యారన్నారు. వ్యవస్థీకృత నేరగాళ్లతో వీరిని అభియోగపత్రంతో పోల్చారు.



తప్పుడు వాంగ్మూలాలు, పత్రాలు సృష్టించడం, ఫోర్జరీ, తప్పుడు సమాచారంతో పత్రాలు పూర్తిచేయడం, సాక్షులను ప్రభావితం చేయడం, దొంగతనం, చట్టఉల్లంఘన వంటి నేరాలను వీరిపై మోపారు. ఈ మొత్తం ఆరోపణల్లో ది రాకెటీర్ ఇన్‌ఫ్లూయెన్స్ అండ్ కరప్ట్ ఆర్గనైజేషన్స్ యాక్ట్ ఉల్లంఘన అభియోగాలు అత్యంత తీవ్రమైనవి. ట్రంప్ బృందంపై ఈ ఆరోపణలు కూడా నమోదయ్యాయి. క్రిమినల్ సిండికేట్లను రూపుమాపేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. వేర్వేరు అంశాలను కలిపి కుట్రలను వెలికితీసే వెసులుబాటు ప్రాసిక్యూటర్‌లకు లభిస్తుంది. మరోవైపు ట్రంప్ బృందం ఈ ఆరోపణలపై స్పందించింది. ప్రాసిక్యూటర్‌ను ఆవేశపూరిత పక్షపాతిగా అభివర్ణించింది.

# బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు భారతీయ పౌరసత్వం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** పౌరసత్వం విషయంలో తరచూ విమర్శలు ఎదుర్కొనే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు ఎట్టకేలకు భారతీయ పౌరసత్వం లభించింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. 'నా హృదయం..పౌరసత్వం..రెండూ హిందుస్థానీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' అని ఆయన పేర్కొన్నారు. తనకు కెనడా పౌరసత్వం ఉందన్న విషయాన్ని అక్షయ్ గతంలో వెల్లడించిన విషయం విదితమే. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీని అక్షయ్ ఇంటర్వ్యూ చేసిన సమయంలో పౌరసత్వం విషయంలో అక్షయ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అప్పట్లో కోరారు. అయితే ఓటు హక్కు లేని వ్యక్తి భారత పౌరులకు ఓటింగ్ కోసం పిలుపునివ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఆయన అప్పట్లోనే వివరణ ఇచ్చారు. భారత్ పౌరసత్వాన్ని తిరిగి పొందాలని అనుకుంటున్నానని, పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పలుమార్లు చెప్పారు. ఈ క్రమంలోనే ఆయనకు భారత పౌరసత్వం లభించింది. తాను కెనడా పౌరసత్వం తీసుకోవడానికి గల కారణాన్ని అక్షయ్ కుమార్ గతంలో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. '1990ల్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నా, వరుసగా 15 సినిమాలు పరాజయం పాలయ్యాయి. కెనడాలో ఉన్న స్నేహితుడి సలహా మేరకు అక్కడికి వెళ్లి పనిచేయాలని నిర్ణయించు కున్నా. అందుకోసమే పాస్‌పోర్ట్‌కు అప్లయ్ చేశా. కెనడా పాస్‌పోర్ట్‌వచ్చింది. అప్పటికే నటించిన రెండు సినిమాలు భారత్‌లో ఘన విజయం సాధించడంతో అక్కడికి వెళ్లాల్సిన అవసరం రాలేదన్నారు.



# అవతరించిన పదేళ్లలోనే తెలంగాణ నూరేళ్ల అభివృద్ధి

## పోలీసులే స్టేషన్‌లో ఫిర్యాదు!

### టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు



జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేస్తున్న వెంకటయ్య, మద్దిలేటి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 15, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పోలీసులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మద్దిలేటితో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఈనెల14న హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో 'మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులను ఒక్కొక్కడిని గుడ్డలూడదీసి కొడతా' అని అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాత్రింబవళ్లు పోలీసులు ప్రజారక్షణకు కష్టపడుతుంటే ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై జిల్లా పోలీస్ అసోసియేషన్ తరపున ఖండిస్తున్నామన్నారు. ఇట్టి వ్యాఖ్యలు రాష్ట్రంలోని, దేశంలోని పని చేస్తున్న పోలీసులు,వారి కుటుంబ సభ్యుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోని వచ్చినా తామంతా చట్టానికి, న్యాయానికి లోబడి పని చేస్తామని, ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో పోలీసు వ్యవస్థను విమర్శించే ప్రక్రియను మానుకోవాలని సూచించారు. కావునా టీపీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ అధికారుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈమేరకు భూత్పూర్, జడ్చర్లలోని పోలీస్ స్టేషన్లలో కేసు నమోదు చేశారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డితో గండ్రకోట భేటీ

**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త:** 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భూపాలపల్లి జిల్లాకు ముఖ్య అతిధిగా వచ్చిన రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని, జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, ఎంపీటీసీ జాన్నారపు శ్రీను, ములుగు మండల ఉపాధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు, సర్పంచులు పాపా, తిరుపతి, రూప్ సింగ్, నాయకులు అమరేందర్, పసుల కార్తీక్, ముబీన్, పూర్ణ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



కమాండ్ కంట్రోల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి న సిటీ జాయింట్ సిపి (పరిపాలన) పరిమళ హన్నా నూతన్.

## పోలీసు విభాగాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం నాడు ఘంగా జరిగాయి. డిజిపి కార్యాయం మొదలు కొని జంట నగరాలు, శివార్లలోని అన్ని పోలీసు విభాగాల్లో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్‌డికాపూల్‌లోని డిజిపి కార్యాలయంలో రైల్వే అదనపు డిజి శివధ ర్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ 1 ఐజి షా నవాజ్ ఖాసీం సహా డిజిపి కార్యాలయ అధికారులు పలువురు పాల్గొన్నారు. కాగా బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన మరో కార్యక్రమంలో నగర పోలీసు విభాగం తరపున జాయింట్ సిపి (పరిపాలన) మరిమళ హన్నా నూతన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమాండ్ కంట్రోల్‌లోని అధికారులు పలువురు పాల్గొన్నారు. సైబరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ స్టీఫెన్ రవీ ంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాచకొండ కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ డిఎస్ చౌహాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాగా ఎసిబి ప్రధాన కార్యాలయంతో పాటు నిఘా విభాగం ఇతర విభాగాల్లోనూ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్ష

### స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి హరీశ్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నామని..వారి స్ఫూర్తితోనే నాటి ఉద్యమ నేత, నేటీ సిఎం కెసిఆర్ నేతృత్వంలో సబ్బండ వర్గాలు ఏకమై మహోద్యమాన్ని నిర్మించి తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం నిర్వహించిన 77వ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో ఆయన జెండా ఆవిష్కరణ చేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పసి రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ 10 యేండ్లలోనే నూరేళ్ల అభివృద్ధిని సాధించిందన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే దిక్సూచిగా మారయన్నారు. తెలంగాణ ఉద్యమానికి ట్యాగ్‌లైన్‌గా చెప్పుకున్న నీళ్లు, నిధులు, నియామకాలను సాకారం చేసుకున్నామన్నారు. దశాబ్ధి కాలంలోనే శతాబ్దపు కీర్తి ప్రతిష్టలను సాధించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ సగర్వంగా నిలుస్తుందన్నారు. సిఎం కెసిఆర్ రైతుల రుణమాఫీలో ముందడుగు వేసి 99 వేల 999 మాఫీ చేసిందన్నారు.

### సంగారెడ్డిలో గౌరవవందనం స్వీకరించిన హోంమంత్రి మహమూద్‌అలీ



పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ

**సంగారెడ్డి బ్యూరో ప్రభాతవారత్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో హోమ్ మంత్రి మహమూద్‌అలీ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు గౌర వంద˘నాన్ని స్వీకరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. వివిద పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. హోంమంత్రి మహమూద్‌అలీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, అధికారులకు, అనాధికారులకు, ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిదశాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతినివేదికను క్లుప్తంగా వివరించారు. స్వాతంత్ర్య సమయోధుల కుటుంబాలను మంత్రి సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహుకరించారు.

### అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి తలసాని



స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**మెదక్ రూరల్, ప్రభాతవార్త:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను చేరవేయడమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతు న్నాయని పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను అందజేసే దిశగా కుల వృత్తుల వారికి, చేతి పనుల వారికి వివిధ రకాల రుణాలను అందజేస్తున్నారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను అందజేస్తున్నారన్నారు.

### ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి



తెలంగాణ తల్లి కెసిఆర్ చేతిలో బందీ అయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కెసిఆర్ డైనింగ్ టేబుల్‌పై నిర్ణయిస్తున్నారన్నారు. దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును కెసిఆర్ కుటుంబం వాటాలు వేసుకోంటుందన్నారు. ప్రతిపనిలోనూ 30శాతం కమిషన్‌కే కుటుంబం తీసుకుంటుందని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిపక్షాలపై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తుందన్నారు. కెసిఆర్ అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలంటే బిజెపితో ప్రజలు చేతులు కలపాలన్నారు.

### జిహెచ్‌ఎంసి కార్యాలయంలో ..



**హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పాలక సంస్థ (జిహెచ్ ఎంసి) ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రోనాల్డ్‌రోస్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డిలు పాల్గొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని యుబిడికి చెందిన బెస్ట్ నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్‌లో ఉత్తమ సేవలు అందించిన యుబిడి అధికారులకు బెస్ట్ నర్సరీ కింద ఖైరతాబాద్ జోన్ మెహదిపట్నం సర్కిల్‌కు చెందిన భీమా లక్ష్మిదేవి కున్వర్, బెస్ట్ అవెన్యూ ప్లాంటేషన్ కింద చార్మినార్ జోన్ రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన ప్రసన్నకుమార్, ఖైరతాబాద్ జోన్ జుబ్లిహిల్స్ సర్కిల్‌కు చెందిన బాలయ్య, శేరిలింగంపల్లి జోన్‌కు చెందిన మహ్మద్ యూసుఫ్ పాషాలకు మేయర్ ప్రశంసా పత్రాలనుఅందించారు. మేయర్ మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందన్నారు.

### జలమండలిలో..

జలమండలి కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఎండి దానకిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ నగర భవిష్యత్తు అవసరాల కోసం అదనంగా మరో 10 టిఎంసిల నీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

### అభివృద్ధిలో హెచ్‌ఎండిఏ కీరోల్: సెక్రటరీ చంద్రయ్య

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలలో, మౌలిక సదుపాయాల కల్పనలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీది కీలక పాత్ర అని సెక్రటరీ చంద్రయ్య అన్నారు. మంగళవారం అమీర్‌పేటలోని హెచ్‌ఎండిఏ ప్రధాన కార్యాలయంలో అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

### హెచ్‌జిసిఎల్‌లో..

నానక్‌రాంగూడాలో హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఆవరణలో మేనేజింగ్ డైరక్టర్ బిఎల్ఎన్‌రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిజిఎంలు మాజీద్ షరీఫ్, రవీందర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### అరణ్యభవన్‌లో..

తెలంగాణాకు హరితహారం ద్వారా అటవీశాఖకు దేశ వ్యాప్తంగా గుర్తింపు దక్కిందని పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. మంగళవారం అరణ్యభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డోబ్రియాల్ మాట్లాడుతూ దేశంలోనే యువ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ దక్కుతున్న ఘనత, గుర్తింపుల్లో అటవీశాఖ కూడా ఉండటం గొప్ప విషయం అన్నారు. దేశంలో పాటు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలన్నారు.

### ఆర్టీసిలో..

ఆర్టీసీలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లో మంగళవారం సంస్థ ఛైర్మన్ బి గోవర్థన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ సంస్థ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా ఉద్యోగులకు పెండింగ్ డిఎలను చెల్లించామన్నారు. సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. ప్రయాణీకులకు అనుగుణంగా అధునాత సౌకర్యాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రయాణీకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, వెహికల్ లోకేషన్, ట్రాకింగ్ సిస్థమ, ఫైర్ డిటెన్షన్ తదితర సౌకర్యాలను కల్పించినట్లు వివరించారు.

### సింగరేణిలో..

సింగరేణి కాలరీస్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంస్థ సిఎండి శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. తదుపరి మాట్లాడుతూ అత్యద్భుత ప్రగతితో సంస్థ పురోగతిస్తోందన్నారు. వచ్చే 5 ఏళ్లలో 12 కొత్త గనులు, 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో 50 వేల కోట్ల రూపాయల టర్నోవర్ సాధించే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. 2014లో 419 కోట్ల రూపాయల లాభం ఉండగా, ఇప్పుడు 2,222 కోట్ల రూపాయలకు చేరుకుందని వివరించారు. ఈ ఏడాది 700 కోట్ల రూపాయల మేర కార్మికులకు బోనస్‌ను త్వరలో చెల్లించబోతున్నట్లు వెల్లడించారు.

### విద్యుత్‌లో దేశంలోనే తెలంగాణది అగ్రస్థానం : ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

విద్యుత్‌లో సమర్థవంతమైన, పారదర్శక విధానాలతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు అన్నారు. విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు 40 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో జాతీయ జెండాను



ఎగరవేసిన తదుపరి మాట్లాడుతూ సమీప భవిష్యత్‌లో డిమాండ్ అవసరాలను తీర్చడానికి 17000 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రిడ్ క్రమ శిక్షణను నిర్వహించడంలో మూడు ఎస్ఎల్‌డిసిలలో ఒకటిగా ఎంపిక చేయబడిందని చెప్పారు. తమ సంస్థ పరిధిలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను 14,263 కోట్ల రూపాయలతో పటిష్టం చేసినట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి జి రఘుమారెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తదుపరి మాట్లాడుతూ 2014 నాటికి 5661 మెగావాట్లు ఉన్న గరిష్ట విద్యుత్ డిమాండ్ ఇప్పుడు 15497 మెగావాట్లకు చేరిందన్నారు.

### టిజెఎస్ కార్యాలయంలో..

తెలంగాణ జనసమితి కార్యాలయంలో తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

### వైఎస్సార్‌టిపి కార్యాలయంలో ..

వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ షర్మిల మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయడం లేదన్నారు. ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదన్నారు. నియంత పాలన పోవాలన్నారు. కెసిఆర్ నియంత పాలన పోతేనే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం అన్నారు.

# అవినీతి, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలి

## సినీహీరో నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న పలుజాడ్యాలైన అవినీతి, యువతలో పెరుగుతన్న అలసత్వం, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలని సినీహీంో బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈమేరకు 77వ స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని మంగళవారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశసాంస్కతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారని వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేఛ్ఛావాయువులు లభించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుంచి నేడు చంద్రునిపై స్వయంగా కాలూనే స్థాయికి భారతదేశం ఎదిగిందన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని వారిలో ఒకరైన తనతండ్రి నందమూరి తారకరామారావు స్థాపించిన ఈసంస్థ 23ఏళ్లుగా ఎందరో పేద కాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఈపంథా కొనసాగడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. అనంతరం క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలిసి మూడురంగులల్లో ఉన్న బెలున్లను గాలిలో ఎగురవేశారు. తర్వాత కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు, పేషెంట్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సిఈఓ డా.ఆర్.వి ప్రభాకర్, డా.టిఎస్ రావు ,మెడికల్ డైరెక్టర్ డాకల్పానా రఘునాథ్‌లతోపాటు వైద్యులు,వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న బాలకృష్ణ

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మువ్వన్నెల జెండా వాడ వాడలా రెప రెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం అవరణలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించి రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ పేరుగడించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం కింద ఎకరానికి పదివేల రూపాయల చొప్పున వానకాలం, యాసంగి పంటలకు వికారాబాద్ జిల్లాలో రూ.8.82 కోట్లు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. దళిత బంధు ద్వారా జిల్లాలో 358 మంది లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల ఆర్థిక ఆర్థిక సహాయం చొప్పున అందించదాంతో పాటు అ ఒకోని సంఘటనలు జరిగినప్పుడు అండగా నిలిచేందుకు రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పలు శాఖలు అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ముఖ్యతిథి సభికులకు తన ఉపన్యాసము ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# సచివాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** భారత స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సునీల్‌శర్మ, ముఖ్యకార్యదర్శులు జితేందర్, రిజ్వీ, బుర్రవెంకటేశం, కార్యదర్శులు శేషాద్రి, రాహుల్‌బొజ్జా, టికె శ్రీదేవి, వాకాటి కరుణ, రఘునందన్‌రావు, బుద్దా ప్రకాష్, అనిల్‌కుమార్, భారతి హోలికేరి, సుందర్శన్‌రెడ్డిలు హాజరు అయ్యారు.

### సమాచార శాఖ కార్యాలయంలో స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

మాసాబ్‌ట్యాంక్‌లోని సమాచార, పౌరసరంబంధాల శాఖ కార్యాలయంలో స్పెషల్ కమిషనర్ కె.అశోక్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి సమాచారశాఖ డైరక్టర్ రాజమౌళి, అడిషనర్ డైరక్టన్ నాగయ్య కాంబ్లే, జెడిలు జగన్, వెంకటేశ్వర్‌రావు, డి.శ్రీనివాస్, సిఐఈ రాధాకిషన్, ఈడి కిషోర్‌బాబు, డిడిలు మధుసూధన్, హష్మీ, రాజారెడ్డిలు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో..

ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతకాన్ని మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్‌తో పాటు ఇతర విభాగాల ఇంజనీర్ల పాత్ర మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో ఈఎన్‌సి సంజీవరావు, ఇంజనీర్లు విజయప్రకాష్, లలిత, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంజయ్య విగ్రహం ముందున్న స్థలాన్ని యథావిధిగా ఉంచాలి

## లుంబినిపార్క్ విస్తీర్ణం కుంచించుకుపోతోంది

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి టి. అంజయ్య విగ్రహం ముందు వున్న స్థలం యథావిధిగా ఉంచాలని వారం రోజుల్లో ఆ స్థలం పునరుద్ధరణ చేయకపోతే ఉద్యమిస్తామని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ లుంబిని పార్క్‌లో ఉన్న టి . అంజయ్య విగ్రహం ముందు ఉన్న స్థలాన్ని సెల్ఫీ పార్క్,పార్కింగ్ పార్క్ ప్రదేశాలుగా మార్పుచేయడం సరికాదని ఆయన ఆవేదన చెందారు. టి. అంజయ్య పేరును కూడా తొలగించి లుంబిని పార్కుగా చేశారని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మేము జైళ్లలో ఉన్నాము. లుంబిని పార్కు 13 ఎకరాలు వుంటే దానిని ఐదు ఎకరాలకు కుదించారని ఆయన ఆవేద చెందారు. తరతరాలుగా చెప్పుకొనే విధంగా ఉండాలని సెక్రటేంరియట్ నిర్మాణంకు ప్రాధాన్యత ఇచ్చారని ఆయన దుయ్యబట్టారు. అదే తరహాలో ఇపుడు లుంబిని పార్క్ వద్ద మార్పులు చేశారని అన్నారు. చంద్రబాబు హయాంలో హుస్సేన్ సాగర్ ప్రాంతంలో హోటల్ నిర్మాణానికి కొంత హెచ్‌ఎండిఏ కి ఇచ్చారు. విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హుడాచైర్మన్‌గా నేను లుంబిని పార్కును అభివృద్ధి చేశాను. సి నారాయణరెడ్డి సూచనతో లుంబిని పార్కు పేరు పెట్టాము .కోతుల వల్ల పంటల నష్టాన్ని నివారణ చేయాలి.



# తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలు

## జెండా ఎగురవేసిన ఎంపి కె.కేశవరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** తెలంగాణ భవన్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ,ఎంపీ కె.కేశవరావు జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు తెలంగాణ తల్లికి,ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వప్రయోజకులతో పార్టీ ఐక్యతకు భంగం

## సోనియాగాంధీకి సుదీర్ఘ లేఖ రాసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్న నాయకుల వల్ల పార్టీ ఐక్యతకు భంగం వాటిల్లుతుందని టిపిసిసి ప్రధానకార్యదర్శి డాక్టర్ అద్దంకి దయాకర్ ఆవేదన చెందారు. ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సిపిపి చైర్‌పర్సన్ సోనియాగాంధీకి లేఖను రాశారు. గెలిచాక స్వార్థంకోసం పార్టీలు మారే వారిపై వెన్నుపోటు పొడిచేవారిపై కఠినంగా వుండాలని ఆయన సూచించారు. రాజకీయాలంటే సంపాదించుకోవడమేనన్న భావన ఉండే నేతలకు అవకాశం ఇవ్వకూడదని ఆయన కోరారు. వరంగల్ డిక్లరేషన్ లో ప్రతిపాదించినట్లు రెండులక్షల రూపాయల రుణం రైతుకు మాఫీ చేయాలి. ఉద్యోగకల్పన చేయాలి. రాజ్యాంగబద్ధ రాజకీయలపై ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. మొత్తం 9 అంశాలపై ఆయన సుదీర్ఘ లేఖను రాశారు.

# 6 జిల్లాల్లో టెట్ పరీక్షా కేంద్రాల బ్లాక్

## నేటితో ముగియనున్న దరఖాస్తుల ప్రక్రియ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)కి దరఖాస్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నాయి. దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా 6 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేశారు. హైదరాబాద్‌తోపాటు భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను బ్లాక్ చేశారు. ఇప్పటి వరకు 2,23,811 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 68,062 రాగా.. పేపర్-2కి 12,815 వచ్చాయి. రెండు పేపర్లకు 1,42,934 దరఖాస్తులు వచ్చాయి. టెట్‌కి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ నేటి(బుధవారం)తో ముగియనుంది. ఆగస్టు 1న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 2 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. టెట్ పరీక్షను సెప్టెంబరన 15న నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15న పేపర్-1 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇక పేపర్-2ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్టు నోటిఫికేషన్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే.

# సుప్రీంకోర్టు విస్తరణకు కొత్తప్రాజెక్టు



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** సుప్రీంకోర్టుకార్యకలాపాలను మరింతగా విస్తరించదలిచినట్లు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టును మరో 27 అదనపు కోర్టులతోను, మరో 51 జడ్జి ఛాంబర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 17 కోర్టు రూమ్‌లు, రెండు రిజిస్ట్రార్‌కోర్టులు ఉన్నాయి. న్యాయమూర్తుల సంఖ్య 32గా ఉంది. ఈ సంఖ్యను ఛాంబర్లను మరింతగా విస్తరించాలనినిర్ణయించినట్లు ఆయన తెలిపారు.
77వ స్వాతంత్ర్యదినోత్సవం దినోత్స వం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టు మౌలిక వనరులను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయిం చామని, మరింత చేరువచేసేలక్ష్యంతోను మరింతగా సమ్మిళిత న్యాయవ్యవస్థలను అమలుచేసేందుకు కార్యాచరణ తెస్తున్నట్లు తెలిపారు. న్యాయపరమయిన మౌలిక వనరులను ఆధునీకరించేందుకు కొత్త ప్రాజెక్టు అమలుకు వస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం కొత్తభవనాలను నిర్మించి 27 అదనపు కోర్టులు, 51 జడ్జి ఛాంబర్లు, నాలుగు రిజిస్ట్రారు కోర్టు గదులు, 16 రిజిస్ట్రార్‌ఛాంబర్లు

## 27 అదనపు కోర్టులు, 51 జడ్జిఛాంబర్లు

## అత్యాధునిక వసతులతో ఏర్పాట్లు

ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా న్యాయవాదులు, ఇతర విభాగాలకు ఆధునిక వసతులు ఏర్పాటుచేస్తామన్నారు. ఈ విస్తరణ రెండుదశల్లో ఉంటుందని చెప్పారు. అయితే ఈ ప్రాజెక్టుల కాలవ్యవధిని మాత్రం నిర్దేశించలేదు.
రాజ్యాంగం పరిధికి కట్టుబడి సుస్థిర న్యాయవ్యవస్థను నడిపించాల్సి ఉంటుందని అన్నారు. రాజ్యాంగ విలువలను ప్రోత్సహిస్తూ కోర్టు సంస్థాగత సుపరిపాలన వల్ల ప్రతి ఒక్కరికీ న్యాయం చేరువ కాగలదని అన్నారు.
రెండుదశల్లో చేపట్టే కొత్తప్రాజెక్టులో ముందు కోర్టు మ్యూజియం, ప్రధాన భవనాన్ని కూల్చివేసి ఆప్రాంతంలో 15 కోర్టురూమ్‌లు, జడ్జిఛాంబర్లు, బార్ అసోసియేషన్, లైబ్రరీ, ఎస్‌సిబిఎ, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్‌రికార్డ్ అసోసియేషన్ ఆఫీసులు క్యాంటీన్, మహిళా న్యాయవాదులు ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.
రెండోదశలో ప్రస్తుతం ఉన్న కోర్టు కాంప్లెక్స్‌ను కూల్చివేసి కొత్తభవనం నిర్మిస్తామన్నారు. 12 కోర్టురూములు, జడ్జి ఛాంబర్లు, రిజిస్ట్రార్ కోర్టులు, ఎస్‌సిబిఎ లాంజ్, ఎస్‌సిఎఓఆర్ఎ లాంచ్‌లునిర్మిస్తారు. అలాగే మూడోదశ ఈకోర్టులప్రాజెక్టు మరింత వేగంగా పూర్తి అవుతుందన్నారు. దేశంలోని అన్ని కోర్టులను ఇంటర్‌లింకింగ్‌చేస్తామన్నారు. కాగిత రహిత కోర్టుగా మార్చేందుకు అన్ని రికార్డులను డిజిటైజేషన్ చేస్తామన్నారు. ఈసేవా కేంద్రాలను అన్ని కోర్టు కాంప్లెక్స్‌లల్లో ఏర్పాటుచేస్తామన్నారు.

## సిటీ వాహనదారులకు ముఖ్య గమనిక..

# అంబర్‌పేట టి జంక్షన్, 6 నంబర్ మధ్య రహదారి నేటి నుంచి మూసివేత

- వాహనాల దారిమళ్లింపు.. యేడాదిపాటు ఉండే అవకాశాలు

**హైదరాబాద్, ఆగస్టు 15. ప్రభాతవార్త:** హైదరాబాద్ వాహనదారులకు ముఖ్య గమనిక. నగరంలోని ముఖ్యమైన రహదారుల్లో ఒకటైన అంబర్‌పేట్ టి జంక్షన్, 6 నం బర్ మధ్య రహదారిని బుధవారం నుంచి మూసివేస్తున్నారు. ఈ మార్గంలో ఫ్లై ఓవర్ నిర్మాణం చేబడుతున్నందున రహదారిని నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు మూ సి వేస్తున్నారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. కాగా అంబర్‌పేట్ టి జంక్షన్, 6 నంబర్ మధ్య రహదారిని మూ సివేస్తుండంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లిస్తున్నారు. వాహనాల మళ్లింపు వివరాలు ఇలావున్నాయి.
1). ఉప్పల్ నుంచి 6 నంబర్ వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలను అంబర్‌పేట్ టి జంక్షన్ వద్ద జిందా తిలిస్మాత్, గోల్‌నాక న్యూ బ్రిడ్జి, నింబోలిఅడ్డ, టూరిస్టు టివై మండలి మీదుగా మళ్లిస్తారు.
2). గోల్నాక, 6 నంబర్ మార్గంలో ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాల రాకపోకలు నిషేధించారు.
3). జిందా తిలిస్మాత్, 6 నంబర్ మార్గంలో కూడా ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాల రాకపోకలు నిషేధించారు. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్లను అనుమతిస్తారు.
4). తిలక్‌నగర్ నుంచి అంబర్‌పేట్ మీదుగా ఉప్పల్ వైపు వెళ్లే వాహనాలను జిందా తిలిస్మాత్...అలీ కేఫ్, అంబర్‌పేట్ టి.జంక్షన్ వైపు మళ్లిస్తారు.
5). చాదర్‌ఘాట్ నుంచి వచ్చే భారీ వాహనాలను నింబోలిఅడ్డా నుంచి టూరిస్టు వైపు మళ్లిస్తారు.
6). ఎల్‌బి నగర్, బోడుప్పల్ నుంచి వచ్చే భారీ వాహనాలను తార్నాక వైపు మళ్లిస్తారు.
అంబర్‌పేట్ టి జంక్షన్, 6 నంబర్ మార్గంలో రహదారిని ఫ్లై ఓవర్ పనుల నేపథ్యంలో మూసివేస్తుండడంతో ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు పోలీసుల సూచనల మేరకు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని, ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు. వాహనదారులకు ఏమైనా ఇబ్బందు లు వుంటే ట్రాఫిక్ పోలీసు హెల్ప్‌లైన్ 9010203626కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు.



# తెలంగాణ పరిపాలన దేశానికి దిక్సూచి

## స్పీకర్ పోచారం

### అసెంబ్లీ, శాసనమండలిలో పంద్రాగస్టు వేడుకలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** తెలంగాణ పరిపాలన దేశానికి దిక్సూచీ అని,ధాన్యం ఉత్పత్తి, తలసరి ఆదాయం,విద్యుత్‌తో సహా అనేక రంగాలలో దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నదని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అసరా పెన్షన్లు,రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో కూడా లేవన్నారు.
భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారంనాడు అసెంబ్లీ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆయన ఎగరవేశారు. శాసనమండలి ఆవరణలో జాతీయ జెండాను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు,చీఫ్ మార్షల్ కరుణాకర్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో కాగితరహిత కోర్టులు: సిజె జస్టిస్ అలోక్ అరాధే

- హైకోర్టులో పంద్రాగస్టు వేడుకలు, పాల్గొన్న జడ్జిలు, సిబ్బంది



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** త్వరలో కాగితం రహిత కోర్టులు నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే తెలిపారు. హైకోర్టులో త్వరలో ఆన్‌లైన్ పిటిషన్లు దాఖలు చేసేలా ఈ-ఫైలింగ్ విధానం అందుబాటులోకి తీసుకురానున్నట్లు సీజే వెల్లడించారు. హైకోర్టులో సీజే జస్టిస్ అలోక్ అరాధే జాతీయ పతాకం ఎగరవేసి ప్రసంగించారు. హైకోర్టులోని అన్ని బెంచిల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా విచారణ ప్రక్రియతో పాటు,న్యాయవాదులు ఆన్‌లైన్‌లో వాదించే విధానాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు. రికార్డుల డిజటలీకరణ కొనసాగుతోందని,ఇప్పటి వరకు 8 కోట్ల డాక్యుమెంట్లను డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. న్యాయ నిర్మాణ డాక్యుమెంట్లకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతలో చేపట్టనున్న 13 జిల్లా కోర్టుల నిర్మాణానికి పరిపాలన అనుమతుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు సీజే చెప్పారు. హైకోర్టులో కేసుల పరిష్కారం శాతం పెరిగిందని, న్యాయమూర్తులు, న్యాయవాదుల సహకారంతో వేగవంతమైన విచారణ ప్రక్రియ జరుగుతుందని ప్రధాన న్యాయమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



తుర్కపల్లి సమీపంలో ఆర్టీసి బస్సును ఢీకొన్న లారీ

# తుర్కపల్లిలో రోడ్డు ప్రమాదం

## ఆర్టీసి కండక్టర్ మృతి.. డ్రైవర్‌కు తీవ్రగాయాలు

### బస్సును ఢీకొన్న బొలెరో, లారీ

**శామీర్‌పేట, ఆగస్టు 15, ప్రభాతవార్త:** తుర్కపల్లి గ్రామ సమీపంలోని అచ్చాయిపల్లి చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసి కండక్టర్ మృతి చెందగా, ఆర్టీసి బస్సు డ్రైవర్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. ఈ సంఘటన మంగళవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి సమీపంలోని అచ్చాయిపల్లి చౌరస్తా వద్ద జరిగింది. జీనోమ్‌వ్యాలీ పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట్ జిల్లా గజ్వేల్- ప్ర జ్ఞాపూర్ ఆర్టీసి డిపోకు చెందిన టిఎస్08ఓహెచ్ 2655నెంబర్‌గల ఆర్టీసి బస్సు డ్రైవర్ బ్యాగరి నవీన్‌కుమార్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీసి కండక్టర్ బాలనర్సయ్య(49) ప్రజ్ఞాపూర్ నుంచి సికిందరాబాద్ వైపునకు బస్సు వస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి సమీపంలోని అచ్చాయిపల్లి చౌరస్తా వద్ద ప్రయాణికులను దించటానికి రోడ్డు పక్కన బస్సును నిలపటం జరిగిందన్నారు. అదే సమయంలో వెనక నుంచి వస్తున్న టిఎస్36టి6973నెంబర్‌గల బొలోరో వాహనం వెనక నుంచి బస్సును ఢీకొన్నట్లు తెలిపారు. దీంతో బొలోరో వాహనదారుడితో మాట్లాడుతూ బస్సుకు ఏమైనా జరిగిందా అని డ్రైవర్ నవీన్‌కుమార్, కండక్టర్ బాలనర్సయ్యలు బస్సును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో అతివేగంగ అజాగ్రత్తగ వస్తున్న లారీ టిఎస్08యుఎఫ్5585 నెంబరు గల లారీ ఆర్టీసి కండక్టర్‌ను, డ్రైవర్‌ను,ఆ బస్సును ఆ లారీ ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు బొలోరో వాహనంకు తగలటంతో బోల్తాపడినట్లు వివరించారు. దీంతో కండక్టర్ బాలనర్సయ్య(49)అక్కడిక్కకడే మృతిచెందినట్లు తెలిపారు. డ్రైవర్ నవీన్‌కుమార్‌కు చెయ్యి విరిగి తీవ్రగాయాలు అయినట్లు వివరించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలంకు చేరుకని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చ్యురికి తరలించారు. గాయాలకు గురైన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. జీనోమ్‌వ్యాలీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు కుటుంబాలకు రూ.5,402 కోట్ల ఆర్థిక సాయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 15:** తెలంగాణలో ఏ కారణంతో రైతు చనిపోయినా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్న సంకల్పంతోనే ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బీమా పథకాన్ని తీసుకొచ్చారని ఆర్థిక,వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు తెలిపారు. 2018 ఆగస్టు 15న ప్రారంభించిన రైతుబీమా పథకం నేటితో ఐదేళ్లు పూర్తి చేసుకున్నందుకు హరీష్‌రావు హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. " అర్హులైన రైతులందరి తరఫున రాష్ట్ర ప్రభుత్వమే ఎల్‌ఐసి ప్రీమియం చెల్లిస్తోందని, ఇంటి పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నా మన్నారు. ఈ పథకాన్ని ప్రారంభించిన తొలి ఏడాది(2018-19)లో 31.25లక్షల మంది రైతులు తమ పేరు నమోదు చేసుకోగా, 2023-24 నాటికి ఆ సంఖ్య 41.04 లక్షలకు చేరింది. 2018లో రూ.602 కోట్లు ప్రీమియంగా చెల్లిస్తే,నేడు రూ.1477 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ పథకం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రైతుల తరఫున ప్రభుత్వం రూ.6,861 కోట్లు ప్రీమియం చెల్లించిందని తెలిపారు. వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలకు రూ.5,402 కోట్లు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. గుంట భూమి ఉన్నా రైతుగా గుర్తించి, ఆ రైతన్న మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5లక్షలు అందించే అద్భుతమైన రైతు బీమా పథకం ప్రపంచంలో మరెక్కడా లేదన్నారు. రైతుల గురించే కాదు, అన్నదాతల కుటుంబాల గురించి కూడా ఆలోచించే మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కి నా కృతజ్ఞతలు అని హరీశ్‌రావు తెలిపారు.

**రైతుబీమా పథకానికి ఐదేళ్లు పూర్తి: ఆర్థిక మంత్రి హరీశ్‌రావు హర్షం**

# ప్రగతి నివేదికలు వాస్తవ దూరం



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

- సిఎం కెసిఆర్, మంత్రుల ప్రసంగాల్లోని అభివృద్ధి పది శాతం కూడా లేదు
- పథకాల పేరిట ప్రజలను మభ్య పెడుతున్నారు
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మాటల్లో మాత్రమే అభివృద్ధి, చేతల్లో ఏమి లేదని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రసంగాలు ప్రగతికి నివేదికగా భావిస్తామని,సిఎం కెసిఆర్ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రసంగాలు వింటే ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జీవన్‌రెడ్డి అన్నారు. ప్రసంగంలో చెప్పిన ప్రగతిలో పదిశాతం కూడా వాస్తవం లేదని వివరించారు. రోళ్లవాగు ప్రాజెక్టు వ్యయం ఆరేళ్లలో రూ.60 కోట్లు నుండి 130 కోట్లకు పెరిగింది కానీ,పూర్తి కాలేదన్నారు. కనీసం గేట్లు ఏర్పాటు చేయలేకపోతున్నారని,ఆయకట్టు స్థిరీకరణకు ఉపయోగపడే రోళ్లవాగును కూడా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. సూరమ్మ చెరువుకు మంత్రి హరీష్‌రావు ప్రారంభించి రూ.60 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తి చేసినా నేటికి పూర్తి చేయలేదని అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఇబ్రహీంపట్నం మండలంలో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. పది కోట్లతో పూర్తయ్యే కొడిమ్యాల మండల పోతారం పెద్ద చెరువు ప్రాజెక్టు కూడా నిలిచిపోయిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే సంక్షేమ కార్యక్రమాలు కూడా ఆధారమైన రేషన్‌కార్డుల ప్రక్రియను నాలుగేళ్లుగా నిలిపివేశారన్నారు. ఏ సంక్షేమ పథకం లబ్ధిపొందాలన్నా రేషన్‌కార్డు ఆధారం అని వివరించారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైన వారు కూడా రేషన్ కార్డు లేక ధరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు.
రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియ ఆరంభం కానుందన్నారు. బిసిలకు బిసి బంధు ఇస్తామంటూ ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నారో చూడాలన్నారు. మొదటి నాలుగేళ్ల నేను నా కుటుంబం సంక్షేమం కోసం పనిచేశాను మిగిలిన సమయంలో ప్రజలకోసం చేస్తా అనేది కెసిఆర్ సిద్ధాంతంగా కనబడుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేస్తే,నేడు అమ్ముతున్నారు. కెసిఆర్ మరోసారి అధికారంలోకి వస్తే భూములు లాక్కుంటాడని,మీ కోసమే అప్పులు చేస్తున్న అని,మీ భవిష్యత్ కోసం తాగుమని చెప్తున్న అని అంటాడని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ప్రతి ఆలోచన వెనుక ఒక మర్మం ఉంటదని అన్నారు. 2022-23 దళితులకు దళితబంధు కోసం కేటాయించిన రూ.17,700/- 2023-24లో కేటాయించిన మరో రూ.17700/- కోట్లు ఖర్చు చేసి ఓట్లు అడగాలన్నారు. స్వంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం 2022-23లో రూ.12 వేల కోట్లు,2023-24 బడ్జెట్‌లో కేటాయించిన రూ.12 వేల కోట్లు ఖర్చు చేసేదాకా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.
కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు 5 శాతం అమలు చేసినం అని గుర్తు చేశారు. బలహీనవర్గాలకు 25 శాతం నుండి 40 శాతం పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా నిర్మాణాత్మకంగా వ్యవహరించి,ప్రజా సంక్షేమానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం,బండ శంకర్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,పుప్పాల అశోక్,జగిత్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్,పిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ చాంద్‌పాషా,బి రాజేష్,మామిడిపల్లి మహిపాల్ పాల్గొన్నారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో

# వైఎస్ షర్మిల ప్రజాప్రస్థానం పాదయాత్ర

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణలో 3800కిలోమీటర్ల పాదయాత్ర చేసినందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించుకున్నారు. 3800 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన మొదటి మహిళగా వైఎస్ షర్మిల రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు వైఎస్ షర్మిల కలిసిన అభినందించి అవార్డును ప్రదానం చేశారు.

# అమరవీరులకు అందిస్తున్న నివాళే 'సోల్ ఆఫ్ సత్య'..

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి జంటగా నవీన్ విజయకృష్ణ దర్శకత్వంలో రూపొందిన షార్ట్‌ఫీచర్ ఫిల్మ్ సత్య... దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత దీన్ని నిర్మించారు.. ఆగస్టు 15న ఈ షార్ట్ ఫిల్మ్ నుంచి సోల్ ఆఫ్ సత్య అనే మ్యూజికల్ పార్ట్‌ను



రామ్‌చరణ్ తన చేతులమీదుగా విడుదలచేశారు. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, సత్య మంచి కాన్సెప్ట్ చిత్రమన్నారు. అందరికీ రీచ్ కావాల్సందే అన్నారు. సత్య లేకుండా సూర్య లేదన్నారు. సూర్య లేకుండా సత్య లేదు అని అన్నారు. ఓసైనికుడు దేశం కోసం ఎలాంటి త్యాగం చేస్తాడో మనకు తెలుగు పోస్టర్లు, రేపటి కోసం వాళ్లు నేటి రజోరని త్యాగం చేస్తున్నారన్నారు. వాళ్లందరికీ సెల్యూట్ అన్నారు.

# సైంటిఫిక్ ఎలిమెంట్స్‌తో పార్ట్‌నర్

ఆది పినిశెట్టి, హన్సి లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న చిత్రం పార్ట్‌నర్.. మనోజ్ ధమోధరన్ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ కామెడీ అండ్‌కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది.. రాయల్ ఫార్చ్యూన్స్ క్రియేషన్స్ నిర్మించిన ఈచిత్రాన్ని బిజి గోవింద్‌రాజు సమర్పణలో ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎంఎస్ మురళీధర్‌రెడ్డి తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను దర్శకుడు మారుతి లాంచ్ చేశారు.. సైంటిఫిక్ ఎలిమెంట్స్‌తో అవుర్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ట్రైలర్ నవ్వులు పంచింది. ఆది పినిశెట్టి యోగిబాబు కలిసి చక్కని నవ్వులు పూయించారని అన్నారు.



హన్సిక ఎంట్రీ తర్వాత వినోదం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కాంబినేషన్ థియేటర్లలో హిలేరియస్ వినోదాన్ని అందించబోతోంది.. పల్లక్ లల్వానీ ఆది ప్రియురాలిగా నటించారు. పార్ట్‌నర్ కాన్సెప్ట్ చాలా జనాలకు యూనిక్‌గా హిలేరియస్‌గా ఉంది.. నిర్మాతలు ముందుగా అనౌన్స్ చేసినట్టుగా ఆగపస్టు 25న ఈచిత్రాన్ని తెలుగు, తమిళంలో ఒకేసారి విడుదల చేస్తున్నారు. నిర్మాతలు హన్షిత, హర్షిత్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లో వచ్చిన బలగం వల్ల సొసైటీలో చాలా మంచి గుర్తింపు వచ్చింది.. మళ్ల సొసైటీకి ఏమన్నా చేద్దామనే ఆలోచన ప్రతిభక్తుడిలోనూ కన్పించిందన్నారు. ఇప్పటికే సత్య అందరూ రెమ్యూనరేషన్ లేకుండా మంచి కారణం కోసం చేశామన్నారు. తేజ, స్వాతి అద్భుతంగా నటించారని అన్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ, మా బలగం సినిమాకు చాలా ఇంటర్నేషనల్ అవార్డులు వచ్చాయన్నారు. చూస్తుంటే ఆస్కార్‌కి కూడ నామినేటెడ్ అయ్యేలా కన్పిస్తోందన్నారు.

# అసమాన్యుడిగా ఎదిగిన కథే 'వ్యూహం'

ఉమ్మడి ఎపి మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హఠాన్మరణం తర్వాత చోటుచేసుకున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం వ్యూహం.. రామదూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొంది స్తున్నారు. కుట్రలు, ఆలోచనలకు మధ్యలో అసమాన్యుడిగా ఎదిగిన నాయకుని కథే అన్నారు. ఆ నాయకుడే జగన్ అని ఇప్పటికే వర్మ తెలిపారు. రెండో టీజర్‌లో నాయకునిగా జగన్ ఎదిగిన క్రమాన్నిచూపించారు.. నిజం తన షూ లెస్ కట్టుకునేలోపు అబద్ధం ప్రపంచం అంతా తిరిగి వస్తుందని..అని జగన్



ఆవేదన చెందిన సందర్భాన్ని చూపించారు.. వైఎస్ కుటుంబంలో జరిగిన పరిస్థితులతోపాటు ప్రత్యర్థి రాజకీయ శిబిరాల్లో జరిగిన వ్యూహాలను కూడ వ్యూహం లో రామ్‌గోపాల్‌వర్మ చూపించినట్టు టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. వ్యూహం చిత్రీకరణ 50శాతానికి పైగా పూర్తయ్యిందని, అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత దాసరి కిరణ్ అన్నారు. ఈచిత్రంలో వైఎస్ భారతి పాత్రలో మానస నటిస్తున్నారు. ధనుంజయ్ ప్రభువే, సురభి ప్రభావతి, రేఖా సురేఖ, వాసు ఇంటూరి, కోటా జయరామ్ తదితరులు నటిస్తున్నారు.



న్యూ ఫొటోషూట్ ప్రియాంక జవాల్కర్

సంతోష్ శోభన్,రాశీసింగ్, రుచిత సాదినేని హీరో,హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్‌కుమార్'.. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై శివప్రసాద్ పన్నీరు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్‌ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈచిత్రం ఆగస్టు 18న విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు **అభిషేక్ మహర్షితో** ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



**మీ నేపథ్యం ఏంటి? ఈసినిమా కథ ఎలా ప్రారంభమైంది?**

సినిమాలకు ఘోస్ట్ రైటర్‌గా పనిచేశాను. ఓటిటిలో షోలకి కూడ రాశాను.. పేపర్ బాయ్ అయిపోయిన టైంలోనే సంతోష్ శోభన్‌ను కలిశాను..ఓ షార్ట్‌ఫిల్మ్ చేద్దామని అనుకున్నాం.. అలా చివరకు సినిమాను చేశాం. నా దగ్గర ఉన్న ముప్పై కథల్లోంచి ఒకథను ఎంచుకున్నాం.. చివరకు ప్రేమ్‌కుమార్ కథ సెట్ అయ్యింది. నా కామెడీ టైమింగ్‌ను సంతోష్, శివ బాగా నమ్మేవారు..

**ఇది వరకు మీరు ఎవరి దగ్గరైనా అసిస్టెంట్‌గా పనిచేశారా?**

కరోనా వల్ల ఈసినిమా కాస్త ఆలస్యమైంది.. ఈ మూవీ పాయింట్ కొత్తగా ఉంటుంది.. నేను ఇది వరకు ఎవరి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయలేదు.. కానీ నేను చాలా ప్రొడక్షన్ కంపెనీల్లో రైటర్‌గాపనిచేశాం.. నా యాక్టింగ్ కెరీర్ కూడ ఈసినిమాకు బాగా కలిసి వచ్చింది.

# ది బెస్ట్ మూవీ అవుతుంది

**ఏ దర్శకుడి ప్రభావం మీ మీద ఎక్కువగా ఉంది?**

హను రాఘవపూడి,, సుకుమార్, వంశీ పైడిపల్లి, త్రివిక్రమ్, నగేష్‌కుమార్ ఇలా అందరూ ఎంతో పర్ఫెక్ట్‌గా ప్లాన్‌చేసి తీస్తారు.. ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్ ఉంటుంది.. నేను నటుడిగా వాళ్లతో ఇంటరాక్ట్ అయినపుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. ఈసినిమాకు ఉపయోగ పడ్డాయి.

**విశ్వక్‌సేన్ నటించిన సినిమాతో పోలిక పెడుతున్నారు కదా?**

సినిమాల్లో పెళ్లి సీన్‌లో చివర్లో హీరో వచ్చి. హీరోయిన్ పెళ్లి ఆపుతాడు.. హీరోహీరోయిన్లు కలిసి పోతారు.. కానీ ఆ పెళ్లి కొడుకు గురించి ఎవ్వరూ ఆలోచించరు.. వాడికి కూడ ఓ జీవితం ఉంటుంది. అది చెప్పేందుకే ఈ ప్రేమ్‌కుమార్ సినిమాను తీశాం... విశ్వక్‌సేన్ అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమా టీజర్ చూసినపుడు కాస్త భయపడ్డాను.. ఇదేంటి నా కాన్సెప్ట్ లాగా ఉందే అని అనుకున్నాను..కానీ ఆమూవీ దర్శకుడితో మాట్లాడాక, కాన్సెప్ట్ వేరని అర్థమైంది.

**స్క్రిప్టు పూర్తయ్యాక ఏమైనా మార్పులు జరిగాయా?**

మా టీంలోక్రియేటివ్ డిఫరెన్సెస్ ఏమీ రాలదు.. స్క్రిప్ట్ లాక్ అయ్యాక అందులో ఎవ్వరూ వేలు పెట్టలేదు.. సంతోష్ ఒక్కసారి సినిమా ఒప్పుకుంటే స్క్రిప్ట్ ఓకే చేస్తే.,డైరెక్టర్ ఏం చేయమంటే అదే చేస్తాడు.. ఒకసారి స్క్రిప్టు లాక్ అయిన తర్వాత ఎలాంటి మార్పులు చేయలేదు.

**మీ మ్యూజిక్ డైరెక్టర్ గురించి చెప్పండి?**

మ్యూజిక్ డైరెక్టర్ అనంత్ శ్రీకర్ చదువుకునే రోజుల నుంచి నాకుతెలుసు..శ్రీచరణ్ పాకాల వద్ద అసిస్టెంట్‌గా పనిచేశాడు.. కామెడీ జానర్ ఆయనకు కొత్త.. ఈసినిమాకు ఫ్యూజన్ స్టైల్‌లో మ్యూజిక్ ఇచ్చాడు..

# 'ది వ్యాక్సిన్ వార్' రిలీజ్ డేట్

విమర్శకుల ప్రశంసలు పొందిన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ సాధించిన ది కాశ్మీర్ ఫైల్స్ తర్వాత సెన్సేషనల్ ఫిల్మ్‌మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ప్రస్తుతం ది వ్యాక్సిన్ వార్‌ను రూపొందిస్తున్నారు. ఇది దేశంలో కోవిడ్ 19 , వ్యాక్సిన్ డ్రిల్స్ గురించి కొన్ని అధ్యయనాలను చూపనుంది.. ఐయామ్ బుద్ధా ప్రొడోన్స్ పల్లవి జోష్ ఈచిత్రాన్ని నిర్మిస్తూ కీలకపాత్రలో నటిస్తున్నారు..



దర్శకుడు చిన్నగ్లింప్స్ ద్వారా సినిమా విడుదల తేదీనిప్రకటించారు. ఇది ల్యాబ్‌లో కోవిడ్ 19 కోసం క్లినికల్ ట్రయల్స్ చూపిస్తుంది.. పల్లవి జోషి సైంటిస్టుగా నటిస్తున్నారు. గ్లింప్స్ నానా పటేకర్ పాత్రను కూడ పరిచేయంచేశాయి.. ఈచిత్రంలో అనుపమ్ ఖేర్, సప్తమిగౌడ, సరితోష్ శాండ్, స్నేహ మిలాడ్, దివ్యసేత్ నటిస్తున్నారు.. ఇంగ్లీషు, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దూ , అస్సామీలతో సహా 10 భాషల్లో విడుదల కానుంది.

# భగవంత్ కేసరి.. సమాచారం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణపై సక్సెస్‌ఫుల్ మూవీ భగవంత్ కేసరి. ఈసినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నేషనల్ వార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ తన పోర్షన్‌ను పూర్తిచేశారు. ఈచిత్రంలో అతని పాత్ర పేరు రాహుల్ సంఘ్వీ అని తెలిపారు.ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నేషనల్ అవార్డు విన్నంగ్ యాక్టర్ అర్జున్. భగవంత్ కేసరి యూనిక్ కాన్సెప్ట్‌గా హై



యాక్షన్ ఉంటుందన్నారు. బాలకృష్ణ మనుపెన్నడూ చూశారని మేకర్స్ అంటున్నారు.. ఈచిత్రంలో కాజల్ అగర్వాల్, హీరోయిన్ శ్రీలీల నటిస్తున్నారు. రాంపాల్ తన పోర్షన్‌ను పూర్తిచేసుకున్నారు.. ఈచిత్రంలో ఆయన పాత్ర పేరు రాహుల్ సంఘ్వీ..అని తెలిపారు. మేకర్స్ షేర్ చేసిన పోస్టర్లలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ, అనిల్ రావిపూడి అన్నారు. దసరా ప్రత్యేకంగా ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని, త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'లవ్ ఆల్' మూవీ అద్భుతంగా ఉంది..

బ్యాడ్మింటన్ నేపథ్యంలో ఈచిత్రం తెలుగులో విడుదల కాబోతోంది. లవ్ ఆల్ మూవీ అద్భుతంగా ఉంది.. బ్యాడ్మింటన్ నేపథ్యంలో అంత గొప్ప సినిమాలు రావటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రం అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు.. మహేష్ భట్ మాట్లాడుతూ, బ్యాడ్మింటన్ సిద్ధాం



పనిచేసి ఈ రంగంలోకి రావటం అభినందనీయం అన్నారు. పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, అందరికీ సావంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. బ్యాడ్మింటన్ గురించే కాదు.. మొత్తం పొపిషోడ్స్ చాలా ముఖ్మ ఐన చిత్రం అవుతుందన్నారు. కార్యక్రమంలో కేకే మీనన్, సుదాకుశమంకు నాడుస్టేడ్ ఆప్‌సెంట్.. కార్యక్రమంలో సుధాంశంశర్మ, తదితరులు మాట్లాడారు.



ఖుషి మ్యూజికల్ కంసెర్ట్‌లో విజయ్ దేవరకొండ, సమంత

# శోభను సంతరించుకొనేలా..



అవిశ్రాంత కృషి ఈ ఏడాది అక్కడి గ్రామాలన్నీ త్రివర్ణపతాక శోభను సంతరించుకొనేలా చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు సహా ప్రతి ఇంటా జాతీయజెండా రెపరెపలాడాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో వీరికీ అవకాశం దక్కింది. మిషన్ శక్తి పేరిట 73 స్వయం సహాయక బృందాల లో 1700 మంది మహిళలు 4 లక్షల జాతీయ పతాకాలను తయారు చేశారు. దీన్ని సంపాదనగానే చూడటం లేదు. దేశభక్తిని చాటుకునే మార్గంగానూ భావించాం. అందుకే ఇష్టంగా, వేగంగా పూర్తిచేశాం అంటున్నారీ మహిళలు.

**స్వాతంత్ర్య దినోత్సవాలనగానే మొదట గుర్తొచ్చేది జెండానే! దీని తయారీ అనగానే కర్ణాటకలోనే బెంగేరీ గుర్తొస్తుంది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలూ ఈ బాధ్యతను తీసుకున్నాయి.**

❖ అందమైన కశ్మీరం ఉగ్రదాడులకీ నెలవే! అందుకే నిత్యం సైనిక పహారా తప్పనిసరి. ఈసారి ఆ సైనికుల భద్రత, పర్యవేక్షణల మధ్యే ఓ మహిళా బృందం



జెండాల తయారీ ప్రారంభించింది. ఉత్తర కశ్మీర్‌లోని బొనియార్‌కు చెందిన స్వయం ఉపాధి సంఘం ఈ అవకాశాన్ని దక్కించుకుంది. వీళ్ళు తయారు చేసిన జెండాలు బొనియర్, ఉరితోపాటు పలుసరిహద్దు గ్రామాలకూ పంపిణీ అవుతాయి. కావాల్సిన సామగ్రినీ సైన్యమే స్వయంగా అందించింది.

❖ ఒడిశా గంజాం జిల్లా మహిళలు చేపట్టిన

❖ తెలంగాలోని సిరిసిల్ల చేనేతకార్మికులు కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. తెలంగాణసహా మరో 13 రాష్ట్రాల నుంచి అందుకున్న రూ.10 కోట్ల రూపాయల ఆర్డర్లకు లక్షలాది పతాకాలను తయారు చేసిచ్చారు. వీరిలోనూ మహిళల పాత్ర ఎక్కువే. ❑

# 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు !



**మహిళల హక్కులు మానవ హక్కుల గురించి అందరూ మాట్లాడతారు. కానీ అంతర్జాతీయ వేదికలపై వీటి గురించి ప్రసంగాలు చేస్తూ.. ఎంతోమందిలో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది యువ యాక్టివిస్ట్ దీపికా దేశ్వాల్. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసి ఐరాస ప్రతినిధుల్నే కాదు.. ఎందరో దేశాధినేతల మనసు దోచుకుందామె. అయితే ఐరసా వేదికగా తానిలా ప్రసంగించడం ఇలా మూడోసారి తద్వారా యూఎన్ వేదికగా మూడుసార్లు ఉపన్యసించిన మొదటి అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిందామె. వృత్తి రీత్యా లా ఆఫీసర్ ఆయిన దీపిక.. వక్తగానే కాదు, సమాజ సేవకురాలిగా, అథ్లెట్‌గానూ ఎంతోమందికి సుపరిచితం! ఈ నేపథ్యంలో ఈ యువ యాక్టివిస్ట్ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం...**

**అథ్లెట్‌గా.. యూత్ లీడర్‌గా...** దీపిక చిన్నతనం నుంచి రాజకీయాలపై మక్కువ చూపేది. ఈ క్రమంలోనే ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకునే సమయంలో ఆ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘానికి (డియుఎస్‌యు) సెక్రటరీగా వ్యవహరించింది. ఎక్కువగా లింగ సమానత్వం, మానవ హక్కులపై దృష్టి సారించే ఆమె.. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఆయా అంశాలపై తలెత్తిన సవాళ్లు, సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసింది. ఇలా ప్రజల మేలు కోరి ఆమె చేస్తోన్న సేవలకు గుర్తింపుగా ఇటీవలే జరిగిన 'ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించింది ఢిల్లీ ప్రభుత్వం. ఈ క్రమంలోనే సరస్వతీ విహార్ వార్డ్ 58 నుంచి పోటీ పడి గెలుపొందింది. మరోవైపు దీపిక క్రీడాకారిణి కూడా! రెజ్లింగ్ జూడో.. వంటి క్రీడల్లో పట్టు పెంచుకుంది. 'స్కూల్లో చదువుకునే రోజుల్లో బాస్కెట్‌బాల్ ఎక్కువగా ఆడేదాన్ని. మా నాన్న, అంకుల్ ఇద్దరూ రెజ్లర్లే. వాళ్ల స్ఫూర్తితో రెజ్లింగ్ ఎంచుకున్న నేను.. అంతర్ కళాశాల పోటీల్లో తొలిసారి పాల్గొన్నా. ఆపై ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకొని. ఢిల్లీ తరఫున జాతీయ స్థాయి క్రీడల్లో పోటీ పడ్డా. ఆరు బంగారు పతకాలు సాధించా. నాకు జూడో క్రీడలోనూ ప్రవేశం ఉంది. అని చెబుతోంది దీపిక.

**కొవిడ్ వారియర్‌గా...!** స్కూల్లో ఉన్నప్పట్నుంచే సమాజ సేవ చేయడంలో ముందుండేది దీపిక. ఇక కరోనా సమయంలో ఆమె సేవా గుణం మరింత విస్తృతమైంది. కొవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్న సమయంలో పంజాబ్‌లోని కొన్ని గ్రామాల్ని దత్తత తీసుకొని.. వారి ఆహారం, వైద్య సదుపాయాలు అందేలా చూసిందామె. ఢిల్లీలోని పలు గ్రామాలు, కాలనీలకు రేషన్ బియ్యం అందేలా చొరవ తీసుకుంది. అక్కడి సావన్ పార్క్, రాణా పార్క్, సిరాస్‌పూర్ గ్రామం..వంటి ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తోన్న రోజువారీ కూలీలకు మూడు పూటలా భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అధికారులను సమన్వయం చేసుకుంటూ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి వెంటిలేటర్లు, అంబులెన్స్ సేవలు అందేలా కృషి చేసింది. ఈ క్రమంలో తన నెలవారీ జీతాన్ని సేవల కోసమే వినియోగించిందామె. అంతేకాదు తన తల్లితో కలిసి మాస్కులు తయారుచేసి ఎంతోమందికి అందించిందామె. ఇలా ఆమె సేవల్ని గుర్తించిన అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ వీడియో కాల్ చేసి ఆమెతో మాట్లాడారు. ఆమె సేవల్ని కొనయాడారు.

**బ్రేవరీ' గర్ల్ ! .....** అవసరార్థుల్ని ఆదుకోవడమే కాదు.. ప్రమాదంలో ఉన్న ఎంతోమంది అమ్మాయిల మాన, ప్రాణాలు కాపాడింది దీపిక. 2019లో సోషల్ మీడియాలో వేధింపులకు గురైన దాదాపు 80 మంది అమ్మాయిల్ని ఆ ఉచ్చులో నుంచి బయటపడేసి.. నేరస్థుల్ని ప్రభుత్వానికి పట్టించిందామె. ఈ క్రమంలోనే పంజాబ్ ప్రభుత్వం ఆమెను 'బ్రేవరీ అవార్డు'కు సిఫార్సు చేసింది. మరోవైపు.. వ్యభిచార కూపంలో



చిక్కుకున్న అమ్మాయిలను రక్షించి వారికి పునరావాసం కల్పించడంలో కృషి చేసింది. గృహ హింసను ఎదుర్కొన్న పలువురు మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందించింది దీపిక. 'అమ్మాయిలు, మహిళలు ఎలాంటి కష్టంలో ఉన్నా ఆదురోవడానికి నేను సిద్ధంగా ఉంటా. అయితే చాలామంది కుటుంబ సభ్యుల ఒత్తిడి, భయకం కారణంగా తామెదుర్కొనే హింస గురించి బయటపెట్టలేకపోతున్నారు. దీనివల్ల నేరాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. కాబట్టి మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గుముఖం పట్టాలంటే వారు ధైర్యంగా బయటికి రావాలి. తమపై జరిగిన హింస గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడే నేరస్తులకు శిక్ష పడుతుంది. స్త్రీలకు న్యాయం జరుగుతుంది. అంటుంది దీపిక. మరోవైపు అమ్మాయిలు, మహిళల కోసం పలు వర్క్‌షాప్స్ ఏర్పాటుచేసి స్వీయ రక్షణ నైపుణ్యాలూ నేర్పించిందీ యువ యాక్టివిస్ట్.

**హక్కుల పరిరక్షకురాలు ! .....**.....మానవ హక్కులు, మహిళల హక్కులపై పోరాడడంలోనూ ముందుంటుంది దీపిక. గతంలో రెండేళ్ల పాటు ఐరాస మానవ హక్కుల మండలికి మన దేశం తరఫున ప్రాతినిథ్యం వహించిన ఆమె.. ఈ క్రమంలో నాలుగు ప్రముఖ అతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేసింది. 'మానవ హక్కులు-మహిళా హక్కులు అనే అంశంపై ఇప్పటికే రెండుసార్లు ఐరాస వేదికగా ప్రసంగించిన దీపిక. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో మూడోసారి ఇదే అంశంపై ప్రసంగించింది. ఇలా తన ప్రసంగంతో ఈ సమావేశంలో పాల్గొన్న 150 దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతల్నీ ఆకట్టుకుందామె. తద్వారా 2018-2023 మధ్యలో మూడుసార్లు ఐరాసలో ప్రసంగించిన తొలి భారతీయ అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించింది. అంతేకాదు. దీనిపై 'గిన్నిస్ బుక్'లోనూ తన పేరును రిజిస్టర్ చేసుకోనున్నట్లు చెప్పుకొచ్చింది దీపిక. ❑

# త్రివర్ణ ఇడ్లీలు

మనందరికీ ఇష్టమైన ఫలహారాలు ఇడ్లీ, ఉప్మా, ఎక్కువమంది, ఎక్కువసార్లు అవే తింటాం. కొబ్బరిపచ్చడి, సాంబార్‌లతో ఇడ్లీ ఆహా అనిపిస్తే.. అల్లం, మిర్చి జీడిపప్పులతో ఉప్మా వహ్వా అనిపిస్తుంది.

## పాలక్ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు :** రవ్వ, మందపాటి అటుకులు, పెరుగు-కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, వంటసోడా- అరచెంచా, నీళ్లు- అరకప్పు.

**తయారీ :** పాలకూర శుభ్రం చేసి 3 నిమిషాలు ఉడికించి, చల్లారిన తర్వాత గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో ఇడ్లీ పిండి, కారం, ఉప్పు, గరం మసాలా, పాలకూర పేస్టు వేసి బాగా కలపాలి. ఈ పిండితో ఇడ్లీ వేసి 10 నుంచి 12 నిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి అంతే ఆరోగ్యకరమైన పాలక్ ఇడ్లీ వేడి వేడిగా సర్వ్ చేయండి.

## రవ్వ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు...** ఇడ్లీ పిండి-3 కప్పులు, పాలకూర-2 కప్పులు, ఉప్పు-తగినంత, కారం, గరం మసాలా- టీస్పూన్ చొప్పున

**తయారీ..** అటుకులు అరగంట నానబెట్టండి. పెరుగులో వంటసోడా, రవ్వ వేసి బాగా కలిపి 30 నిమిషాలు నానవివ్వాలి. నాన అటుకుల్లో కొని నీళ్లుపోసి మెత్తగా మెదపండి. రవ్వలో అటుకులు పేస్టు, ఉప్పువేసి బాగాకలపండి. అసరమైతే కొద్దిగా నీరు జోడించండి. ఇడ్లీ ప్లేట్లలో పిండి వేసి, పెద్ద సేగ మీద 5 నిమిషాలు, సన్న సెగ మీద మూడు నిమిషాలు ఉడికించండి.

మల్లెపూల లాంటి వేడివేడి

## క్యారట్ ఇడ్లీ

**కావలసిన పదార్థాలు..** ఉప్మా రవ్వ, పెరుగు-2 కప్పుల చొప్పున, క్యారెట్-ఒకటిన్నర కప్పు, ఉప్పు-తగినంత, ఈనో ఫ్రైట్ సాల్ట్- చెంచా.



**తయారీ :** ఒక పాత్రలో రవ్వ, పెరుగు, ఉప్పు వేసి బాగా కలిపి, 20 నిమిషాలు నానపెట్టండి. అందులో క్యారెట్ పేస్టు, ఈనో ఫ్రైట్ సాల్ట్ వేసికలియపేండడి. ఈ మిశ్రమంతో ఇడ్లీలు వేసి 10 నుంచి 12 నిమిషాలు ఉడికించండి. వేడి క్యారెట్ ఇడ్లీలను సాంబార్ లేదా చట్నీతో ఆరగించి ఆనం దించండి. ❑

**చెలి చిట్కా**

**చాకు జిగురుగా మారి తరగడానికి వీలుగా లేకపోతే, వెనిగర్‌లో ముంచిన స్పాంజితో తుడిస్తే సరి.** ❑

# వీరికి నోటి పరిశుభ్రత ముఖ్యం



**గర్భవతి తన నోటి ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవడం ఎంతో అవసరం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి.** గర్భవతుల్లో సాధారణంగా 'ప్రెగ్నెన్సీ జింజివైటిస్' అనే చిగుర్ల వ్యాధి వస్తుంటుంది. ఇది గర్భధారణ జరిగిన రెండో నెలలో కనిపిస్తుంటుంది. ఒకవేళ ఆ మహిళకు ముందే చిగుర్ల సమస్య ఉంటే అది గర్భధారణ తర్వాత మరింత తీవ్రమవుతుంది. ఇలాంటి సమయాల్లో నోటి శుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే చిగుర్లలో వాపురావడం లేదా నోటిలో కణుతులు, నాన్ ఇన్‌ఫ్లమేటరీ, నాన్ క్యాన్సరస్ వంటి గడ్డలు పెరగవచ్చు. అంతేకాదు.. గర్భధారణ సమయంలో నోటి ఆరోగ్యాన్ని చక్కగా కాపాడు కోకపోతే నిర్ణీత వ్యవధి కంటే చాలా ముందుగానే ప్రసవం కావడం (నెల తక్కువ బిడ్డలు పుట్టడం), చాలా తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం వంటి సమస్యలు రావచ్చు. నోటి శుభ్రత పరంగా దీనికి కారణాలూ ఉన్నాయి. నోటిలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా రక్త ప్రవాహంతో పాటు కలిసిపోయి గర్భసంచికి చేరి, ప్రోస్టాగ్లాండిన్ వంటి రసాయనాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. అదే గర్భధారణ వ్యవధికి ముందే ప్రసవానికి (ప్రీ-మెచ్యూర్ లేబర్‌కు) దారితీసే అవకాశం ఉంది. అందుకే గర్భవతులు నోటి ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను (ఓరల్ హైజీన్‌ను) ఎంత బాగా పాటిస్తే.. కాబోయే తల్లికే కాదు.. పుట్టబోయే బిడ్డకూ మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని ఇటీవలి కొన్ని పరిశోధన ఫలితాలూ వెల్లడి స్తున్నాయి. ❑


# కాలుష్య రక్షణకు జాగ్రత్తలు



చర్మ సోయగాన్ని దెబ్బతీసే వాటిలో కాలుష్యం ప్రధానమైనది. కాలుష్యం ప్రభావంతో చర్మం రంగు మారడం, మచ్చలు ఏర్పడడం, వయసు పైబడి నట్టు కనిపిస్తుంది. చర్మంగరుకుగా మారుతుంది. ఈ సమస్యలు ఎదుర వకూడదంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. అవేమిటంటే..

- ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు తలచుట్టూ స్కార్ఫ్‌లేదా దుపట్టా కప్పుకోవాలి.
- ఎండ పూట అడుగు బయట పెట్టేముందు సన్‌స్క్రీన్ రాసుకోవడం మరచి పోవద్దు. అవసరమైతే గొడుగు వెంట తీసుకెళ్లాలి.
- రాత్రిపూట నిద్రపోయే ముందు ఒంటికి మాయిశ్చరైజర్ రాసు కోవాలి.
- వారంలో ఒకసారి అయినా నూనెతో స్నానం చేయాలి. దాంతో చర్మం మీది నూనెలు నిలిచి ఉంటాయి.
- సబ్బు బదులు అప్పుడప్పుడూ కుంకుడు కాయల పొడి, సెనగపిండి, పసుపులో తగు మోతాదులో నీళ్ల కలిపి స్నానం చేసేట ప్పుడు ఒంటికి రుద్దుకోవాలి.
- ఇంటికి వచ్చిన తరువాత వేడినీళ్లు, స్క్రబ్బర్‌తో ముఖం కడుక్కో వాలి. ఇలా చేస్తే ముఖం మీది మలి నాలు, మురికి తొలగి పోతాయి.
- ఈ జాగ్రత్త లతో పాటు పోషకాహారం తీసుకోవడం ముఖ్యమే. దాంతో ఒంట్లోని విష పదార్థాలు బయటకు వెళతాయి. చర్మం నిగారింపు సంతరించు కుంటుంది. ❑

# ఏది ముఖ్యమైతే అదే కొనండి



**ఇంట్లో సరకులు కొనే ముందు మన దగ్గర ఏముంది, ఏంలేదు అని నిశితంగా పరిశీలించి కొనుక్కునే మహిళలు.. మేకప్ సామాన్ల దగ్గరకు వచ్చేట్పటికి వీటన్నిటిని పక్కకు నెట్టేస్తుంటారు. కొత్త ఉత్పత్తి బాగుందనో, డిస్కౌంటు ఉందనో ఒకటికి రెండు కొనేస్తుంటారు. అలా కాకుండా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని స్టోర్‌కి వెళితే డబ్బు , సమయం రెండూ ఆదా అవుతాయి అంటున్నారు నిపుణులు.**

◆ మాయిశ్చరైజర్ లేకుండా మేకప్ మొదలవదు. కాబట్టి ముందుగా అవసరం మేరకు దీన్నే తీసుకోవాలి. నచ్చిన లేదా మీ చర్మానికి సరిపడే బ్రాండ్‌లను ఎంచుకోండి. ❑

◆ చర్మం మీద రంధ్రాలు ఎక్కువగా ఉంటే వాటిని కవర్ చేసుకోవడానికి ప్రైమర్‌ను వినియోగిస్తుంటారు. మాయిశ్చరైజర్ తర్వాత ప్రాధాన్యత దీనికి ఇవ్వాలి.

◆ లిప్‌స్టిక్‌లను బ్రాండ్, కొత్తరకం అనికాకుండా మనం వేసుకునే రంగులకే ప్రాధాన్యమివ్వాలి.

◆ మార్కెట్లో ట్రెండ్స్‌కి అనుగుణంగా రకరకాల కాటుకలు తెచ్చిపెడుతున్నారు. వాటర్ ప్రూఫ్ పేరుతో విక్రయాలు చేస్తున్నారు. వాటిలో చాలా బ్రాండ్‌లు రాసుకోవడం వల్ల కళ్లు పొడారుతుంటాయి. దీనివల్ల డ్రైనెస్ సమస్యలు వస్తుంటాయి. అలా కాకుండా మీరు ఎప్పుడు వాడే వాటినే ఎంపిక చేసుకోండి. ఇలా బ్లష్‌లు, ఐషాడోలు, లిప్‌లైనర్లు లాంటి మేకప్ వస్తువులను కొనేటప్పుడు ప్రణాళిక బద్ధంగా ఉంటే ఇక్కడా పొదుపు సాధ్యమవుతుంది.

# దైవారాధన వల్ల జ్ఞానం లభ్యం



మనిషి దైనందిన జీవితం లో.. భగవంతున్ని అనేక రూపాలుగా భావించి, మలుచు కుని, ఆరాధిస్తున్నాడు. పూర్వం నుండి కూడా ఒక్కో మతానికి ఒక్కో రూపంగా, అనేక పేర్లతో పిలుస్తూ.. దైవారాధనచేస్తున్నారు. భగవంతుడు ఒక్కడే అనే నానుడి అనేక గ్రంథాలు విశదపరుస్తున్నా కూడా.. కులదైవాలుగా విశ్వసించడం అనాది నుండి ఆచార వ్యవహారంగా మారు పోయింది. భగవంతుడు నిరాకారుడు. అంటే ఆకారం లేనివాడు. అందుకే ఆత్మతో పోల్చుకుంటాము. శిలను శిల్పంగా మలిచి, ప్రతిష్టించి పూజలు చేస్తున్నాము. కానీ అందుకలడు ఇందు లేడనే సందేహం వలదని సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన ప్రహ్లాదుడు విశ్వసించాడు. భగవంతుడు పంచభూతాలలో నిక్షిప్తమై ఉన్నాడు. దైవారా ధన వలన మనిషి జ్ఞానాన్ని పొందుతాడు. మనసు నిర్మలం చేత కామ, క్రోధ, మోహ, మద మత్సరాలను విడనాడి, మానవత్వానికి మరో రూపంగా జీవించగలుగుతాడు. దైవాన్ని ఆరాధించడం వలన కలిగే ఫలితం అనన్యమైనది. ధ్యానించడం వలన పాపాలు తొలగవు. పరమార్థ స్వరూపాన్ని అందులోని తాత్వికతను గుర్తైననాడే మనిషి నడవడికలో మార్పు వస్తుంది. ఆ మార్పు వలన జీవన సరళిలో స్పష్టత చేకూరినప్పుడే మనిషి కోరిక సఫలీకృత మైందని గ్రహించాలి. భారం మొత్తం భగవంతునిపై వేసి, మనం తేలిక పడినంత మాత్రాన కష్టాలు తీరిపోవు. చేసే పని సవ్యంగా జరగాలని విశ్వసిస్తూ.. పట్టుదలతో పూర్తి చేసినప్పుడే మనిషి గెలిచినట్టు. దైవారాధన అంటే ఆత్మవిశ్వాసం, నమ్మకం, ధైర్యం, ఇవి కలిగినప్పుడే ఫలితమనేది పొదిలో ఇమడగలుగుతుంది. మనిషి జీవితానికి ఒక సార్థకర చేకూరుతుంది. దైవారాధన వలన మనసుకు స్థిమితం కలుగుతుంది దీనివలన అజ్ఞానమనే చీకటి తొలగి, మనిషి మసలుకోవాల్సిన తీరు ఏర్పడుతుంది. సవ్యంగా నడిచినప్పుడే జన్మ ఫలితానికి ఒక నిండుదనం వస్తుంది. కోరికతో ఫలితం రాదు. దీనికి కష్టం పట్టుదల, తోడైతేనే ఫలితం సిద్ధిస్తుంది. ❑

ఆధ్యాత్మికం

# తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు



**తక్కువ స్థలంలోనూ ఎక్కువ మొక్కలు పెంచాలా? కంపానియన్ ప్లాంటింగ్ విధానాన్ని అనుసరించండి. మూడు నాలుగు రకాల మొక్కలను విధానంలో ఒకే తొట్టెలో కలిపి నాటితే.. ఎదుగుదలకు సాయపడుతూనే పరాగసంపర్కం, కీటకబారి నుంచి తప్పించడంలో మొక్కలు ఒకదానికొకటి సాయపడతాయి.**

ఈ విధానంలో కాయగూరలు, ఆకు కూరలు లేదా పూల మొక్కలను ఒకే తొట్టెలో కలిపి పెంచొచ్చు. టొమాటో మొక్కలను పెంచాలన్నప్పుడు దానికి తోడుగా పచ్చిమిర్చి, తులసి వంటి మొక్కలు నాటాలి. మొక్కకు చీడపట్టకుండా ఇవి కాపాడతాయి. వెడల్పుగా ఉన్నతొట్టెను ఎంచుకొని సేంద్రియ ఎరువులు కలిపిన మట్టిని నింపాలి. ఎప్పటికప్పుడు నీటి సౌకర్యాన్ని అందిస్తే చాలు. టొమాటో మొక్కలు ఎదుగడానికి అవసరమయ్యే వాతావరణాన్ని కంపానియన్ మొక్కలు అందించడమే కాకుండా తెగుళ్ళు, శిలీంధ్ర వ్యాధులను దరిచేరనివ్వవు. అలాగే తులసి మొక్క నుంచి వచ్చే సువాసన టొమాటో మొక్కపై కీటకాలను దరిచేరనివ్వదు.

**పూల మొక్కలతో..** టొమాటోకు మరోపక్క బంతి, చామంతి పెంచినా ప్రయోజనాలెక్కువే. టొమాటో ఎత్తుగా పెరిగినా, ఆ నీడలో హైబ్రిడ్ బంతి, చామంతి మొక్కలకు ఎదుగుదల సమస్య ఉండదు. చీడ బెడద లేకుండా చూడాలి. తొట్టె పెద్దదిగా ఉంటే లోపలి వైపు చుట్టూ పెట్యూనియాలాంటి ఆర్నమెంటల్ ప్లాంట్స్ నాటొచ్చు. టొమాటో, బంతి చామంతి, ఆర్నమెంటల్ ఫ్లవర్స్ విరబూసి తోటకే ప్రత్యేకమవుతాయి. ఈ విధానంలో టొమాటో పువ్వులు కాయలుగా మారడానికి పాలీనేటర్స్ ప్లాంట్స్‌గా బంతి పూలు పరాగసంపర్కానికి దోహదపడ తాయి. వీటి నుంచి విడుదలయ్యే ఒక రకమైన రసాయనం ప్రభావంతో టొమాటోపై చేరే పురుగులు, తెల్లదోమలను దరిచేరవు.

**ఆకుకూరల్లో ..** కూరగాయలు, ఆకుకూరలు పెంపకంలోనూ ఈ విధానం దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తోటకూర, బచ్చలి, పుదీనాకు తోడుగా పొద్దుతిరుగుడు పూల మొక్కలను చుట్టూ నాటితే మంచిది. కొత్తిమీరకు టొమాటో తోడు మంచిది. ప్రయోజనకరమైన కీటకాలను కొత్తిమీర పరిమళం ఆకర్షిస్తుంది. దీంతో టొమాటోకి ఎదురయ్యే చీడను దరికి రానివ్వదు. టొమాటోతోపాటు ఉల్లి కాడలను కూడా పెంచుకోవచ్చు. ❑



# ఆసియా క్రీడలనుంచి తప్పుకున్న వినేశ్ ఫొగట్

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలకు నేరుగా ప్రవేశం పొందిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఆపోటీలనుంచి నిష్క్రమించింది. మోకాలి గాయం కారణంగా వచ్చే నెలలో జరిగే ఆసియా క్రీడల్లో తాను పాల్గొనలేనని తెలిపింది. ఈమేరకు మంగళవారం సోషల్‌మీడియా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టింది. రెండురోజులక్రితం 13వన శిక్షణలో ఉండగా నా ఎడమ మోకాలికి గాయం అయిందని, వెంటనే వైద్యులను సంప్రదించానని, స్కానింగ్, ఇతరపరీక్షలుచేసాక సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించారు. ఆగస్టు 17న ముంబయిలో సర్జరీచేయించుకుంటున్నట్లు తెలిపింది. 2018లో జకార్తాలోజరిగిన ఆసియా క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించానని, ఈసారికూడా ఆపతకాన్ని దక్కించుకోవాలని కలలు కన్నాని కానీ దురదృష్టంకొద్దీ ఈ గాయం కారణంగా పోటీల్లో పాల్గొనే అవకాశం కోల్పోయినట్లు వినేశ్ ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే సంబంధిత అధికారులకు సైతం చెప్పానని, నాబదులుగా ఆసియా క్రీడలకు రిజర్వు ఆటగాళ్లను పంపేందుకు వీలుంటుందని, 2024లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవుతానని, మీ మద్దతే నాకు కొండంత బలం అని వినేశ్ పోస్టుపెట్టింది. ప్రముఖ రజ్లర్లు బజరంగ్‌పూనియా, వినేశ్ ఫొగట్‌లకు ట్రయల్స్‌నుంచి మినహాయింపునిచ్చి ఆసియా క్రీడల్లో నేరుగాప్రవేశం కల్పిస్తూ అడ్‌హాక్‌కమిటీ నిర్ణయించింది. రెజ్లర్లు అంతిమ్ పంగాల్, సుజీత్ కల్కల్‌లు కోర్టుకు కూడా వెళ్లారు. వీరి పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఇపుడు వినేశ్ పోటీలనుంచి వైదొలగడంపై ఆమెస్థానంలో అంతిమ్ పంగాల్ ఆసియా క్రీడలకు వెళ్లేమార్గం సులువయింది. అండర్ 20 ప్రపంచ ఛాంపియన్ అయిన పంగాల్ ఇప్పటికే ట్రయల్స్‌లో గెలిచి ఆసియా క్రీడలకు స్టాండ్బైగా ఎంపికయింది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌ఝూవేదికగా ఆసియా క్రీడలు జరగనున్నాయి.



# రాహుల్, అయ్యర్‌ల రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ మరో రెండువారాల్లో ప్రారంభం అవుతోంది. నెలన్నరరోజుల్లో ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరుణంలో టీమిండియాకు గాయాలనుంచి రికవరీ అయిన ఆటగాళ్లువస్తున్నారు. కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు జట్టులోకి రీఎంట్రీ ఇస్తున్నారు. జాతీయ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న వీరు మునపటి స్థాయికి వచ్చారని సమాచారం. ప్రస్తుతం నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌చేస్తున్నారు. ఈవెంట్లు ప్రారంభం నాటికి వీరిద్దరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తారని అంచనా. వరల్డ్‌కప్‌కు ముందు భారత జట్టుకు బ్యాటింగ్‌లో నాలుగోస్థానంలో సరైన ఆటగాడు లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఆస్థానంలో శ్రేయస్ అయ్యర్ వస్తాడని అంతా భావించారు. కానీ గాయంతో దూరం కావడంతో క్రికెట్‌ఫాన్స్ నిరాశకు లోనయ్యారు. అలాగే కెఎల్ రాహుల్ లాంటి ప్లేయర్ తుదిజట్టులో ఉండాలి. వికెట్‌కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడే మైదానంలోకి వచ్చే అవకాశంలేదు. అందువల్లనే రాహుల్‌పైనే టీమిండియా ఫోకస్ మొత్తం ఉంది. వీరిద్దరు కమ్‌బాక్ అవుతారని కోచ్ రాహుల్‌ద్రవిడ్ ఇప్పటికే సంకేతాలిచ్చాడు. సుదీర్ఘకాలంగా రెస్ట్‌లో ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా సైతంమరో మూడు రోజుల్లో ప్రారంభం అవుతున్న ఐర్లాండ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రసిద్‌కృష్ణకూడా ఈ టూర్‌లో ఉంటాడు. అలాగే బిసిసిఐ డొమెస్టిక్, బిసిసిఐ వుమన్స్ ఖాతాల డిపిలను కూడా మార్చడంతో వాటిటిక్‌లు కూడా మాయం అయ్యాయి.



# పంద్రాగస్టు వేడుకల్లో స్టార్‌క్రికెటర్లు

**ముంబయి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రికెటర్లు కూడా ఈ వేడుకలు నిర్వహించారు. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ రాంచీలోని తన ఫాంహౌస్‌లో జాతీయ జెండాను ఎగురవేసాడు. అలాగే మాజీ ఓపెనర్, ఎంపి గౌతమ్‌గంభీర్ కూడా జాతీయ జెండాను ఎగురవేసాడు. క్రికెట్‌గాడ్ అని పిలిచే సచిన్ టెండూల్కర్ సోషల్‌మీడియాలో అందరికీ శుభాకాంక్షలు తెలిపాడు. ఐలవ్‌మై ఇండియా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాతోటి భారతీయులందరికీ శుభాకాంక్షలు అని ట్వీట్‌చేసాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసాడు. త్రివర్ణ పతాకాన్ని మాటల్లో వర్ణించలేమని, అందరికీ హ్యాపి ఇండిపెండెన్స్‌డే అని పోస్టుపెట్టాడు. విరాట్‌కోహ్లీ తన ఇన్‌స్టాలో జాతీయ పతాకం ఎగురవేసే విడియోషేర్‌చేసాడు. ప్రేమంటే నాకు తెలియదు. కానీ నీపై ఉన్న ప్రేమ మరెవరిపైనా లేదు జైహింద్ అని క్యాప్షన్ జతచేసాడు. మహిళా కెప్టెన్ మిథాలిరాజ్ కూడా ఎక్స్‌లో పోస్టుపెట్టింది. భారతీయులుగా ఉండటంలో ఉండే అనందాన్ని ఇపుడు వేడుకచేసుకుంటున్నామని, మన త్రివర్ణపతాకం ఎప్పుడూ ఉన్నతంగా ఎగురుతూనే ఉండాలని ఆశిస్తూ జైహింద్ అని పోస్టుపెట్టింది. ఝులన్‌గోస్వామి ఇతరులు కూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసారు.

# టెస్ట్‌క్రికెట్‌కు హసరంగ గుడ్‌బై



**బెంగళూరు:** ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ వనిందు హసరంగా టెస్ట్‌క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. స్టార్‌క్రికెటర్లు వర్క్‌లోడ్ తగ్గింపుపై ఫోకస్‌పెడుతూ ఏదో ఒక ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నారు. అలాగే ఇపుడు హసరంగా కూడా టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నాడు. టి20ల్లో ప్రపంచ మూడో బెస్ట్ స్పిన్నర్‌గా ఉన్న హసరంగా ఇకపై వైట్‌బాల్ క్రికెట్‌పై పూర్తిగా ఫోకస్ పెడతానని చెప్పాడు. అందుకోసమే టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నానన్నాడు. ఇదేవిషయమై హసరంగా బోర్డుకు లేఖను కూడా రాసాడు. అలాగే హసరంగా రిటైర్మెంట్‌ను కూడా తాము ఆమోదించినట్లు శ్రీలంక క్రికెట్‌బోర్డు ప్రకటించింది. హసరంగా టెస్టుకెరీర్ ఇక ముగిసినట్లేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. శ్రీలంకబోర్డు సిఇఒ యమాస్లే డిసిల్వా మాట్లాడుతూ ఆతని రిటైర్మెంట్‌నిర్ణయాన్ని స్వీకరిస్తున్నామని, టీమ్ వైట్‌బాల్ ప్రోగామ్‌లో కీలక క్రికెటర్‌గా ఉంటాడనే భావిస్తున్నట్లు చెప్పాడు. 2020లో దక్షిణాఫ్రికాపై టెస్టు అరంగేట్రంచేసిన ఆతడు కెరీర్‌లోమొత్తం నాలుగు మ్యాచ్‌లే ఆడాడు. చివరిగా 2021లో బంగ్లాదేశ్‌తో తన చివరి టెస్టుమ్యాచ్ ఆడాడు. ఐపిఎల్‌లో హసరంగ ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# బిసిసిఐ 'ఎక్స్'ఖాతాకు గోల్డెన్‌టిక్ మాయం



**న్యూఢిల్లీ:** పంద్రాగస్టు సందర్భంగా సోషల్‌మీడియా ప్రొఫైల్‌పిక్ మార్చాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈపిలుపుతో బిసిసిఐ కూడా అధికారిక ట్విట్టర్‌ఖాతా డిపిని మార్చింది. హర్‌ఘర్ తిరంగాలో భాగంగా బిసిసిఐ లోగో స్థానంలో భారత జెండాను ఉంచింది. ట్విట్టర్ అధికారిక గుర్తింపు ఖాతాలకు గోల్డెన్ టిక్, బ్లూటిక్‌లు ఇస్తుంది. డిపిని మార్చేవరకూ బిసిసిఐకి గోల్డెన్ టిక్ ఉండేది. డిపి మార్చాక అధికారిక గుర్తింపు అయిన గోల్డెన్‌టిక్ కోల్పోయింది. ఖాతా వెరిఫికేషన్‌కురాలేదు. దీనితో బిసిసిఐ పరంగా ఫ్యాన్స్ కలత చెందారు. ఈ ట్విట్టర్ ఖాతా అధికారికమా, లేక బోగస్ ఖాతానా అని సందేహాల్లో ఉన్నారు. ఎలాన్‌మస్క్ కొనుగోలు తర్వాత ట్విట్టర్‌లో అనేక మార్పులుజరిగాయి. ట్విట్టర్‌ను ఇటీవలే ఎక్స్‌గా మార్చారు. కొత్తపాలసీ ప్రకారం మొత్తం వసూలుచేయడం సహా అధికారిక సర్టిఫైడ్‌కంపెనీలకుగోల్డెన్ టిక్‌లు ఇస్తున్నారు. అందుకే బిసిసిఐకి గోల్డెన్ టిక్‌వచ్చింది. డిపి మార్చడంతో ఈ మార్పులు అమలుకురాలేదు. అందుకే బిసిసిఐ బ్లూటిక్ కోల్పోయిందని తెలుస్తోంది. ప్రొఫైల్ ఫోటోలు మార్చితే బ్లూ, గోల్డెన్‌టిక్‌లు కనిపించకుండాపోతాయి.

# వరల్డ్‌కప్ టోర్నీకి టికెట్ల రిజిస్ట్రేషన్ షురూ



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు రోజులు సమీపించాయి. ఈ మెగా టోర్నీ టికెట్ల అమ్మకంపై బిసిసిఐ ఫోకస్ పెట్టింది. వరల్డ్‌కప్ టికెట్లు కావాలనుకునేవారు తమ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రకటించింది. ఈ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 3.30నుంచి ప్రారంభం అయినట్లు తెలిపింది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ భారత్ వేదికగా వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లు జరిగే వేదికలను బిసిసిఐ ఇటివలే పరిశీలనచేసింది. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని భావించిన తర్వాతనే టికెట్లు విక్రయిస్తామని బిసిసిఐ ఇప్పటికే ప్రకటించింది. క్రికెట్‌వరల్డ్‌కప్ డాట్‌కామ్‌లో రిజిస్టరుచేసుకోవాలి. వారికి మాత్రమే ఈనెల 25నుంచి టికెట్లు కొనుగోలుకు వీలుంటుంది. ఈనెల 25,30, 31తోపాటు సెప్టెంబరు 1,2,3 తేదీల్లో టిక్కెట్లు బుక్‌చేసుకునే అవకాశంఉంటుంది. ఐసిసిలోని మూడు సభ్యదేశ బోర్డులు వరల్డ్‌కప్ షెడ్యూలులో మార్పులుకావాలని కోరాయని బిసిసిఐ సెక్రటరీ జైషా వెల్లడించారు. ఈక్రమంలోనే కొన్ని మార్పులు కూడా జరిగాయి. భారత్ పాక్‌మ్యాచ్ ఒకరోజు ముందుగానే అంటే అక్టోబరు 14న ఈమ్యాచ్ జరుగుతుంది.

# ద్రవ్యోల్బణంపై ప్రధాని హామీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15: 77వ** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ ప్రపంచం అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతోందని అన్నారు. ఈక్రమంలో భారత దేశం వస్తువుల ను దిగుమతి చేసుకుంటే అది ద్రవ్యోల్బణాన్ని కూడా దిగుమతి చేసుకుంటుందని అన్నారు. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనేక కారణాలతో అతలాకుతలం అయ్యాయి. ఆ ప్రభావం నుంచి అవి ఇప్పటి వరకు పూర్తిగా కోలుకోలేదు. యుద్ధం మరో సమస్యను సృష్టించింది. అధికస్థాయిలో ద్రవ్యోల్బణం ప్రజలను పట్టి పీడిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలోనే కొంత మేర విజయం సాధించినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మన ప్రజలపై ధరల పెరుగుదల భారాన్ని తగ్గించడానికి తాము మరిన్ని చర్యలు తీసుకోవాలని, కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. దీని కోసం తన ప్రయత్నాలు కొనసాగుతాయని మాటిచ్చారు. తాజాగా జులై నెలలో దేశీయ రిటైల్ ద్రవ్యోల్బణం 7.44 శాతానికి పెరిగిన ఒక్క రోజు తర్వాత ప్రధాని మోడీ ప్రసంగం వచ్చింది. ప్రధానంగా టమాటా, కూరగాయల ధరలు దీనికి కారణంగా నిలిచాయి. దీంతో ఆర్‌బిఐ నిర్ధేశించిన 6 శాతం కంటే ఎక్కువకు రిటైల్ ద్రవ్యోల్బణం చేరుకుంది. ఆర్‌బిఐ రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉంచేందుకు లక్ష్యాన్ని కలిగి ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చాలా నెలల్లో గరిష్ట పరిమితి కంటే ఎక్కువగానే ద్రవ్యోల్బణం కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ వరకు ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకు కంఫర్ట్ జోన్‌లో ఉంది. గతవారం ద్రవ్యపరిపతి సమావేశంలో మాట్లాడిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ సమీప కాలంలో ప్రధాన ద్రవ్యోల్బణం గణనీయంగా పెరుగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో రెండవ త్రైమాసిక ద్రవ్యోల్బణం అంచనాను 6.2శాతానికి సవరించారు.




# 2047 నాటికి రూ.15లక్షలకు తలసరి ఆదాయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** శత స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకునే నాటికి దేశంలో తలసరి ఆదాయం గణనీయంగా పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ పేర్కొంది. 247 నాటికి తలసరి ఆదాయం ఇప్పుడున్న రూ.2 లక్షల నుంచి రూ.14.9 లక్షలకు పెరగనుందని పేర్కొంది. అంటే దాదాపు ఏడున్నర రెట్లు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ నుంచి 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ఈ అంశాన్ని ప్రధాని మోడీ ప్రస్తావించారు. 2047 లక్ష్యాలు చేరుకోవాలంటే వచ్చే ఐదేళ్లాయ చాలా కీలకమని మోడీ అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశమనేది స్వప్నవం కాకూడదని, 140 కోట్ల పౌరుల ప్రతిజ్ఞ కావాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక, తలసరి ఆదాయంతో పాటు మరికొన్ని గణాంకాలను తన నివేదికలో బయటపెట్టింది. 2021-22లో పన్ను చెల్లింపుదారుల సగటు ఆదాయం రూ.13 లక్షలుగా ఉండగా, 2047 నాటికి ఆ మొత్తం 49.9 లక్షలకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు తెలిపారు. తక్కువ ఆదాయ వర్గాలు కాస్త అధికాదాయ వర్గాలుగా మారనున్నారని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్య కూడా ప్రస్తుతం ఉన్న ఎనిమిదిన్నర కోట్ల నుంచి 48.2 కోట్లకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక తెలిపింది. పన్ను పరిధిలోకి వచ్చే శ్రామిక శక్తి 2022-23లో 22.4 శాతం కాగా, 2047 నాటికి 85.3శాతానికి పెరగనుందని అంచనావేసింది. జీరోట్యాక్స్ రిటర్నులు దాఖలు చేసే వారి సంఖ్య మరో 25శాతం మేర తగ్గనుందని అంచనా కట్టింది.



# ప్రధాని నోట 6జి ప్రస్తావన..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోడీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 6జి సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని, అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం దేశంలో 5జి సాంకేతికత అందుబాటులో ఉందని, త్వరలోనే 6జి సాంకేతికతను ప్రనజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో 6జి గురించి మరోసారి చర్చ మొదలైంది. 5జి నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే 6జి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జి సేవలు 700 జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు కూడా 5జి సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జి నెట్‌వర్క్ 5జి కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికం విభాగం విడుదల చేసిన 6జి డాక్యుమెంట్ ప్రకారం, 5జి నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే 6జి సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ల పరంగా 5జి ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీని వల్ల డేటా బదలీ వేగంగా జరుగుతుంది. 6జిలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు. ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జి నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జి ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని సాంకేతిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జి నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డి క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ, ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. దీని వల్ల ఎంత దూరంలో ఉన్న డివైజ్‌లనైనా ఫోన్‌తో కంట్రోల్ చేయడంతోపాటు, ఒకేసారి అధిక సంఖ్యలో వేర్వేరు గ్యాడ్జెట్‌లతో అనుసంధానం కావచ్చు. 6జి నెట్‌వర్క్ వాస్తవిక ప్రపంచానికి, డిజిటల్ వరల్డ్‌కు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




# కృత్రిమ మేధతో ప్రత్యర్థులపై ఫోకస్

**ముంబై, ఆగస్టు 15:** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్న ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ కంపెనీల పగ్గాలు పిల్లలకు అప్పగించిన విషయం విదితమే. అప్పటి నుంచి వ్యాపారాలు మెరుపు వేగంతో విస్తరిస్తూ ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం విదితమే. ప్రధానంగా ఇషా అంబానీ ఫుల్ స్పీడ్‌లో బిజినెస్ గ్రో చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల కొందట ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ అజోర్టే అనే సొంత ప్రీమియం దుస్తుల బ్రాండ్‌ను ప్రారంభించారు. తాజాగా గురుగావ్‌లో తమ మొదటి రిటైల్ స్టోర్ ప్రారంభించారు. ఇది హెచ్‌అండ్‌ఎం, జరా, ఫరేవర్21 వంటి దుస్తులు, ఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్‌లకు గట్టిపోటీని ఇస్తుంది. అయితే రిలయన్స్ ట్రెండ్స్‌కు చెందిన అజోర్టేపైన పేర్కొన్న బ్రాండ్లకు భిన్నంగా ఉంటుంది. అయితే తమ కోట్ల విలువైన కంపెనీని ముందుకు నడిపించేందుకు ముఖేష్-ఇషాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్‌లను (ఏఐ) అజోర్టే గురుగావ్ స్టోర్‌లో అందుబాటులోకి తెచ్చారు. సాంప్రదాయ షాపింగ్ విధానానికి భిన్నంగా కస్టమర్లకు ప్రత్యేకమైన అనుభవాన్ని ఇది సృష్టించింది. అజోర్టే స్టోర్‌లో మొబైల్ చెక్ అవుట్ ఎంపిక, స్మార్ట్ ట్రయల్ రూమ్‌లు, సెల్ఫ్-చెకౌట్ కియోస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. దీనికి తోడు స్టోర్‌లో ఫ్యాషన్ డిస్కవరీ స్టేషన్ వంటి అనేక టెక్-ఎనేబుల్ కూడా ఉంది. ఏఐ ఆధారంగా పనిచేసే ఇది మీ శరీర రకాన్ని బట్టి దుస్తులను కనుగొనడంలో సహాయపడుతుంది. అజోర్టే ప్రారంభం రిలయన్స్ రిటైల్ ఆదాయాన్ని మరింత పెంచింది. ఇది ప్రస్తుతం రూ.2.60 లక్షల కోట్లుగా ఉంది.

## వాణిజ్యం

# ప్రపంచానికి రష్యా సెంట్రల్ బ్యాంకు షాక్!

**కీవ్, ఆగస్టు 15:** ఇటీవల వరుసగా ప్రపంచంలోని అగ్రదేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్ల విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. తాజాగా రష్యా సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను అమాంతం పెంచేసింది. గతంలో 8.5శాతంగా ఉన్న వడ్డీరేట్లను మంగళవారం ఏకంగా 12 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించి పెద్ద ప్రకంపనను సృష్టించింది. అమెరికా ఫెడ్ దూకుడు తగ్గదంటూ ప్రకటించిన తర్వాత రేసులోకి చాలా దేశాలు ప్రవేశిస్తున్నాయి. అయితే రిస్క్ టూ ప్రైస్ స్టెబిలిటీ కోసమే తాము ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నామని రష్యా సెంట్రల్ బ్యాంకు వెల్లడించింది. ఈ క్రమంలో ఒక్కసారిగా కీలక వడ్డీరేట్లను 350 బేసిస్ పాయింట్లు పెంచడంపై ప్రపంచవ్యాప్తంగా ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది తప్పకుండా గ్లోబల్ మార్కెట్లను ప్రభావితం చేస్తుందని వారు అంటున్నారు. క్రెమ్లిన్ మందలింపు తర్వాత బ్యాంకు ఆఫ్ రష్యా అసాధారణ సమావేశాన్ని నిర్వహించింది. రష్యా కరెన్సీ రూబూల్ సోమవారం డాలర్‌తో పోలిస్తే మారకపు విలువ 100 దాటింది. ఈ క్రమంలో కరెన్సీ మరింతగా బలహీన పడకుండా ఆపేందుకు కఠినమైన ద్రవ్య విధాన చర్యలకు ఉపక్రమించి రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. యుద్ధం వల్ల భారీగా సైనిక వ్యయాలు పెరగడం, రష్యా వాణిజ్య సమతుల్యతపై పాశ్చాత్య ఆంక్షల ప్రభావం, సోమవారం రూబుల్ మారకపు విలువ భారీగాపడిపోయిన నేపథ్యంలో ఈ అసాధారణ రేటు సమావేశం జరిగినట్లు వెల్లడైంది. దీనికి ముందు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆర్థిక సలహాదారు మాగ్జిమ్ ఒరేష్కిన్ సెంట్రల్ బ్యాంకు బలహీనపడుతున్న రూబుల్‌పై దాని మృదువైన ద్రవ్య విధానాన్ని తప్పుబట్టారు. ఒరేష్కిన్ చెప్పిన కొన్ని గంటల తర్వాత డాలర్‌తో పోలిస్తే రూబుల్ 102 మార్కుకు చేరుకోవడంతో కఠిన చర్యలు వెలువడ్డాయి. చివరిసారిగా ఫిబ్రవరి 2022చివరలో అత్యవసర రేటు పెంపును రష్యా సెంట్రల్ బ్యాంకు చేపట్టింది. ప్రస్తుతం ఇండియా-రష్యాల మధ్యఉన్న స్నేహపూర్వక వాతావరణం కారణంగా రెండుదేశాలు రూపీ-రూబుల్ చెల్లింపు విధానాన్ని తమ వాణిజ్యంలో అవలంబిస్తున్నాయి. అయితే తాజా రేట్ల పెంపు ఈ చెల్లింపులను ప్రభావితంచేయవచ్చని, ఖర్చులను మరింతగా పెంచవచ్చని మార్కెట్ వర్గాల అంచనా.

# తగ్గిన వంట నూనె ధరలు

**ముంబై, ఆగస్టు 15:** దేశంలో వంట నూనె ధరలు తగ్గుతోన్నాయి. దిగుమతి పెరగడంతోనే ధరలు తగ్గినట్లు తెలుస్తోంది. అక్టోబర్‌తో ముగిసిన ప్రస్తుత చమురు సీజన్‌లోని మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశ ఆహార చమురు దిగుమతులు 25.04 శాతం పెరిగాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌ఇఎ) నుంచి వచ్చిన డేటా ప్రకారం ప్రస్తుత సీజన్‌లో నవంబర్-జులై కాలంలో 121.22 లక్షల టన్నుల ఎడిబుల్ ఆయిల్ దిగుమతి అయింది. ప్రస్తుత చమురు సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాలలో ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిని పరిశీలిస్తే. దిగుమతులు కనిపించడంతో ఆశ్చర్యం లేదని ఎస్‌ఇఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి మెహతా అన్నారు. 2022 జులై నెలలో నమోదైన 12.14 లక్షల టన్నుల దిగుమతులతో పోలిస్తే 46శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. 2022-23లో తొలి తొమ్మిది నెలల సీజన్‌లో దిగుమతులు 23శాతం పెరిగి 122.54 లక్షల టన్నులుగా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే నూనెల్లో వంటకు వినియోగించేవే కాకుండా, వంటకు వినియోగించనవి కూడా ఉంటాయి. జులైలో వంట నూనెల దిగుమతులు 46శాతం పెరిగి 17.55 లక్షల టన్నులకు చేరాయి. గత యేడాది ఇదే నెలలో ఇవి 12.05 లక్షల టన్నుల మేర దిగుమతి అయినట్లు తెలుస్తోంది. దిగుమతి భారీగా పెరగడంతో ధరలు తగ్గాయి. ధరలు తగ్గడంతో డిమాండ్ కూడా పెరిగినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 45 రోజులకు సరిపడ వంట నూనె నిల్వలు ఉన్నట్లు వివరించింది. ఇండోనేషియా, మలేషియా ఉంచి భారత్‌కు భారీగా పామాయిల్ దిగుమతి అవుతోందని తెలిపింది. అర్జెంటీనా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్ నుంచి పొద్దుతిరుగుడు నూనె భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.